Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 23-5-42 శనివారము MADRAS, SATURDAY MAY 23, 1942 ★ No. 53

కావలెను

ఏజంట్లు కావలెను. గ్యారంటీ పనులు. మంచి కమీషను. డిపాజిటు అవసరము. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను. టి. యస్. పి. కే. కుమారస్వామి చెట్టియార్, పి. గురునాథ చెట్టియార్, "టెక్సు అండ్ కాలికో వర్క్సు" భవాని పోస్టు (Via) ఈరోడ్ (సౌత్ యింపీరియల్)

మహాఖండార్గకలేహ్యం.

అజీర్ణము పైత్యము వాంతులు మొదలైనవాటిని పారించి జీర్ణశక్తినికలిగించును. 15తులడబ్బి రు 1 వి. పి. రు 0-7-0 పి. ఫ. ఏ. అందు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిడేపి, నెల్లూరుజిల్లా.

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. లివర్ & స్లీను వ్యాధి నుండి లివరైట్సుతో కాపాడుడు.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: తణుకు పశ్చిమగోదావరి.

ఆసువత్రినుంచి వనవిహారమునకు

అమ్మయ్య!

కవిరాజ యన్. యన్. సేన్

సిద్ధ మకరధ్వజంతో బ్రతికాను.

సర్వరోగములకు చింతామణి.

ఒక్కవారమునకు రు. 3 - తులం రు. 80.

KAVIRAJ N.N. SEN & CO. LTD., 18/1, Lower Chitpur Road, CALCUTTA.

పాతిపెట్టిన ద్రవ్యము నిరర్థకము

నీవు నీద్రవ్యమును పాతిపెట్టినను, రొక్కము, బంగారు లేక వెండిగాను జాగ్రతపెట్టిన అది నీకు, నీకుటుంబమునకును నిష్ప్రయోజనము. ద్రవ్యముచే, లాభము పొందవలసినయెడల అది నిత్యము వాడుకయందు వుండవలెను. నీ ద్రవ్యమును సులభసాధ్యముగాను సురక్షితముగాను వాడుకయందుంచుటకు డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు కొనడం తప్ప వేరుమార్గము లేదు.

నీవు రు 10-0-0 రు 50-0-0 రు 100-0-0 రు 500-0-0 మరియు 1000-0-0 రూపాయల విలువగల డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లను కొనినపుడు సర్కారు వారికి బదులుయిచ్చినవా డగుదువు. వారు నీయొక్క రు 10-0-0 మూలధనమునకు ప్రతిసంవత్సరము రు 0-5-0 వంతున వడ్డీని, అయిదు సంవత్సరముల అనంతరము రు 0-4-0 ప్రతిఫలమును, మఱియు పదిసంవత్సరముల తరువాత రు 0-8-0 కెల్లించి నీమూలధనమైన రు 10-0-0 అప్పుడు రు 18-9-0 విలువ గలదిగా చేయుదురు. నీవు నీయొక్క సర్టిఫికెట్లను పొందినవడ్డితో యెప్పుడైనను రొక్కము పొందగలవు. మఱియు నీవు లాభముకాని మూలధనమును లేక నిష్ప్రయోజనమైన బంగారునుదాచు తొందరలు లేక ప్రతినిత్యము మఱియు ప్రతిసంవత్సరం వృద్ధిపొందుటకు తెలుసుకొని సుఖముగానుందువు.

నీవు వాయిదాలమీద డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లను కొనగలవు

నీవు పోస్టుఆఫీసుకు పోయి డిఫెన్సు సేవింగ్సుకార్డును అడిగిన నీకు వుచితముగా నివ్వబడును. తరువాత నీశక్తికొలది కావలసినన్ని రు 0-4-0 రు 0-8-0, లేక రు 1-0-0 డిఫెన్సు సేవింగ్సు బిళ్లలలో నీయిష్టప్రకారము యెప్పుడెప్పుడు అనుకూలమో వీటిలో యేదైనను కొని ఆకార్డుమీద నతికించుము. నీకార్డునందలి బిళ్లలు రు 10-0-0 విలువగలవి. అయినంతటనే దానిని సేవింగ్సుబ్యాంకు వ్యవహారముల జరుపు యేజేంసీ సమీపపోస్టుఆఫీసు వద్ద హాజరుపరచిన దానికిబదులు నీకు రు 10-0-0 విలువగల డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్టు యివ్వబడును.

నీ మొత్తమునకు తగినలాభము సంపాదించుము

రక్షణ కొరకు నిలవ చేయుడు

డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు

జాతీయ పుస్తకములు

భారతీయనాగరిక, అహింసాతత్వము వేదకాలం నుండి నేటివరకు మన సంస్కృతి చరిత్ర అందలి పరిణామములు సహా వివరింపబడినవి.

1-వ భాగము (చారిత్రకము)	రు 1-0-0
2-వ ,, (ఆధునిక జీవితము, జాతీయ సమస్యలు)	0-12-0
రెండు కలిపిన ఖాదీ బైండు	2-0-0
జగత్కథ (ప్రపంచ చరిత్ర)	2-8-0
గాంధి చరిత్రము 240 పుటలు	0-8-0
నెహ్రూ చరిత్రము ,,	0-8-0
మౌలానా అజాదు చరిత్ర (కాంగ్రెసు అధ్యక్షోపన్యాసంతో)	0-4-0
తాతా చరిత్ర (పారిశ్రామికం)	0-8-0
నిర్మాణ కార్యక్రమం (డా॥ రాజేంద్రప్రసాదుగారి రచనకు తెలుగు)	0-2-0
జమీందారీ కమిటీ రిపోర్టు	0-4-0
జవాహర్లాలు వ్యాసములు	0-6-0

కో. శరకోపాచార్యులు, వకీలు, కాకినాడ.

గర్భ నివారణకు, దంపతి-సుఖ, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అపుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. పూర్తి లిస్టు మార్కు కరపత్రమును చూడుడు జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

బహిష్టు

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri) Branch: 70, CORNWALLIS ST., Calcutta

SELLER'S LOTUS HONEY

సెల్లర్సు లోటస్ హనీ

గంటిజబ్బు లన్నింటికి, కాటరాక్టు, పైత్యము అమోఘమైన చికిత్స. కమిషన్ అందరివద్ద దొరకును. పుస్తకము ఉచితము. అనుకరణములు జాగ్రత—సెల్లర్సునే కొనుడు.

స్పెన్సర్ అండ్ కో., లిమిటెడ్., మద్రాసు.

ప్రపంచం 1923. బిగ్రం "ఫ్లాట్లు"

మా క్రొత్త కేటలాగుకు వ్రాయుడు.

సకలవిధములైన రంగూను కమలములున్ను, చక్రపాన ఎఱుపు కమలములున్ను, ఇంకను ఆభరణములకు కావలసిన ఇతర కమలములున్ను దొరకును.

ఎస్. జె. సుబ్రహ్మణ్యం శెట్టి, తిరుచినాపల్లి.

సరుకులు వి. పి. పి. ద్వారా పంపబడును.

నోటీసు

మద్రాసు ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటుయొక్క దిగువ ఆఫీసులు తిరిగి సిటీలో నెలకొల్పబడినవి. అవి మద్రాసు, కీల్పాక్ 130, పూనమల్లి హైరోడునందలి "కుశాల్‌దాస్ గార్డెన్సు" అని పిలువబడు బిల్డింగులో నున్నవి.

1. మద్రాసు, ఇన్‌కంటాక్సు కమీషనరుగారి ఆఫీసు.
2. మద్రాసు, సెంట్రల్ రేంజి, ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్సుగారి ఆఫీసు.
3. మద్రాసు, అప్పిలెట్ అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్సుగారి ఆఫీసు.
4. అప్పిలెట్ ట్రిబ్యునల్ (కలకత్తా బెంచి) మద్రాసు ఆఫీసు.
5. మద్రాసు 1 వ సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.
6. మద్రాసు 2 వ సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.
7. మద్రాసు 3 వ సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.
8. మద్రాసు 4 వ సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.
9. మద్రాసు 5 వ సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.
10. మద్రాసు 6 వ సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.
11. మద్రాసు (స్పెషల్) నాల్గు సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.
12. మద్రాసు (స్పెషల్) సెంట్రల్ సర్కిల్ ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆఫీసు.

ఆరోగ్యము, భాగ్యము ఐశ్వర్యములకు రాచబాట

కామశాస్త్ర

Preserve youthful vigour Vitality & Energy WITH ATANK NIGRAH PILLS

A GREAT TONIC AND RESTORATIVE OF MORE THAN HALF A CENTURY-REPUTATION.

ఉచితముగా పంపబడును. వ్రాసికొనుడు.

ఆతంకనిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే, మద్రాసు.

దంపుడు బియ్యం

అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘమువారి సర్టిఫికేట్ పొందబడి టిటమిన్ రైస్ అపోసియేషన్ ద్వారా తెనాలిలో తయారగుచున్న అన్నిరకముల దంపుడు బియ్యములకు అడ్వాన్సుసంపుకొని ఆర్డరు లనిచ్చి తెప్పించుకొన కోర్తును.

మద్ది వెంకటరంగయ్య, గుంటూరు.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్ఆఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుడు.

వెంట్రుకల రంగుతో కాదు. మా అయుర్వేదిక్ "కేశసంజీవని" (షాంపెడ్) నూనె లెల్ల వెంట్రుకలను శాశ్వతము నలుపుగా మార్చును. నష్టకలిపోయినచో కండితలు ఖరీదు వాపసుకు గ్యారంటీ. కొద్దిగా నెరసిన వెల రు 2/- చొప్పుగా నెరసిన రు 3/-లు. తలంతా నెరసిన రు 4/-.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

SANJIWANI AUSHDHALAYA, No. 44 P. O. Warisaliganj (GAYA).

అతిమూత్రము

అతిమూత్రమునకు శ్రేష్ఠమయిన నివారిణి. కోపల్‌ట్రా పారిస్ (ఫ్రాన్సు) లో శేషనల్ లేబొరేటరీవారిచే రిజిస్టరుచేయబడి కంట్రోలు చేయబడుచున్న ఔషధము. బహరములుగల పుస్తకము ఉచితము. స్టాకిస్టులు: అప్పా అండ్ కో, మద్రాసు.

COPALTRA & CO., LTD. 34, New Bhatwadi St., Bombay, 4.

కోపాల్‌ట్రా

నోటీసు

1913 ఇండియన్ కంపెనీల చట్టము 7 విషయములోను, 1938 ఇన్సూరెన్సు చట్టము 4 విషయములోను, ఇండో-లంక ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ (లిక్విడేషనులో నున్నది) విషయములోను.

ఒ. పి. నెం. 123 ఆఫ్ 1940

ఇంకుమూలముగా తెలియజేయునదేమనగా పాలసీహోల్డరు క్రెడిటర్లకు, మూపాయికి మూడణాలతో మిమ్మదిపైసలు, చొ॥ కిందెండు డివిడెండు చేయబడినది. సదరు డివిడెండు 1942 వ సం॥ జూలై 1-వ తేదీన చెంగల్‌పట్, సెంట్ జోసఫ్సు ఆర్ఫనేజ్ ప్రెస్ భవనములలోని ఆఫీషియల్ లిక్విడేటర్‌గారి ఆఫీసువద్ద చెల్లింపబడును. ఈ డివిడెండులో పాల్గొనుటకు అర్హతగల ప్రతివారికి ఒక నోటీసు పంపబడును. సదరు నోటీసునుచూపినవారికే గాని డబ్బుయివ్వబడదు.

చెంగల్‌పట్ 1942 మే 20 | టి. టి. విజయరాఘవన్, ఆఫీషియల్ లిక్విడేటరు.

సిటీ ఆఫ్ కలకత్తా ప్రావిడెంటు అండ్ అన్యూటి సొసైటి లిమిటెడ్.

ఇండియాలో, క్రొత్తచట్టము క్రింద రెండవ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ — చట్టములో నిర్ణయించిన మొత్తము కంటె యెక్కువ సెక్యూరిటి డిపాజిటు చేయబడినది. సర్ రాధాకృష్ణన్, డాక్టర్ శ్యాంప్రసాద్ గార్లచే మెప్పు బడినది. చీఫ్ అండ్ స్పెషల్ ఏజన్సీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. గ్యారంటీ లేకయే సరసమైన షరతులు యివ్వబడును. శాశ్వతముగా రెన్యూయల్ కమీషను. సమర్థులగువారికి మంచి జీతమివ్వబడును. 4, కిలూషూప్ లేన్, కలకత్తా.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

21-5-42 గురువారము మొదలు

మహాలక్ష్మి స్టూడియోస్‌వారి తెలుగుటాకీ

బాలయోగిని

BALAYOGINI

25-5-42 సోమవారం నుండి

రణజిత్ మూవీటోనువారి టాకీ ఫిల్ము

పరదేశి

PARADESI

బాయిలరైన్

యాంటిస్కేల్ కాంపౌండు.

అన్నిరకముల బాయిలర్లకు నుపయోగించును.

Buy DEFENCE SAVINGS CERTIFICATES MAKE INDIA STRONG

దీని వాడుక మిక్కిలి మితవ్యయకరము

BOILERINE LONDON BOILERINE REG. TRADE MARK (A COMPLEX CARBON COMPOUND) THE WORLDS GREATEST PREVENTIVE AND DISUNITER OF INCRUSTATION IN STEAM BOILERS MOTOR WAGONS AND THE LIKE "DONT CHIP USE" BOILERINE IT WILL COST YOU LESS THAN SCALE

అంటు కొనదు. విషముగా మారదు.

బాయిలరైన్ 1 హండ్రెడ్ వేట్ డ్రమ్ములలో ప్యాకుచేయబడియుండును. మద్రాసునందు డ్రమ్ము 1-కి రు. 60 స్టాకునుండి డెలివరీ చేయబడును.

వివరములకు:—

మార్షల్ సన్సు అండ్ కో., (ఇండియా) లిమిటెడ్.

మార్షల్సు బిల్డింగ్, మద్రాసు.

ఆరోగ్యమే మహాభాగ్యము!

బ్లడ్-విటా

ఎల్లరకు అమోఘమైన టానిక్ అన్ని ఋతువులలోను దానిని సేవించవచ్చును.

గవర్నమెంటు రిజిస్టరీలతో ఆరోగ్య శాస్త్రరీత్యా పరీక్షింపబడినది.

అధ్యక్షుడు సుఖోదాబుగారి

మెడికల్ రీసెర్చి లేబొరేటరీ

పి-23, సెంట్రల్ అవెన్యూ, కలకత్తా.

వెలలు:— 8 పౌ॥ బుడ్డి రు. 1/8 16 పౌ॥ బుడ్డి రు. 2/12

రూ 2500 లు బహుమానములు!

నిద్ధశక్తి కవచము:

ఈ కవచము, మానవ వశీకరణము గావించి చెడ్డగ్రహములవలనగలుగు కీళ్లను పోగొట్టును. వ్యాపారమునందు లాభము, పరీక్షలో ఉత్తీర్ణత, కోర్టువ్యవహారములో జయము, శత్రువుల నాశనము కలుగజేయును. రోగు, లాటరి మొదలగు వాటిలో జయముగలుగుట, ధనలాభము మొదలగునవి కలిగించును. రాగికవచము 1-కి రు. 1/4/- మూడుకవచములు నెల రు 3/- ఇండి కవచము 1-కి రు. 1/15/- బంగారు కవచము 1-కి రు. 3/12/- స్పెషల్ నం. 5 1-కి రు. 5/4/- తపాలాచార్జి ప్రత్యేకము. గుణములేనిచో ఖరీదు వాపసుచేయబడును. ఇది అబద్ధమని నిరూపించువారికి రూ. 2500 బహుమానము. 6(2-94)

SRI MAHAMUNI JOTISH ASHRAM, (A.P.M.) Dinanagar, (PANJAB.)

ఆంధ్రరాష్ట్రము

స్వయంపోషకత్వమగునా?

ఆదాయవ్యయము – ఆస్థి అప్పులు

[ఆంధ్రమహాసభవారు నియమించిన ఆంధ్రరాష్ట్ర పరిస్థితుల ఉపసంఘసమావేశం రాజమహేంద్రవరములో ఈనెల 16వ తేదిని జరిగెను. ఉపసంఘసభ్యులగు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ఆంధ్రరాష్ట్ర స్వయంపోషకత్వమును ఋజువుచేయుటకై తయారుచేసిన చిత్తు నివేదికను ఈ ఉపసంఘమువారు పరిశీలించి ఆమోదించిరి.

ఈ నివేదికలోని మొదటిభాగము నిన్నటిపత్రికలో ప్రకటింపబడెను]

ఆంధ్రరాష్ట్ర ఆదాయ వివరములు

మదరాసు ప్రభుత్వమువారు ఆంధ్రజిల్లాలకు ప్రత్యేకముగా లెక్కలు ప్రకటించుట లేదు. 1932-33 సంవత్సరములకు ప్రభుత్వంవారు ప్రత్యేకముగా లెక్కలను తయారుచేయించి ప్రకటించిరి. వివిధశాఖల ఆదాయవ్యయములు పొందుపరచబడినవి 11 ఆంధ్రజిల్లాలలోను గంజాంజిల్లా ప్రదేశము తీసివేయబడినది. ప్రభుత్వమువారు ప్రకటించిన ప్రకారము ఆంధ్రజిల్లాల ఆదాయము 5,80,33,000. ఇందులో ప్రధానశాఖలు భూమిపన్ను, తాగుడుపన్ను 1932-33 సంవత్సరములో భూమిపన్ను 3,40,97,000 కట్లుపన్ను 1,55,11,000. భూమిపన్ను ఆంధ్రజిల్లాలకు ప్రత్యేకముగా 1936-37 సంవత్సరమునకు లభించినది. ఆసాలున భూమిపన్నువలన ఆదాయము ఆంధ్రజిల్లాలకు 3 93 లక్షలు. దాదాపు 40 లక్షలు పెరిగినది 1939-40 సంవత్సరం తాలూకు భూమిపన్ను లెక్కలుకూడ తీసుకొనుచో ఆంధ్రజిల్లాల భూమిపన్ను ఆదాయము 4,35,00,000కన్నను నది. అనగా 1932-33 నుండి 1935-40 కి ఇంచుమించుగా 1 కోటి రూపాయలు భూమిపన్నువలన ఆదాయము ఆంధ్రజిల్లాలలో పెరిగినది.

కల్లుపన్నుకూడ 32-33 సంవత్సరంకంటె నేడు చిత్తూరు, కడపజిల్లాలలో మద్యనిషేధశాసన మములలో పెట్టినను తగ్గలేదు ఈలోటు యేమైననున్ను ఈపన్ను నేస్తాక్సువల్ల భర్తీయై ఆదాయము హెచ్చినది. 1932-33 సంవత్సరకంటె ప్రతి శాఖలోను భూమిపన్నువలెనే ఆదాయాభివృద్ధి కనబడుచున్నది. మరియు 1932-33 లో ప్రభుత్వంవారు చూపించిన ఆదాయమునకు మరికొన్ని లెక్కలు చేర్చవలసియున్నది.

రెవిన్యూస్టాంపుల ఆదాయం యూనిఫైడ్ పోస్టేజి భాగము	రు 8,00,000
రైల్వేపోలీసునుంచి ముదరా	3,50,000
సెంట్రలోరోడ్ డెవలప్‌మెంటు ఆదాయము	9,44,000
హైకోర్టునుంచి ఆదాయము	2,00,000
మొత్తము	రు. 22,94,000

మొత్తము 22,94,000 లు ఆదాయము. ఈ ఆదాయమును 1932-33 సంవత్సర ఆదాయముతో కలిపిన 6,03,27,000. ప్రస్తుత ఆదాయము ఈ లెక్కలనుబట్టి అంచనావేయగల వచ్చును. దాదాపు భూమిపన్నే ఒక కోటి రూపాయలు ప్రభుత్వమువారి లెక్కలనుబట్టి హెచ్చుకనబడుచున్నది. ఇది గాక నేస్తాక్సువల్ల వచ్చేడి ఆదాయము, యితర శాఖలవలన వృద్ధియైన ఆదాయము దాదాపు 50 లక్షలైనయుండును. ఇస్కమ్‌టాక్సువల్లను సెంట్రల్ ప్రభుత్వము వారికల్లనుండి పెట్రోల్ టాక్సు తదితర ఆదాయములను చూచుకొనిన ఆంధ్రరాష్ట్ర నికరాదాయము 7,50,00,000 లకు యెంతమాత్రం తగ్గియుండదని దృఢపరచవచ్చును. ఇదివరలో ఆంధ్రరాష్ట్ర ఆదాయమునుగూర్చి వ్రాసిన శ్రీ ఆనరబుల్ వేమవరపు రామదాసుపంతులుగారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఆంధ్రరాష్ట్ర నికరాదాయము 7,50,00,000 లు ఉండునని వ్రాసియున్నారు. 1932-33 సం. లో మదరాసు రాష్ట్ర నికరాదాయము 16,40,00,000 రూపాయలు. 1940-41 సంవత్సరములో 18,04,00,000 లకు పెరిగినది. సుమారు 2 కోట్ల ఆదాయము వృద్ధియైనది. ఒకభూమిపన్ను ఆదాయాభివృద్ధియే ఆంధ్రజిల్లాలలో ఇంచుమించుగ ఒకకోటిరూపాయలు కనపించుచున్నది. అస్సాము, ఒరిస్సా, సింధు, పశ్చిమోత్తర పరగణాల ఆదాయము చూచిన ఆంధ్రజిల్లాల భూమిపన్ను ఆదాయము కంటె తక్కువయైయున్నది. భూమిపన్ను, తాగుడుపన్ను లేక సేల్సుటాక్సు రెండు కలిపిన బీహారు మధ్యరాష్ట్రముల ఆదాయము కంటె ఆంధ్రజిల్లాల ఆదాయము హెచ్చు. ప్రభుత్వమువారు ప్రకటించిన వివిధ రాష్ట్రముల ఆదాయవ్యయపట్టికల పరిశీలించగా స్పష్టమగుచున్నది. పైని పేర్కొనబడిన 6 రాష్ట్రము. కంటె అధికాదాయము కలిగియుండియు ఆంధ్రజిల్లాలకు ప్రత్యేక రాష్ట్రములేకుండుట శోచనీయము.

వ్యయవివరములు

ఆంధ్రజిల్లాలకు ప్రత్యేక రాష్ట్రి మేర్పడినచో నికరాదాయము 7,50 లక్షలకు తగ్గియుండదని సూచింపబడినది ఇక వ్యయము పరిశీలించవలసియున్నది. 1932-33 సం॥లో ప్రభుత్వంవారు ప్రకటించిన లెక్కలప్రకారము ఆంధ్రజిల్లాలు 11 కి 4,47 లక్షులని ప్రకటించియున్నారు. ఈ వ్యయమునకు ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకింపబడినచో ఈ దిగువవ్యయముకూడ చేర్చవలసియున్నది. రాష్ట్ర మొత్తముమీద లభ్యమైన ఈ అంకెలు తీసుకొని 25 జిల్లాలమీద ఈ వ్యయము కనబడినందున 11 జిల్లాలకు అంచనా కట్టవలసియున్నది.

1 స్టేమనరీకి, అచ్చునకు	14,66,000
2 హైకోర్టు, జనరల్ అడ్మినిస్ట్రేషన్	12,87,000
3 శెక్రటేరియట్	14,78,000
4 డిపార్టుమెంటు	7,27,000
5 గవర్నరు సిబ్బంది	8,21,000
6 రాష్ట్రమునకు సంబంధించిన ఇంగ్లండులోని వ్యయము	59,61,000
7 పెన్షనులు	87,22,000
రాజధాని 25 జిల్లాలకు మొత్తం	రు. 204,62,000

దీనిలో ఆంధ్రజిల్లాల వాటా 90 లక్షలు వచ్చును. 1932 వ సంవత్సరములో వ్యయము 4,47 లక్షలకు చేర్చిన 5,37 లక్షలు ఆంధ్రజిల్లాల వ్యయమగును. అంకెను 13 లక్షలు వ్యయము కాలక్రమేణ అభివృద్ధిచూచినను 5½ కోట్లుండును. ఆ గంపుకట వ్యయము, కరవు కాటకములకు, వరదలు తుఫానులకు, అతివృష్టి అనావృష్టులకు 50 లక్షలరూపాయలు అదనముగా ఈవ్యయమునకు చేర్చినను, ఆంధ్రరాష్ట్ర వ్యయము 6 కోట్ల రూపాయలు మించియుండదు. పైని చూపించిన లెక్కలప్రకారము ఆంధ్రరాష్ట్ర నికరాదాయము 7,50 లక్షలుండునని నిర్ణయించబడినది. ఇందు వ్యయము 6 కోట్లు తీసివేసిన 1,50 లక్షలు యింకను మిగుంగలదని తేలుచున్నది. అయితే ఆదాయములో 50 లక్షలు త్రోసివేసినను, ఆంధ్రజిల్లాలు 1 కోటి రూపాయలు నికరాదాయము మిగులగలదని స్పష్టీకరించవచ్చును. కొందరు విమర్శకులు ప్రభుత్వమువారు తాగుడుపన్ను పూర్తిగా దేశములో మాన్పివేసినచో 1 కోటి రూపాయలకు పైగా ఆదాయము పోవునని యిందుమూలమున ఆంధ్రజిల్లాల ఆదాయము ఒకకోటిరూపాయలు తగ్గిపోవునని తెలిపుజేసిరి. అయితే త్రాగుడు ఆదాయము 1 కోటి రూపాయలు పోయినను, సేల్సుటాక్సువలన యింకుమించుగా ఈ ద్రవ్యము రాగలదని ప్రభుత్వలెక్కలే గృహపరచుచున్నవి. ఇంకను ప్రభుత్వమువారు చేసిన ఋణములపై వడ్డీ మరికొన్ని యితర వ్యయములు దాదాపు 25 లక్షలుండెనని తెలుపుచున్నారు. ఇందు విషయమై ఒకశేష సమాధానము ఇదివరలో స్థాపింపబడినరాష్ట్రములలోగాని నూతనముగ నిర్మాణము చేయబడిన రాష్ట్రములలోగానిఒక కోటి రూపాయలలాభముతో పనిచేయు రాష్ట్రము లేమియు లేవు.

1932-33	3-40 కోట్లు
1936-37	3-93 ,,
1939-40	4-34 ,,

ఆస్తిఅప్పులు

ఆంధ్రరాష్ట్ర విభాగము విషయమై ఆదాయవ్యయములు తేల్చునపుడు రాష్ట్ర మొత్తమునగల ఆదాయవ్యయములు కూడ తేల్చుకోవలసియున్నది. ఇందుకు ప్రభుత్వమువారి జమా ఖర్చులే ఆధారము. మాంటేగ్, చెమ్స్‌ఫర్డు సంస్కరణములు అమలులోనికి వచ్చినపుడు అనగా 1920 సంవత్సరము నాటికి సామ్రాజ్యప్రభుత్వమువారు ఆయా రాష్ట్రము లీయవలసిన ఋణములు పరిష్కరించి వారికాతాను కట్టిరి. ఈ లెక్కలప్రకారం మదరాసు రాష్ట్రమువంతు ఋణము 1921 సంవత్సరమునాటికి 8,75,26,000 తేలినది. ఇందులో ఒరిస్సారాష్ట్రము 1936 సం. రములో విభాగమైనప్పుడు మన రాష్ట్ర ఋణములో 47,07,000 రూపాయలు వారి వాటాక్రింద తీసివేయబడియున్నవి. 1937 సం.రము మార్చినెల ఆఖరుకు సామ్రాజ్య ప్రభుత్వమువారికి మద్రాసు ప్రభుత్వమువారు యివ్వవలిసిన ఋణ మొత్తము 3,28,19,000 కలదు. ఇందుపై మదరాసు ప్రభుత్వమువారు యేటేటను 28,12,000 రూపాయలు వడ్డీ చెల్లించవలసియున్నది. ఇదికాక దరిమిలాను ప్రభుత్వమువారు వివిధ ప్రయోజనములకొరకు ఋణముచేసిరి. కేంద్ర ప్రభుత్వమువారి కీయవలసిన ఋణము రాష్ట్రములో చేసిన ఋణము 1937 సం.రము మార్చి నెలాఖరుకు 15,28,46,000 రూపాయలున్నవి. ఇందుపై యేటా 87,96,000 రూపాయలు వడ్డీ యీయవలసియున్నది. అయితే ప్రభుత్వమువారు యీచేసిన ఋణము ఫలప్రదమైన పనులకు పెట్టుబడి పెట్టిరి. ఇందుపై ప్రభుత్వమువారికి సాలీనా దాదాపు ఒకకోటిరూపాయలు వచ్చుచున్నవి. ఇందుమూలమున ప్రభుత్వమువారికి వడ్డీనష్టము లేదు. ఏటావడ్డీనభాయే వచ్చుచున్నది. అసలు 15 కోట్ల రూపాయలు తీర్చవలసియున్నది. ఇందులో ఆంధ్రరాష్ట్ర విభాగమైనచో ఆంధ్రరాష్ట్రముపాలు ఎంత ఉండునో తేల్చుకొనవలసియున్నది. ఇందు ప లెక్కలు ఋజువుచేయుటకు ఆధారములున్నవి. ఆంధ్రులవంతు అప్పుకంటె ఆదాయము హెచ్చుగానుండుననియు, చెన్నరాజధానిలోని ఆంధ్రేతర భాగములు ఆంధ్రరాష్ట్రమునకు ముదరా యీయవలసి యుండుననియు ఋజువగును.

మద్రాసురాష్ట్రముయొక్క ఆస్తి అప్పుల వివరము–

ఆస్తి

ఫలప్రదమైన పనుల పెట్టుబడి పెట్టియున్న ధనము

1. నీటిపారుదల ప్రాజెక్టులకు,	రు. 15,00,00,000.
2. ఎలెక్ట్రిసిటీస్కీము	రు. 7,06,60,000
3. సింకోనా ప్లాన్‌టేషను	17,00,000
4. కేరళ సబ్సిడీలకు	2,00,000
5 గవర్నమెంటువారికి కావలసిన అప్పులు	5,50,00,000
	27,75,00,000

1. ఫలప్రదముకాని నీటిపారుదలకు	3,79,00,000
2. కాల్వల ప్రయాణములకు	88,00,000
3. ఇంజనీరింగు వర్కుపాపులకు	1,00,000
	4,68,00,000
1. సివిల్ వర్కుస్మీద పెట్టుబడి	1,44,00,000
2. క్షామ నివారణనిధి సెక్యూరిటీలు	66,50,000
3 ఎలెక్ట్రిసిటీ సెక్యూరిటీలు	36,50,000
4. ఎస్టాబ్లిష్‌మెంటు క్యాషు బ్యాలెన్సు,	1,55,00,000
5. చేతిలో నిల్వ	67,00,000
	4,69,00,000
1	27,75,00,000
11	4,68,00,000
ఆస్తి మొత్తము	రు. 37,12,00,000

మదరాసు రాజధానియొక్క నికరాస్తి ప్రభుత్వమువారి 1941-42 సంవత్సరముల తాలూకు లెక్కలప్రకారము 37,12,00,000 రూపాయలు కలదు. ఇందులో ఆంధ్రులకు భాగము రావలయును. అప్పులవిషయమై తేల్చిన తరువాత ఆదాయములో వ్యయము పోను ఆంధ్రులవాటా తేల్చుకొనవచ్చును.

1932-33	3-40 కోట్లు
1936-37	3-93 ,,
1939-40	4-34 ,,

అప్పులు

1. కేంద్ర ప్రభుత్వమువారి కీయవలసిన 1941-42 నాటికి	7,26,00,000
2. ప్రత్యేకమైన శాశ్వతపు అప్పులు,	2,50,000
3. 1937-38 లో చేసిన అప్పులు,	5,12,00,000
	12,40,50,000

ఇతర అప్పులు

1. ప్రభుత్వపు ప్రావిడెంటు ఫండు	4,31,00,000
2. డిపాసిటేమను రిజర్వు	3,00,000
3. క్షామనివారణ నిధి	69,00,000
4. ఎలెక్ట్రిసిటీ రిజర్వుఫండు	48,00,000
5. డిపాజిట్ అడ్వాన్సులు	5,18,00,000
	10,69,00,000
I	12,40,50,000
	23,09,50,000
ఆదాయము	37,12,00,000
వ్యయము	23,09,50,000
	14,02,50,000

పైలెక్కల ప్రకారము ఆస్తిలో అప్పు మినహాయించిన 14,00,000 రూపాయలు నికరాస్తి తేలుచున్నది. ప్రభుత్వమువారు చేసిన అప్పులలో మెటూరు ప్రాజెక్టునకును, పైకారా ప్రాజెక్టునకు దక్షిణజిల్లాలలోనే, యెక్కువ పెట్టుబడి పెట్టిరి. రాష్ట్ర విభాగమైనచో దక్షిణజిల్లాలో పెట్టుబడి పెట్టిన ఋణములు దక్షిణ జిల్లావారే కట్టుకొనవలయును. సింధురాష్ట్రవిభాగమైనపుడు సుక్కూరు ప్రాజెక్టుయొక్క అప్పంతయు సింధురాష్ట్రమునకే కట్టిరి. ఈ రీతిగనే ఒరిస్సా రాష్ట్రమువారుకూడా ఋషికుల్యా నాగావళి ప్రాజెక్టులతాలూకు అప్పు కట్టుకొనిరి. అందుచేతఆంధ్రజిల్లాలువిభాగమైనచో 14 కోట్లరూపాయల ఆస్తిలోఅధమము చెరిసగమైనను రాకతప్పదు.

పందిరి జగదాంబగారు

విడుదలకై మహిళాసంఘాలు ఆందోళన సలుపవలెను

జమీనాల్వేపల్లి, మే 20:—

కృష్ణాజిల్లా మహిళాసంఘం కార్యదర్శిని కాత్రగడ్డ హనుమాయమ్మగారు ఇలా వ్రాస్తున్నారు:—

రాయవెల్లూరు జైలులో ఏకైకస్త్రీ డిటెన్యూ అయిన సోదరి జగదాంబగారి తండ్రి చాల రోజులనుంచి తీవ్రవ్యాధిగ్రస్తులై యున్నారు. ప్రమాదావస్థలో నున్నపుడు తండ్రిగారిని చూచుటకై జగదాంబగారిని విడుదల చేయవలసినదిగా ఆందోళనచేయు బాధ్యత మనపైన ఉన్నది. కాబట్టి అన్నిప్రాథమిక మహిళాసంఘములు సభలు జరిపి జగదాంబగారిని విడుదలచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించప్రార్థన. తీర్మానముల నకళ్లు ప్రభుత్వానికీ, జిల్లాసంఘ కార్యాలయానికీ పంపాలి.

చింతలపూడి తాలూకా యువజన మహాసభ

ఆహ్వానసంఘం నియమింపబడుట

ధర్మాజీగూడెం, మే 16:—

16-5-42 తేదీ రాత్రి ధర్మాజీగూడెం యువజనసంఘ వార్షికోత్సవసందర్భమున శ్రీ బాలనాస పుల్లయ్యగారి అధ్యక్షతన గ్రామసంఘముల ప్రతినిధులు సమావేశమై జూన్ నెలలో చింతలపూడియందు తాలూకా యువజన మహాసభలు జరుపుటకు యీక్రింది వారిని ఆహ్వానసంఘముగా నియమించిరి.

అధ్యక్షులు:–మేడుకొండూరి వెంకటేశ్వరావుగారు, చింతలపూడి. కార్యదర్శి:–మాదాసు వీరవెంకయ్యగారు, చింతలపూడి.

సభ్యులు:— పడాల కృష్ణారావుగారు, కాంతంపాలెం, జగ్గవరపు రామకృష్ణారెడ్డిగారు, ఎర్రంపల్లి, బాలనాస పుల్లయ్యగారు ధర్మాజీగూడెం, చాట్రాతి వేణుగోపాలరావుగారు, ప్రగడవరం, కారుమూడి సత్యనారాయణరెడ్డిగారు, ఎర్రగుంటపల్లి.

(ఒ. వి.)

కర్నూలుజిల్లా కాంగ్రెసుసంఘ సమావేశము

గిద్దలూరు, మే 19:—

కర్నూలుజిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీయుత పిడతల రంగారెడ్డిగారు ఈ దిగువ ప్రకటన గావించుచున్నారు.

కర్నూలుజిల్లా కాంగ్రెసు కార్యసంఘ సమావేశము ఈ నెల 27 వ తేది బుధవారము 3 ఘంటలకు సంధ్యాలలో కాంగ్రెసు కార్యాలయమునందు జరుగును.

ఈ సమావేశమునకు, జిల్లాబోర్డు అధ్యక్షుడు పాధ్యక్షులు కాంగ్రెసుశాసనసభ్యులు కూడ హాజరుకాగలందులకు వారికి ప్రత్యేక ఆహ్వానములు పంపబడినవి. (స్వ. వి.)

అప్పు

1. కేంద్ర ప్రభుత్వమువారి కీయవలసిన 1941-42 నాటికి	7,26,00,000
2. ప్రత్యేకమైన శాశ్వతపు అప్పులు,	2,50,000
3. 1937-38 లో చేసిన అప్పులు,	5,12,00,000
	12,40,50,000

ఇతర అప్పులు

1. ప్రభుత్వపు ప్రావిడెంటు ఫండు	4,31,00,000
2. డిపాసిటేమను రిజర్వు	3,00,000
3. క్షామనివారణ నిధి	69,00,000
4. ఎలెక్ట్రిసిటీ రిజర్వుఫండు	48,00,000
5. డిపాజిట్ అడ్వాన్సులు	5,18,00,000
	10,69,00,000
I	12,40,50,000
	23,09,50,000
ఆదాయము	37,12,00,000
వ్యయము	23,09,50,000
	14,02,50,000

పైలెక్కల ప్రకారము ఆస్తిలో అప్పు మినహాయించిన 14,00,000 రూపాయలు నికరాస్తి తేలుచున్నది. ప్రభుత్వమువారు చేసిన అప్పులలో మెటూరు ప్రాజెక్టునకును, పైకారా ప్రాజెక్టునకు దక్షిణజిల్లాలలోనే, యెక్కువ పెట్టుబడి పెట్టిరి. రాష్ట్ర విభాగమైనచో దక్షిణజిల్లాలో పెట్టుబడి పెట్టిన ఋణములు దక్షిణ జిల్లావారే కట్టుకొనవలయును. సింధురాష్ట్రవిభాగమైనపుడు సుక్కూరు ప్రాజెక్టుయొక్క అప్పంతయు సింధురాష్ట్రమునకే కట్టిరి. ఈ రీతిగనే ఒరిస్సా రాష్ట్రమువారుకూడా ఋషికుల్యా నాగావళి ప్రాజెక్టులతాలూకు అప్పు కట్టుకొనిరి. అందుచేతఆంధ్రజిల్లాలువిభాగమైనచో 14 కోట్లరూపాయల ఆస్తిలోఅధమము చెరిసగమైనను రాకతప్పదు.

కెరిరాస్ స్ట్రెయిట్ కట్టు వర్జినియా సిగరెట్లు మేలైన వర్జినియా పొగాకులతో నిపుణులవల్ల పరిపక్వముగ తయారు చేయబడినవి. ఇవి తృప్తికరముగాను సుఖముగాను యుండును.

CARRERAS
STRAIGHT CUT
VIRGINIA
CIGARETTES



A COOL, WELL-BALANCED SMOKE

CS-13

మీరు సన్నపడి

చిక్కి, అలసినచో ఈ టానిక్ ఆహారము అధిక పోషణ నిచ్చును

మీరు సన్నగాను, బలహీనంగాను నుండుటకు కారణము మీ శరీరమునకు అవసరమైన కొన్ని ఖనిజలవణములు, విటమిన్ల పోషణ లేకపోవుటవలననే. అందువలననే అమోఘమైన టానిక్, ఆహారము కలసినయిది ఒక వరప్రసాదము. ఇది మీకు అనుదినము సరియైనపాళ్లలో యీపదార్థములను చేకూర్చును — ఆరోగ్యమునకు, బలమునకు ఆమూల్యమయినది — జీవితమున్నంతకే ఆమూల్యమయినది. పైకెల్పులోని ఆహారపదార్థముల విలువ అమోఘమైనది. ఉదాహరణము,

ఒక్క వారములో

...133 గుడ్లలో నుండునంత లోహము.

...15½ పౌ॥ నారింజలలో నుండునంత కాల్షియం.

...28 పౌ॥ వెన్నలో నుండునంత భాస్వరం,

...7 పింటుల పాలలో నుండునంత విటమిన్ 'బి.'

పైకెల్పులో ముఖ్యమైన 12 ఖనిజ లవణములలో 9 ఖనిజ లవణములు అయోడిన్ ఆహారము, విటమిన్ 'బి' యును కలవని తెలిసికొన్నచో మీకు చేకూర్చు అధికబలమును మీరే కనుగొనగలరు.

ఈ ఖనిజములన్ని మీ దేహములోచేరి క్రమేణ దానిని బలపర్చును. మీకు బలము పట్టును. నరములు నిశ్చలముగా నుండును. అలసట, సత్తువగా మారును...బలహీనత, బలముగా మారును. కొత్త ఆరోగ్యమునకు మీరు మార్గమును కనుగొందురు.

పైకెల్పును నేటినుండే సేవింపుడు.

ఉచితము! "క్రొత్త ఆరోగ్యమును సత్తువను, బలమును పొందు పెట్లు" అను పుస్తకమును వ్రాసికొనుడు. ఉచితము.

ముల్లర్ అండ్ పిప్సు (ఇండియా) లిమిటెడ్, Dept 5891 L-3, 15, సుంకురామచెట్టి వీధి, మద్రాసు. Vikelp.

తల్లీ, పసిబిడ్డ రాత్రి లేచి యేడ్చుచున్నదా?

చర్మము రేగి, పుండ్లు పడుటయే సామాన్యముగా మూలకారణము

పసిబిడ్డకు నీళ్లుపోసిన పిమ్మట ఒడలు అంతయు కూటికూర టాల్కం పౌడరు (Cuticura Talcum Powder) చల్లుట మంచిది. అప్పుడు పసిబిడ్డకు రాత్రిళ్లు బాగుగ నిద్రపట్టును. కూటికూర టాల్కం పౌడరు (Cuticura Talcum Powder) రేగిన చర్మమును మృదులపరచును. ఇది విషనివారకమైనది. రేగిన చర్మమును మృదులపరచుటచే పసిబిడ్డలకు బాగుగ నిద్రపట్టును. దానిలో చెమట ఇంకిన వెంటనే సువాసనకూడ కలుగును. ప్రపంచమంతట వైద్యులు పసిబిడ్డలకు కూటికూర టాల్కం పౌడరు (Cuticura Talcum Powder) సిఫారసు చేయుచున్నారు.

పసిబిడ్డల స్నానమునకు కూటికూర సబ్బును (Cuticura Soap) వాడుము. అది చర్మమును శుభ్రపరచి ఆరోగ్యమును కాపాడును. కూటికూర అయింటుమెంటు (Cuticura Ointment) పుండ్లను, కురుపులను త్వరలో నివారించి బాధను తగ్గించును.

అందరు కెమిస్టులవద్ద, బజారులలోను దొరుకును.

పసిబిడ్డలకు కూటికూర టాల్కం
CUTICURA TALCUM POWDER

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గవర్నమెంటు రిజిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యతి" గవర్నమెంటు రిజిష్టర్డు గర్భములాడు. ఆరోగ్యమును, దీర్ఘకాల సంతానము కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తొల్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta.
Phone South 308.



శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారు

(*)

రాజమహేంద్రవరంలో శిలావిగ్రహ ఆవిష్కరణ మహోత్సవము

ప్రముఖుల ప్రశంసలు

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, మే 21:— శ్రీ మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ శ్రీ కృష్ణ భారతాది శతాధికగ్రంథకర్తలను శ్రీపాద కృష్ణమూర్తి వరేణ్యుల శిలావిగ్రహ ఆవిష్కరణ మహోత్సవము నిన్న సాయంకాలము మ్యూజియము తోట లో, జయప్రదముగా జరిగెను.

శ్రీ శాస్త్రిలవారిని నాయిన్యము లతో నుట్లపుబగ్గీలో కూర్చుండబెట్టి సభాస్థలిని తీసికొనివచ్చిరి. సభ మంగళగీతములతో వేదపఠనముతో ప్రారంభమయ్యెను. శ్రీ పెద్దాడ రామస్వామి ఎం. ఏ. యల్. టి. గారు మహోత్సవమును ప్రారంభించుచు శ్రీశాస్త్రిలవారి భాషాసేవ కొనియాడిరి.

సభాధ్యక్షులగు శ్రీ రాయసం వెంకటశివుడు ఎం. ఏ. యల్. టి. గారు శ్రీశాస్త్రిలవారిని గురించి నుచ్చటించుచు యిట్లు చెప్పిరి. శ్రీ శాస్త్రిగారు తమ గ్రంథరచన మూలమున తెలుగువారి హృదయములను రంజిల్లజేసి ఆంధ్రసారస్వతముయొక్క గౌరవమును పెంపొందించి, తమ పేరునకు రాజాధిరాజులకైన నలవిగాని సుస్థిరతను సంపాదించి, చరితార్థులైన శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి కవిని గౌరవింపని, ప్రేమింపని, దీవింపని తెలుగువా రెవరుందురు?

"శ్రీ కృష్ణభారతము, ఆంధ్రమహాభారతమువలెనే, ఆంధ్రసారస్వతమున, నేడుగానున్నను రేపైనను ప్రథమస్థాన మలంకరింపగలదు.

"శ్రీనాథు డికవికి కులగురువు. తన కవితాగురువుగ నిర్ణయించుకొని శాస్త్రిగారు ఆయన శైలినే యలవఱచుకొని ఆయన వలెనే కవిసార్వభౌము డను బిరుదుపడసిరి. శ్రీనాథుడు మధ్యకాలపు కవులలో శ్రేష్ఠుడు. కాని, కృష్ణమూర్తిశాస్త్రి కవిస్థానము ఆదిమ భారతకవుల తరగతిలోని దనుకొనుచున్నాను."

సందేశాలు

శ్రీ శాస్త్రిలవారికి ప్రణామము లర్పించుచు పిఠాపురం మహారాజావారు శ్రీ బళ్లారి రాఘవాచారిగారు, బెజవాడ రామచంద్రారెడ్డిగారు; జనమంచి శేషాద్రిశర్మగారు, కట్టమంచి రామలింగారెడ్డిగారు, యితరులు తంతులను, ఉత్తరములను పంపిరి.

ఆహ్వానసంఘ పక్షమున శ్రీ కారుమూరి సర్వేశలింగంగారు, రాజమండ్రి వర్తకసంఘ పక్షమున తేటవర్తి పున్నయ్యగారు, తదితర సంస్థలు శ్రీ శాస్త్రిలవారికి సన్మాన పత్రముల కొసంగిరి.

శతావధాని చెళ్ళపిళ్ల వేంకటశాస్త్రిగారు సభకు రాజానందులకు చింతిల్లుచు పద్యరూపముగా తమసందేశమును పంపిరి. శ్రీ పిసపాటి చిదంబరశాస్త్రిగారును, తదితరులును తాము వ్రాసిన పద్యములను, శ్లోకములను సభలో చదివి వినిపించిరి.

శ్రీయుతులగు నండూరి బంగారయ్య, వెన్నేటి సత్యనారాయణ, బాలదారి నారాయణదేవు, బొల్లాప్రగడ సుందరగోపాలరావు గాణ్ణ తదితరులు సభలో ఉపన్యసించిరి.

శిలావిగ్రహమును తయారుచేసి ఆహ్వాన సంఘమునకు ఉచితముగా సమర్పించిన శ్రీ బొల్లాప్రగడ వెంకటచలమమ్మగారికి వందనము లర్పించబడెను. ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీ తేటవర్తి సీతారాం శ్రేష్ఠిగారి కృషికి వందనముల సమర్పించిరి.

కవిగారి ప్రత్యుత్తరము

కవిసార్వభౌములు తమకు చేసిన సన్మానమునకు సంతసించుచు ఎల్లరకు వందనము లర్పించిరి. తమకు అనేకవిధముల తోడ్పడిన శ్రీ ముక్త్యాల రాజావారికిని, పాలకొల్లు వైద్యశిఖామణులకును వందనము లర్పించిరి.

కార్యదర్శి ముదుంబై శ్రీ రామాచార్యులవారి వందనములతో సభ ముగిసెను.

శ్రీ శాస్త్రిలవారి గౌరవార్థము నిన్న సాయంకాలము 4½ గంటలకు శ్రీ తేటవర్తి సీతారాంశ్రేష్ఠిగారు వారి స్వగృహమున, అల్పాహారవిందు నొసంగిరి.

యమ్మిగనూరు తాలూకాలో కలరా

ఆదవాని, మే 20:— యమ్మిగనూరులోను సబ్‌తాలూకాయందు కలరాజాడ్యము అంకురించినది. ఇప్పటికి ఎమ్మిగనూరులో 170 కేసులు అయినవి 48 చావులు సంభవించినవి. శ్రీ డా॥ కృష్ణమూర్తి, డా॥ కబీబుల్లా సాహెబ్‌గారును ప్రేమ మెడికల్ డాక్టరు తుంగభద్ర) చాల శ్రద్ధవహించి తన్నివారణోపాయమునకై పాటుపడుచున్నారు. (స్వ. వి.)

గూడూరు తాలూకా రైతుమహాసభ

చెన్నూరులో సమావేశం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, మే 18:— గూడూరు తాలూకా రైతుమహాసభ చెన్నూరులో శ్రీ పి. తిమ్మారెడ్డి (అఖిలభారత కిసాను సంఘసభ్యుడు) గారి అధ్యక్షతను చెన్నూరులో జరిగెను.

ఉదయం మేళముతో నాయకులను ఉత్సవములో అన్నివీధులు తిరిగెను. ఇచ్చట యెర్రజండా శ్రీ పి. వీరరాఘవ స్వామిచే ఎగురవేయబడెను. 11 గంటలకు విషయనిర్ణయసభ సమావేశమయ్యెను.

శ్రీ మహాసభ సమావేశము

మహాసభ మధ్యాహ్నము 3 గంటలకు ప్రారంభమైనది. శ్రీ నెల్లూరు వెంకట్రామనాయుడు (జమీందారైతు పత్రిక సంపాదకులు) సభను ప్రారంభించుచు, రైతుల కష్టాలను, వాటిని తొలగించుకొను మార్గములను వివరించిరి.

అధ్యక్షుని ప్రసంగం

తర్వాత శ్రీ పి. తిమ్మారెడ్డిగారు అధ్యక్షోపన్యాసము గావించిరి. ప్రపంచపరిస్థితులో రస్యామీద జర్మనీ యుద్ధము ప్రకటించిన తర్వాత కలిగిన మార్పును తెలుపుచు, మనము ఫాసిస్టు వ్యతిరేకశక్తులతో చేతులు కలిపి పోరాడుటకు జాతీయప్రభుత్వ మత్యవసరమని నుడివిరి.

జాతీయగీతముల పోటీజరిగెను. ప్రథమ ద్వితీయ తృతీయబహుమతులు ఒసగబడెను.

మహాసభకు వచ్చిన ప్రతినిధులకు భోజనపరుపాయములను శ్రీ ఇందుకూరు వెంకటరెడ్డిగారు శ్రీ చేవూరు వెంకటరెడ్డిగారు ఏర్పాటుచేసిరి.

బెజవాడ తాలూకా గ్రామాలలో శాంతిసైనికదళాలు

మద్దూరు, మే 19:— బెజవాడతాలూకా కాంగ్రెసు సంఘము యాజమాన్యమున యీక్రింద ఉదహరించిన గ్రామములలో శాంతిసైనిక దళములు స్థాపింపబడి ఈక్రిందివారు దళాధిపతులుగ ఎన్నుకోబడిరి:—

మద్దూరులో రాలి రామబ్రహ్మంగారు, కొయ్యూరులో చాగర్లమూడి వెంకటసుబ్బయ్యగారు, పల్లూరుపాలెంలో చిగురుపాటి కృష్ణమూర్తిగారు, పెనమకూరులో బండవ వెంకటనారాయణగారు, కానూరులో ఉప్పులూరి నాగభూషణంగారు, కణుకూరులో రాలి పట్టాభిరామయ్యగారు, నిడమానూరులో మంచినేని ధర్మారావుగారు, ఎనికేపాడులో యలమంచిలి బ్రహ్మయ్యగారు, చోడవరంలో యలమంచిలి వెంకటరామయ్యగారు, కాపరసేనివారిపాలెంలో గారపాటి మధుసూదనరావుగారు, యెనమలమడులో వెలగపూడి రామమోహనరాయిగారు దళాధిపతులుగ ఎన్నుకోబడిరి. (బ. వి.)

స్త్రీల వైజ్ఞానిక శిక్షణాశిబిరం

25-వ తారీఖున ప్రారంభం

కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యదర్శిని శ్రీమతి కాట్రగడ్డ హనుమాయమ్మగారు యిలా వ్రాస్తున్నారు:—

కృష్ణాజిల్లా మహిళాసంఘం తరఫున యేర్పాటు చేయబడుతున్న స్త్రీల వైజ్ఞానిక శిక్షణ శిబిరం యీనెల 25-వ తారీఖున బెజవాడ గవర్నరుపేటలోని భారత మహిళా మండలి క్లబ్బులో ప్రారంభింపబడును. మహిళా ఉద్యమంలో పనిచేయుచున్నవారికీ, పనిచేయదలచినవారికీ అవసరమైన శిక్షణ యీ శిబిరంలో యివ్వబడుతుంది. శిబిరమునకు వచ్చువారు భోజనవసతులకు ఎనిమిది రూపాయలు రుసుము చెల్లించవలెనని లోగడ ప్రకటించియున్నాము. బీదవిద్యార్థినులకు సగం రుసుము మాత్రమే తీసికోబడును. ఉత్సాహమూ, సమర్థతా కలిగియుండి ఆర్థికంగా అవకాశం లేనటువంటి కొలదిమందికి ఉచితప్రవేశమివ్వబడును. పసిపిల్లలున్నవారికి ప్రత్యేకసౌకర్యములేర్పాటు చేయబడును. కాబట్టి ఉత్సాహముగల సోదరీమణులు యీఅవకాశమును ఉపయోగించుకొని మనఉద్యమమున కవసరమైన తర్ఫీదు పొందుతారని ఆశించుచున్నాను.

నంద్యాలలో కలరా ఆగిపోవుట

నంద్యాల, మే 20:— 15 వ తేదీనుండియు యీ పురమున కలరా కొత్తగా ఎవరికిని దరులేదు. కలరా వ్యాధివ్యాప్తి నిరోధించ తగు కృషిసల్పుటకై మాయవరం మునిసిపాలిటీయందు ఆరోగ్యశాఖాధికారిగా ఉన్న శ్రీ సి. ఆదికేశవులుగారిని యీ మునిసిపాలిటీకి ఆరోగ్యశాఖాధికారిగా డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తుగారు నియమించియున్నారు. శ్రీ ఆదికేశవులు వచ్చి, శనివారం చార్జీదీసుకొనిరి.

నెల్లూరు మహమ్మదీయులు

చైనా ఇస్లామికు సేవలు ఫెడరేషను ప్రతినిధిసందేశం

హైదరాబాదు (డక్కను), మే 21— చైనా ఇస్లామికు సేవలు ఫెడరేషను ప్రతినిధి ఆటమును కే. హెచ్. వూ గారు నెల్లూరు ముస్లిం లీగు కార్యదర్శి సయ్యదు అహమదుగారి ద్వారా నెల్లూరు మహమ్మదీయుల పరిస్థితు లన్నింటిని విని యీ క్రిందిసందేశము బంపిరి:—

నెల్లూరు ముస్లిం సోదరులారా,

చైనా ఇస్లామికు సేవలు ఫెడరేషను ప్రతినిధిగా నాకు నా నెల్లూరు ముస్లిం సోదరుల యెడల సంపూర్ణసానుభూతి గలదు. వారు నికమత్యముతో నుండి, బలమును సంపాదించి ప్రపంచమంతకును సంబంధించిన మహమ్మదీయులకై పనిచేయవలెనని కోరెదను."

సత్తెనపల్లిలో వాలంటీరు శిక్షణాశిబిరం

సత్తెనపల్లి, మే 20:— పై శిబిర నిర్వహణ సబ్‌కమిటీ తరఫున శ్రీ మాదల వీరభద్రరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

తాలూకా కాంగ్రెస్ సంఘ యాజమాన్యమున ప్రత్యేకంగా ప్రథమ చికిత్స విమానదాడి రక్షణలనుగూర్చి శిక్షణ నిచ్చుటకు 'శాంతిసేవకులశిక్షణాశిబిరము' సత్తెనపల్లిలో ఏర్పరుచుటకు తీర్మానించబడింది. జూన్ 1 వ తేదీనుండి వారంరోజులు జరుపబడును. ప్రథమ చికిత్సపై స్థానిక డాక్టర్లు, శ్రీ సి. పి. రామశాస్త్రిగార్లున్నూ పాఠాలు తీసుకుంటారు. ఏ. ఆర్. పి. నిగూర్చి ఎ. మార్కండేయగారు (మలయా) ఆహ్వానించబడ్డారు.

పాలకొండ గ్రామమున్సబు కేసు

పాలకొండ, మే 20:— యిండియాడిఫెన్సుఆక్టు ననుసరించి పాలకొండ గ్రామమున్సబు శ్రీ కె. శ్రీనివాసరావుగారిపై తేబడిన కేసును శ్రీ పార్వతీపురము సబుకలక్టరు శ్రీ కె. అనంతరామన్‌గారు నిన్నటిదినము విచారణజరపి డిపార్టుమెంటు పక్షమున గ్రామమున్సబును ఉద్యోగమునుండి తొలగించి విడిచిరి. (స్వ. వి.)

తూ॥ గో॥ జిల్లా హిందూస్థాన్ స్కౌటు సంఘం

కాకినాడ, మే 20:— కొన్ని విద్యాసంస్థలు కోరినప్రకారము, క్యాంపరులకు సదుపాయముగా నుండుటకై, క్లబ్బుమాస్టరుల ట్రైనింగు క్యాంపు జూను 16 వ తారీఖునకును, ప్లాటూలీడరుల ట్రైనింగు క్యాంపు జూను 22 వ తారీఖునకును నూర్చబడినవి. కావున క్రొత్త దరఖాస్తులు జూను 10 వ తారీఖువరకు కార్యదర్శికి పంపవచ్చును, అని పైసంఘపు కార్యదర్శి ప్రకటించుచున్నారు.

బెజవాడలో ఫాసిస్టు వ్యతిరేక ప్రచార కేంద్రము

బెజవాడ, మే 20:— ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం సలుపుటకు పైపేరుతో బెజవాడలో ఒక కార్యాలయం 18/545 మచ్చువ నరసయ్యవీధి, హనుమానుపేటలో స్థాపింపబడినది. ఈ కార్యాలయమునకు శ్రీ చలసాని వాసుదేవరావుగారు మానేజరుగ నున్నారు. (ఉ. వి.)

శ్రీ మాతృభూతేశ్వర మహాపూజా

శ్రీ మాతృభూతేశ్వర మహాపూజా మహోత్సవము 7-6-42 ఆదివారమునాడు తిరువణ్ణామల శ్రీ రమణాశ్రమమున జరుగును.

శ్రీ వీరేశలింగ శ్రీ వెంకటరత్నమహాశయుల వర్ధంత్యుత్సవములు

రాజమహేంద్రవరములోని ప్రాగ్గణ సమాజ హితకారిణీసమాజ సంస్థల పక్షమున రాజమహేంద్రవరమందు ఈనెల 26, 27 తేదీ శ్రీ రఘుపతి వెంకటరత్నము నాయుడుగారి 3 వ వర్ధంతి, శ్రీ కందుకూరి వీరేశలింగముపంతులుగారి 23 వ వర్ధంతి జరుపబడును.

26 తేది ఉదయం శ్రీ నాయుడుగారి స్మరణోపాసన, సాయంకాలము శ్రీ రాణుసం వెంకటశివుడుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుగును. 27 తేది శ్రీపంతులుగారి స్మరణోపాసన, సాయంకాలం శ్రీ ఉలార్ మంగేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరుగును.

ఖాదీ స్వావలంబన విధానము

చరఖా సంఘమువారి ఆర్థిక సహాయము

పాటింపవలసిన నియమములు

బందరు, మే 16:— చరఖా సంఘం ఆంధ్రశాఖ కార్యదర్శి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:-

ఖాదీ స్వావలంబనమునకు చరఖాసంఘము చేయు ఆర్థికసహాయమునుగూర్చి వర్ధా కేంద్ర కార్యాలయంవారు జనవరి ఖాదీ జగత్తులో ఈ క్రింది ప్రకటన గావించిరి:—

అక్కడక్కడ కొన్నికొన్ని సంస్థలు నేతయేర్పాట్లు స్వయముగాచేయుచున్నవి. ఇట్టి యేర్పాట్లు ముందు యింకను హెచ్చును. ఇందులో పని చేయు కార్యకర్తలయొక్క ఖర్చులు ఖాయించుటకును, యిట్టి యేర్పాట్లను చిరస్థాయిగా వుంచగలందులకును మనము ఆర్థికసహాయము (సబ్సిడీ) చేయవలెను. యీసహాయము పనికి సంబంధించిన లెక్కప్రకారమున్నూ మరియు, నిశ్చయించబడిన రేట్ల ప్రకారమున్నూ చేయుట మంచిది. ఆరంభములో కొంచెము హెచ్చుపరిమాణములో చేయవలసివచ్చును. స్వావలంబన విధానము ఎచ్చట హెచ్చుగానుండి, నూలును నేయించుటకు హెచ్చుపీజు వుండునో, మరియు అట్టినూలు హెచ్చుగా ఎచ్చట నేయబడుచున్నదో అచ్చటివారికే సహాయముచేయగలము. ప్రస్తుతము ఒక సంవత్సరమునకు యే కేంద్రములో సంవత్సరమునకు 500 చదరపు గజములబట్ట తయారు అగుచున్నదో అచ్చట ప్రతి చదరపు గజమునకు ఒక అణాచొప్పున ఆర్థిక సహాయము చేయవచ్చును. కాని ఒక కేంద్రమునకు సంవత్సరమునకు రూ 125/-ల కంటె హెచ్చుసహాయము చేయరాదు. ఒక సంవత్సరానుభవమునుబట్టి యీపని ముందు ఎటుల జరుపదగినది విచారించవచ్చును. అన్నిశాఖలవారు దీనికి సంబంధించిన బడ్జటును వెంటనే పంపగోరెదము. వస్త్రస్వావలంబన విధానమును అభివృద్ధిపరచుటకు సూచనలను పంపుచో కేంద్ర కార్యాలయమునకు పంపగోరెదము.

ఆంధ్రదేశములో ఉత్తరువు అమలుజేయువిధం

పై ప్రకటనలో వర్ధా కేంద్రకార్యాలయమువారు నిర్ణయించిన సహాయము పొందుటకు గాను స్వయముగా వడుకుకొనిన నూలు నేయించుకొనుటకు యేర్పాటు స్థానికముగనే యుండవలెను. 1942 సం॥ రం జులై 1వ తేదీనుండి అఖిల భారత చరఖాసంఘ వ్యావహారికసంవత్సరము ప్రారంభమగును. అప్పటినుండి సంవత్సరములోపల యీ ప్రణాళిక ప్రకారము పనిచేసి పైప్రకటనలో సూచించిన సబ్సిడీ (ధనసహాయము) పొందుటకు యేర్పాటు చేయదలచినవారు "కార్యదర్శి అ. భా. చ. సంఘం ఆంధ్రశాఖ, మచిలీపట్టణము" అను విలాసమునకు వ్రాయవలయును. వారి దరఖాస్తుతో యీక్రింది వివరములను నమోదుచేయవలెను.

(1) సంస్థ పేరు, గ్రామము, విలాసము.

(2) సంస్థ తరఫున ఉత్తరప్రత్యుత్తరములు నడుపువారి పేరు, విలాసము.

(3) మూడి లేక యేకుల వివరములు.

(క) మూడిరకము.

(గ) ఎచ్చటినుండి తెప్పించినది.

(చ) ఏరేటుకు అమ్ముచున్నది.

(4) (క) వడుకుచున్నవారి కుటుంబము యొక్క మొత్తం సంఖ్య. (గ) ఆకుటుంబములో వడుకువారిసంఖ్య.

(5) స్థానికముగానున్న మగ్గములు.

(6) నేతమజూరీలు.

(7) నేయించి యిచ్చునప్పుడు సంస్థ ఖర్చులనిమిత్తము యేమైనను వసూలు చేయుచున్నచో వివరములు.

ఇట్టిసంస్థలు అ. భా. చ. సంఘమువారు నిర్ణయించిన రీతి నిలెక్కలుంచవలెను. యీ సంస్థ తనిఖీ కాలములో ఆయా సంస్థలవ్యవస్థాపకులు లెక్కలు వగైరాలన్నిటినీ సిద్ధముగా యుంచవలెను. అ. భా. చ. సం. ఆంధ్రశాఖవారు యీ విషయమై యెప్పటికప్పుడు గావించుచుండు నిబంధనలను యథావిధిగా పాటించుచుండవలెను. యిట్టి నిబంధనల నుల్లంఘించినవారికి ముట్టనున్న సబ్సిడీని పూర్తిగా గాని కొంతగాని నిలిపివేయుటకు యీ శాఖకు అధికారము గలదు.

భీమవరం

మే 19:-భీమవరం తాలూకాలో హిందీ నేర్చుకొను విద్యార్థులు శ్రీ డాక్టర్ గరిమెళ్ల నారాయణమూర్తిగారి ఆధిపత్యమున ఒక సభ జరిపి 'హిందీసేవాసమితి' అనుపేర ఒక సంఘము స్థాపించిరి. యీ సంఘమునకు పి. హెచ్. మృత్యుంజయరావుగారిని అధ్యక్షునిగాను శ్రీ చేకూరి లచ్చిరాజుగారిని కార్యదర్శిగను, వి. చాలకృష్ణమూర్తిగారిని కోశాధిపతిగాను ఎన్నుకొనినారు. (స్వ. వి.)

బయటి శుభ్రత!



అంతశ్శుచి

పెద్దవారి కెంత ముఖ్యమో బిడ్డలకునూ అంతే ముఖ్యము. తరుచు పిల్లల జీవితములను అసౌఖ్యముగా చేయు దినసంకటము లేనట్టియు, అంతశ్శుచిగలట్టియు శరీరమే ఆరోగ్యమైనది.

ఈ సులభసూత్రమును మీ బిడ్డకు బోధించుడు, "ఆరోగ్యమునకు అంతశ్శుచి, అంతశ్శుచికి ఆండ్రూస్ లివర్‌సాల్టు."

ఆండ్రూస్ లివర్‌సాల్టు ప్రపంచఖ్యాతిగాంచిన, ఆరోగ్యకరమైన పానీయము, విరేచనకారియైన టానిక్. పిల్లలకు శ్రేయస్కరమైనది. యేలనన అది తన కార్యమును హానిలేకుండా, శుభ్రముగా చేయును. అది బాధలుకల్గించు కల్మషములను, మలబద్ధమును, కడుపుబాధలను పోగొట్టును. కాలేయమును, మూత్రపిండములను ఆరోగ్యముగా పనిచేయునట్లు చేయును. ఆండ్రూస్ సేవించు పిల్లలు మంద్రముగాను, చిరాకుగాను ఎన్నడును వుండరు. పూర్తియైన అంతశ్శుచి వారి శరీరములను సరిచేయును. శరీరారోగ్యములోనే, సంతోషము, చలాకీ, సత్తువ వచ్చును.

మోతాదే యెల్లప్పుడు సరిపోవును గాన ఆండ్రూసు అలవాటు కాదు.



అంతశ్శుచికి ప్రతిరోజు వాడుడు

ANDREWS LIVER SALT

ఆండ్రూస్ లివర్ సాల్టు

ఆరోగ్యమైన పానీయము, విరేచనకారియైన టానిక్

శుభ్రపర్చును—చలువచేయును—హాయిగొల్పును—శక్తినిచ్చును.

ముందుజాగ్రత్తలు:

యుద్ధ పరిస్థితులవలన, పెక్కు ముందుజాగ్రతలు తీసికొనవలసిన అవసరము కల్గినది. కాని జీవితప్రమాదములకు ఇన్సూరెన్సు చేకూర్చు రక్షణ ఇంకను ప్రాముఖ్యము వహించియున్నది. మీరు ఇన్సూరు చేసుకొనుట యిదివరకు కంటె నేడు మిక్కిలి అవసరము.

యునైటెడ్ ఇండియాలో ఒక పాలసీ ఇపుడే తీసికొన్నచో, అది జీవిత ప్రమాదములకు రక్షణ యొసగి కాపాడును.

ఇండియాలో నివసించు సివిలియనులకు జారీచేసిన పాలసీలు అధికఛార్జీ లేక యే యుద్ధప్రమాదములకు గూడ రక్షణ చేకూర్చును.

యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్"

ఎస్ప్లనేడ్, మద్రాసు. ఇండియాలో అంతటను బ్రాంచీలు, ఏజన్సీలు గలవు.

ట్రస్టీ: మద్రాసు గవర్నమెంటుయొక్క అఫీషియల్ ట్రస్టీ.

మీ భీమానమస్కా:

నిన్నటికి ముఖ్యమైనది కాని నేడది అగత్యము. భీమా రక్షణవలన చేకూరు మనశ్శాంతికి మీ స్వల్ప రాబడి యేమాత్రము అడ్డుతగలదు. మీ అవసరములకు తగినట్లు మీరు భీమా యేర్పాటు చేయగలము.

యునైటెడ్ ఇండియా ప్రొవిడెంటు అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

'యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్', ఎస్ప్లనేడు, మద్రాసు.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ అ॥ జ్యేష్ఠ శు॥ నవమి
1942 సం॥ మే 24 ఆదివారం
ఆ॥ న రా 9-4 పూష రా 7-3 వర్జ్యం రా 2-17 మొ 3-58 కు.
శు॥ దశమి మే 25 సోమవారం
సో॥ ద రా 8-22 ఉత్త రా 7-6 వర్జ్యం రా 3-23 మొ 4-57 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ మే 23-వ తేది
శనివారము

ఇంకను అనుమానములు

ఈ దేశమునందలి ప్రజా బాహుళ్యమున సంగ్రామోత్సాహమును వ్యాపింప జేయుటకు రాజప్రతినిధి, కొంత కాలమునుండియు చాల ప్రయత్నముల గావించుచుండెను. అందుకుగాను, ఇటీవలనే, యావద్భారత శత్రు నిరోధోద్యమమును ప్రారంభించెను. మదరాసు గవర్నరుగారు, నిన్న నీ రాష్ట్రమున ఆ యుద్యమమునకు నాయకత్వము వహించి ప్రారంభోత్సవ మొనర్చుచు, శత్రు దురాక్రమణల ప్రతిఘటించవలె నను నిశ్చయమును ప్రజలయందు పెంపొందించుటయును, అధైర్యమును తొలగించి, మిత్రమండలి విజయమునందు సంపూర్ణమగు విశ్వాసమును కల్గించుటకును ప్రయత్నించుటయు ఈయుద్యమము యొక్క లక్ష్యములని ప్రకటించెను. ఈ లక్ష్యములయందు, ప్రజలు ఆమోదించు విషయములు చాల గలవు. కాని, ఈ విజ్ఞప్తి గవర్నరు గారి కంటె, ప్రజాబాహుళ్యమునకు ఎక్కువ విశ్వాసము గల ఏ జాతీయనాయకుడు గాని గావించి యున్నయెడల, ఇంతకంటె ప్రజల నెక్కువగ ఆకర్షించియుండ గల్గెడి దనుట నిశ్చయము. భారతీయ నాయకులలో చాలమంది, మిత్రమండలియే విజయ మందవలెనని కోరుచున్నారు. కాని, కేంద్రమున భారతజాతీయ ప్రభుత్వమును నెలకొల్పవలె నను సూచనను బ్రిటిషు ప్రభుత్వము వారు నిరాకరించి, ప్రధాన మగు జాతీయ పక్షము లీ యుద్యమున చేరుటకు గల అవకాశమును తొలగించిరి. మదరాసు గవర్నరుగారి పిలుపు తమ ఉద్యమమున పాల్గొని నిర్వహించుటకు, ఆంధ్ర తమిళ కేరళ ప్రాంతములనుండి వేర్వేరు సాంఘికులయందు గల ప్రముఖుల సహకారమును సంపాదించితి నని ప్రకటించెను. దేశమున గల ప్రధాన రాజకీయపక్షము లన్నియు సంగ్రామ ప్రయత్నముల విషయమున నిస్సహకారభావమును వహించుచున్నంతవరకు, ఈ "ప్రముఖు"ల ప్రచారము, ప్రజల నెంతవరకాకర్షింపగలదో చెప్పుట కష్టము. ఈ ప్రచారక సిబ్బందిలో చాల భాగము, వేతనములమీద నియమింపబడుటచే, వారు గావించు ప్రచారము అధికారుల ప్రచారముగనే పరిగణింపబడుట గూడ సహజము.

అక్షరాజ్యముల సంగ్రామ యంత్రమును జయప్రదముగ నిరోధించుట కీ దేశీయుల సంసిద్ధ మొనర్పవలె ననినయెడల, ఈయుపన్యాసముల ప్రచార మొక్కటియే తోడ్పడ గల దని తలంచుటకంటె వెర్రి యుండదు. ఈ ప్రచారము వలన సంగ్రామోత్సాహము ప్రజలకు గల్గినను, దానిని కార్యరూపమునకు మరల్చి విజయము సాధించుటకు, కల్గిన సైనిక శిక్షణమును, ఆయుధములను నుండవలెను. బ్రిటిషు ప్రభుత్వము వారు, గత నూరు వత్సరముల యందును, స్వార్థభావప్రేరితులై, ఆయుధశాసనమును గావించి, అధికారులవద్దనుండి లైసెన్సు పొందకుండ, ప్రజలు ఆయుధముల ధరింపరాదని నిషేధించిరి. సైనికశాఖయందు చేర్చుకొను విషయమున క్షత్ర, క్షాత్రేతర జాతులను భేదములకల్పించి, ప్రజలయందు పౌరషభావమును నశింపజేసిరి. ఇట్టి స్థితిలో, శత్రుదండయాత్రల నిరోధించుటకు ప్రజలను నిజముగ శక్తిమంతులుగ నొనర్పవలె ననినయెడల, ప్రభుత్వమువారి ఉపన్యాసములతో తృప్తిపొందక ప్రజ లందరకును ఆయుధముల నొసగి, తమ దేశమును రక్షించుకొనుటకు అవకాశ మొసగవలెను.

కాని, కలకత్తానుండి వచ్చిన వార్తల జూచినయెడల, ప్రభుత్వము వారింకను, అట్టి విధానము నవలంబించుట కేమాత్రమును సిద్ధముగ నున్నటుల గనుపింపదు. భారతప్రభుత్వమువారిపుడు గ్రామములందు, గ్రామాధికారులయొక్కయు, జమీందారులయొక్కయు నాయకత్వమున గ్రామరక్షణదళముల నెలకొల్పవలె నని రాష్ట్రీయ ప్రభుత్వములకు సూచించెదరట. అట్టి సంఘసభ్యులలో కొందరకు మాత్రము ప్రభుత్వము వారు ఆయుధముల సప్లయి చేసెదరు. మిగిలిన సభ్యులలో కొందరు ఆయుధశాసనసంబంధనలనుండి మినహాయింపబడెదరు. ఇదియే, ఆత్మరక్షణకును, దేశరక్షణకును ప్రజల సంసిద్ధముగ నొనర్చుటకు ప్రభుత్వమువారు చేయదలచినపని. ఈ ప్రకటనను గాంచినచో, శత్రులు సరిహద్దులచేరి, పైబడుటకు సిద్ధముగ నున్న సమయమున గూడ, భారత ప్రభుత్వము, భారతీయప్రజాబాహుళ్యమును అనుమానించు స్వభావము నింకను వదలలేదని స్పష్టమగుచున్నది. ఇంగ్లండుకంటె భారతదేశమునకు శత్రుదండయాత్ర భయము ప్రస్తుతమేమాత్రమును తక్కువగాదు. ఇంగ్లండును, శత్రుదండయాత్రల నిరోధించుచున్న రష్యా-చైనా ప్రభుత్వములును గూడ, తమ దేశములయందు ప్రతిపౌరునికిని ఆయుధముల నొసగి, వాని నుపయోగించుటయందు శిక్షణ మొసగుచున్నది. అట్టి శిక్షణ మవలన, నా దేశములయందలి ప్రజలు, తమ ప్రాంతములలో శాంతిని కాపాడుకొనగల్గుటయెగాక, శత్రులచే తమ ప్రాంతములు ఆక్రమింపబడినపుడు గొరిల్లాపద్ధతిని అనుసరించి, ప్రతిఘటించి పోరాడ గల్గుచున్నారు. భారతదేశము గూడ, ప్రజలు ఆ విధముగ గొరిల్లాపద్ధతులలో పోరాటము సాగింపవలె ననినను, దుండగులనుండి తమ గ్రామముల రక్షించుకొనవలె ననినను గూడ, ప్రజ లందరకును ఆయుధముల ఉపయోగమున శిక్షణ మొసగుట అత్యవసరము. కాని అందు కవసరమగు దూరదృష్టియు, ప్రజలయందు విశ్వాసమును, భారతప్రభుత్వము వారికి సకాలమున గల్గుట సందేహము.

వ్యాఖ్యలు-విమర్శలు

"ఒకజాతి వేరొకజాతిని కొల్లగొట్టటానికి దేవదత్తమైన హక్కు అంటూ ఇటువైపున వుండదు. పెద్దజాతులు చిన్నజాతులకు పారిశ్రామికాభివృద్ధి విషయంలో తోడ్పడే అవకాశంమాత్రం వుంటుంది. ఐతే, ఆర్థిక సామ్రాజ్యతత్వంగాని, సైనిక సామ్రాజ్యవాదంగాని ప్రపంచంలో వుండరాదు.....శాంతి అనగా సామాన్యవ్యక్తియొక్క జీవిత పరిమాణం అభివృద్ధి చెందాలి. ఇంగ్లండు, యునైటెడ్ స్టేట్సులో మాత్రమే కాదు, ఇండియా, రష్యా, చైనా మొదలైన దేశాల్లో కూడా ఈ అభివృద్ధి జరగాలి శాంతినిగురించి ప్రానేవారందరూ మొత్తం ప్రపంచాన్ని గురించి భావించాలి జాతులమధ్య ఎక్కువ తక్కువ లుండరాదు."

* * *

అమెరికా సంయుక్తరాష్ట్రాల ఉపాధ్యక్షులు హెన్రీ వాలసుగారు లండనులో ఒకవుపన్యాసంలో పైవిధంగా మాటాడారు వాలసుగారు చెప్పే జోస్యమే నిజమయ్యేట్టుంటే ప్రపంచంలో ఇటువైపున యిక ఈ యుద్ధాలుగాని, ఈ సంఘర్షణలు గాని వుదయించవలసిన పనే లేదు. ఐతే, ఈ ఆశయాలు ఆదర్శాలుగా వుండవలసిందేనా? అనుభవంలోకి వచ్చేవా? అనుభవంలోకి వచ్చేట్టయితే అందుకు అమెరికా సం. రా. ప్రభుత్వంవారు గాని, బ్రిటిషు ప్రభుత్వంవారు గాని ఎంతగా సంసిద్ధత చూపుతున్నారు?

* * *

అమెరికా సం. రా. అధ్యక్షుడు రూజ్వెల్టూ, బ్రిటిషు ప్రధానామాత్యుడు చర్చిల్ గార్లచే ఆమోదింపబడిన అట్లాంటిక్ అష్ట సూత్రప్రణాళికలో ఇండియా ప్రసక్తి లేనే లేదు. అటంతర్యాళ చర్చిల్‌గా రొకటి రెండుసార్లు ఈ విషయమై మాట్లాడుతూహడా అట్లాంటిక్ ప్రణాళిక ఇండియాకు వర్తించదన్నారు. రూ. జ్వెల్టు అధ్యక్షుడీవిషయంలో ఇప్పటికీ మౌనగానోము నోచుతూనే వున్నాడు. అధ్యక్షుడు మౌనం వహించినప్పుడు ఉపాధ్యక్షుడీ మహోదారమైన ఆశయాలు ప్రకటించడంలో విశేషం ఏమిటి?

* * *

ఒక చెంప వాలసుగారు ప్రపంచశాంతిని గురించీ, వివిధజాతుల పురోభివృద్ధిని గురించీ వుపన్యాసాలు చేస్తూనేవున్నారు. మరొక చెంప బ్రిటిషు పార్లమెంటుసభలో బ్రిటిషు రాజ్యాంగవేత్తలూ, బ్రిటిషు పార్లమెంటు సభ్యులూ యుద్ధానంతర బ్రిటిషు సామ్రాజ్యాన్నిగురించి పరిశీలించి పోతున్నారు. మొన్నటి కామన్సుసభా చర్చలో పాల్గొన్న వెడర్‌బరన్ ప్రభృతులంతా యుద్ధానంతరం బ్రిటిషు సామ్రాజ్యం ఏమవుతుందనే తాపత్రయ పడసాగారు. బ్రిటిషు రాజ్యాంగవేత్తలలో ఈ సామ్రాజ్యతత్వం చావనంతవరకూ హెన్రీ వాలసువంటి వాళ్లెందరు ఎన్ని మహోదారభావాలు ప్రకటించినా ప్రయోజనం వుండదు.

* * *

"రాజగోపాలాచారిగారు చేస్తున్న పని దేశంయొక్క క్షేమానికి భంగకరం. 22 సంవత్సరాలు అసంఖ్యాకమైన త్యాగాలుచేసి కాంగ్రెసు సాధించిన ప్రయోజనాన్ని రాజగోపాలాచారిగారు తునాతునకలుగా తుంచివేయ బూనుకున్నట్టు తోస్తుంది." అని పండిత జవహర్‌లాల్ నెహ్రూ లాహోరు సభలో ప్రకటించాడు. రాముడంతటివాడు హేమమృగా లుండటం అసంభవమని తెలిసికూడా దానికోసం లాలించాడు. రాజగోపాలాచారి ఒక లెక్కేమిటి? కాని పాకిస్థాన్ భారతజాతికి సర్వానర్థదాయకమని పదుగురు చెప్పినా వినక పట్టుపట్టే ఈ మూర్ఖాన్ని ఏమనాలి? విపత్కాలంలో ధీమంతులకు కూడా బుద్ధి మలినమవుతుందట!

* * *

పాకిస్థాన్‌వల్ల దేశానికి కలిగే అనర్థాలను గురించి కాంగ్రెసు చెప్పేమాట ఆచార్యగారి తలకెక్కకపోతే మానె, ముస్లిములలో మోమిను, లేమంటున్నారో ఆలకించారా? ఛాంపరాన్ జిల్లా మోమిన్ మహాసభ కధ్యక్షత వహిస్తూ శ్రీ అన్సారిగారు పాకిస్థానం భారతజాతియొక్క ఐకమత్యతకేగాక, మోమినుల ఐక్యతకుకూడా భంగకరమని ప్రవచించారు. మోమినులనుపేక్షించి, జిన్నాగారినిమాత్రం తృప్తిపరపజూచే ఆచార్యగారి ప్రయత్నం అపజయం పొందితీరుతుంది, అని అధ్యక్షులన్నారు. మోమినులు ముస్లింలీగు పక్షమేనన్న జిన్నాగారివాదాన్ని ఖండిస్తూ మోమిన్ ప్రజాభిప్రాయం తెలుసుకోవలసిందని అన్సారిగారు జిన్నాగారిని సవాలుచేశారు. ఇన్నీ వినికూడా నేను పట్టిన కుందేటికి మూడేకాళ్లంటే ఆచార్యగారిని బుద్ధికి బృహస్పతి అనుకోవలిసిందేనా?

* * *

సమయానుకూలంగా కాంగ్రెసులోనించి తప్పుకుంటూ వుండే శ్రీ సామివెంకటాచలం శెట్టిగారు స్వరాజ్యానంతరం కాంగ్రెసు జీవించవలసిన అవశ్యకతను గురించి మొన్న మాంబళంలో మహోపన్యాసంచేశారు. ఇప్పుడున్న కాంగ్రెసు వర్కింగుకమిటీ రద్దుచేయబడవలెననీ, కాంగ్రెసు వర్కింగుకమిటీలో అన్నిసంఘాలకూ ప్రాతినిధ్యంవుండేట్టు సంస్కరింపబడవలెననీ శ్రీ శెట్టిగారి అమూల్య సూచన! ప్రభుత్వశాఖల్లో నరనరానికీ పాకిన ఈ సాంఘికవిషాన్ని కాంగ్రెసు వర్కింగు కమిటీకికూడా ఇంజెక్టు జేయజూచే శ్రీ వెంకటాచలం శెట్టిగారు ఆచార్యులుగారి కంటె ఒకఆకు అధికంగానే చదివారనుకోవచ్చు.

ఖార్కోవ్‌పట్టణమును రషియనులు సమీపించిరి

పట్టణమునకు దక్షిణముననున్న ప్రాంతంలో కొంతభాగమును జర్మనులు వశపరచుకొనిరి

ఖార్కోవురంగంలో జర్మను రషియనుసేనల బలాబలములు

లెనినుగ్రాడురంగంలో రషియనుల క్రొత్తవిజృంభణము

న్యూయార్కు, మే 22:—

రషియనుసేనలు ఖార్కోవుపట్టణమును సమీపించి ఎదుటనున్న పొలములలో యుద్ధము చేయుచున్నట్లు రషియనురేడియో తెలిపెను.

లండను, మే 22:—

ఇజియమునుండి బయలుదేరిన జర్మనుసేనలు, ఖార్కోవుపట్టణమునకు దక్షిణమున రషియనుసేనలు స్థిరపడియున్న ప్రాంతములో కొంతభాగమును వశపరచుకొనినట్లు లండనులోని బ్రిటిషుప్రభుత్వాధికారులకు తెలిసినది.

లండను, మే 22:—

రాస్టావునుండి ఆస్ట్రిఖానువరకు జర్మనులాక్రమించి, పర్షియా కాకసులమీదుగా బ్రిటిషు అమెరికను సప్లయిలు రషియనులకు చేరకుండ జర్మనీ నిరోధించుట కిక ప్రయత్నపడుదురని అన్నాలిస్టు ఊహించుచున్నాడు.

రషియాకు సప్లయిలు వచ్చుమార్గములను నిరోధించుటకు జర్మనీ క్రొత్త ఎత్తు

ఖార్కోవురంగం

లండను, మే 22:—

ఇజియం - బార్వెంకోవో ప్రదేశములోని ఇజియమునుండి జర్మనుసేనలు బయలుదేరి ఖార్కోవురంగంలో ఖార్కోవు పట్టణమునకు దక్షిణమున రషియనుల అధీనమైన ప్రదేశముపై దాడిచెయలి ఆ ప్రదేశములో కొంతభాగమును ఆక్రమించుకొనినట్లు లండనులోని ప్రభుత్వాధికారులకు తెలిసినది ఈ జర్మను ఆక్రమణము శాశ్వతముగా నుండునని గాని, రషియనులు మరల దానిని లాగికొనజాలరని కాని ఈ జర్మను ఆక్రమణ ఫలితంగా ఖార్కోవురంగంలో రషియనుల కుపద్రవ మేర్పడినదని గాని చెప్పుటకు వీలు లేదు. ఖార్కోవు పట్టణమునకు ఈశాన్యమునున్న ఇజియం - బార్వెంకోవో ప్రదేశమునుండి బయలుదేరి, ముఖ్యముగా ఖార్కోవు పట్టణమునకు దక్షిణమున క్రాస్నోగ్రాడ్ పట్టుప్రక్కల ఎక్కువగా విజృంభించుచున్న రషియనుసేనలను పూర్తిగా చుట్టివేయవలెనని అసలు జర్మనుల సంకల్పము. ప్రస్తుతము రషియనుసేనలున్న ఈ ప్రదేశములో కొంతభాగము జర్మనులు పట్టుకొనగల్గిరి.

ఇజియం - బార్వెంకోవో ప్రదేశములో జర్మను దాడులను తాము మరలించుచున్నట్లు రషియను ప్రకటన తెలుపుచున్నది.

ఖార్కోవురంగము పొడుగునా పోరాటము

ఖార్కోవు రంగముయొక్క ఉత్తర అగ్రమున వాల్చాన్స్కినుండి దక్షిణ అగ్రమగు క్రాస్నోగ్రాడ్ వరకు నిరంతరముగా యుద్ధము జరుగుచున్నది. గాని ఫలిత మేరీతిగా నుండునో ఇప్పుడప్పుడే ఊహించి చెప్పుట కష్టసాధ్యము.

ఖార్కోవు పట్టణముఎదుట యుద్ధము

"ఖార్కోవు పట్టణమున కతిసమీపమున ఎదుటనున్న పొలములలో తీవ్రమగు యుద్ధము జరుగుచున్నది. జర్మను ఆక్రమణము నందున్న ఖార్కోవు పట్టణమును విడిపించు పట్టుదలతో గొప్ప రషియనుసేనలు ఇచ్చటి యుద్ధములో పాల్గొనుచున్నవి." అని రషియన్ రేడియో తెలియబరచెను. రషియనులు ఖార్కోవు రంగంలో పట్టుకొనిన భాగములలో స్థిరపడి ఖార్కోవు పట్టణమునుమీద విజృంభించుచున్నట్లు రషియను ప్రకటనలో గలదు. ఒకచోట జర్మనులు పలిపిన తిరుగుదాడిని అణచివైచి పారిపోవుచున్న జర్మనులను వెంటాడి ఒకగ్రామమును రషియను సైనికదళము వశపరచుకొనెను. జర్మనులు 800 మంది మరణించిరి.

అపూర్వమగు టాంకుయుద్ధము

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతము: "బియల్గరాడు వాల్చాన్స్కలనుండి క్రాస్నోగ్రాడ్ వరకు ఖార్కోవురంగము పొడుగునను యుద్ధము సాగుచున్నది. ఖార్కోవు పట్టణద్వారములను ఖార్కోవుపోవు రైలుమార్గములను రషియనులు వశపరచుకొనుచున్నారు.

ఒకచోట ఉభయపక్షములు విశేషముగా టాంకులను దెచ్చి ఘోరముగా పోరుసాగించుచున్నారు. ఫలితమింకను తేలలేదు. ఒకచోట జర్మనులకు తగినన్ని టాంకులు లేక రషియను టాంకులను ఎదుర్కొనుటకు క్రొత్తపద్ధతులను అవలంబించుచున్నారు. ఖార్కోవు రంగములో ఇంతవరకు 600 జర్మను టాంకులు నాశనమైనవి. బుధవారం 42 టాంకులను జర్మనులు కోల్పోయిరి. రషియనులు టాంకులను విచ్చలవిడిగా యుద్ధములో పాల్గొనుటకై పంపుచున్నట్లు జర్మనులు చెప్పుచున్నారు.

జర్మను టాంకుల క్రొత్త ఎత్తుగడలు

టాంకు యుద్ధము లెచ్చుమెచ్చట జరుగుచున్నవో ఆసంగతిని ఉభయపక్షములలో ఎవ్వరును బయటపెట్టుటలేదు.

కొన్నిచోట్ల జర్మనుటాంకులు ప్రాతపద్ధతులనే అవలంబించుచున్నవి. అనగా జర్మను టాంకులు మొత్తములుగా కూడిరషియను టాంకులను ఎదిరించుచున్నవి. కొన్నిచోట్ల జర్మను టాంకుదళములు క్రొత్త పద్ధతులననుసరించుచున్నవి. ఈ క్రొత్త పద్ధతియేమనగా:— ఒక దళములోనున్న టాంకులను మూడుభాగములుగా విభజించి మధ్యభాగములుగా విభజించి మధ్యభాగమును మొదటముందుకు పంపుచున్నారు తర్వాతపార్శ్వభాగములో నున్న అనేకటాంకులు రషియను టాంకు దళముల కాల్బలదళములయొక్క పార్శ్వభాగములనుఅప్పటికప్పుడు శత్రుదాడి నెదుర్కొనుటకుగాను వెంటనే బలపరుచు ఉపాయమును కనుగొనిరి.

రషియాలో జర్మనుల పేషవి కాలపు విజృంభణమునకు కేంద్రస్థానమగు ఖార్కోవురంగంలో రషియనులు పైచేయిగానుండుట చాల గొప్పవిశేషము.

టాంకుయుద్ధములో జర్మనులనిపోయిన సూచనలు కనుపించుచున్నవి. రషియనుటాంకులు మాత్రము చెక్కుచెదరని పట్టుదలతో పోరుచున్నవి. జర్మను టాంకు దళములు మొదటమూపిన ఉత్సాహముతో ఇప్పుడు యుద్ధముచేయుటలేదు.

23 వ జర్మనుటాంకుడివిజనున కమితమగు నష్టము

ఇంతవరకు ప్రపంచములో ఎచ్చటనను ఇంత గొప్ప టాంకుయుద్ధము జరుగలేదు

వాల్‌టెయినీబర్గుగారి నాయకత్వమున పోరుచున్న ప్రఖ్యాతమగు 23 వ జర్మను టాంకు డివిజనుకు అమితమగు నష్టము కలిగినది.

21 వ జర్మనుటాంకుడివిజను సర్వనాశమైనది.

అన్నాలిస్టు వ్యాఖ్యానము

రషియానుండి వచ్చిన వార్తలను గురించి అన్నాలిస్టు ఇట్లువ్యాఖ్యానము చేయుచున్నాడు:—

ఖార్కోవు రంగంలో రషియనులదాడి కొనసాగుచున్నదన్నమాట తప్ప రషియను ప్రకటనలో వివరము లేవియు కనబడుట లేదు. రషియనులు పురోగమనము సాగించుచున్నారని అర్థము చేసికొనవలసియున్నది.

ఖార్కోవురంగ యుద్ధమునుగురించి జర్మను ప్రకటనలును జర్మనువార్తలును తెలుపుచున్న వృత్తాంతము ఏమాత్రము నమ్మదగినదిగా లేదు. కర్చ్ విజయముతో ఖార్కోవుయుద్ధమును పోల్చుటకు వీలులేదనియు, ఖార్కోవురంగంలో ప్రతిచోటను రషియనులు పారిపోవుచున్నారనియు వార్తలలోకలదు.

కెర్చ్ యుద్ధరంగముయొక్క పొడుగు 15 మైళ్లు మాత్రమే. కాని ఖార్కోవు యుద్ధరంగముయొక్క పొడుగు నూరుమైళ్లు. ఖార్కోవురంగ యుద్ధఫలితము ఇంకను తేలలేదు. ఇంతవరకు రషియనులదే పైచేయిగా నున్నది. రషియనులు వెట్టుకొని ముందుకు పోగలుగుచున్నారు. ఇజియందగ్గరనుండి జర్మనులు ప్రారంభించిన దాడినిగురించి జర్మనులు ఏమియు చెప్పలేదు.

ముఖ్యమగురక్షణస్థలములను జర్మనులు కోల్పోవుట

ఖార్కోవురంగంలో జర్మనులు తమ కవసరమగు స్థలములనేకమును వదలిపెట్టి రషియనుల ధాటి కాగలేక వెనుకకు పోవుచున్నారని రషియనురేడియో ప్రకటించెను.

కెర్చ్ రంగం

మాస్కో, మే 22:—

కెర్చ్ ద్వీపకల్పముయొక్క తూర్పుభాగమున యుద్ధము కొనసాగుచున్న దనుమాట తప్ప రషియన్ ప్రకటనలో తత్సంబంధములగు విశేషము లేమియు లేవు.

కెర్చ్ నుండి శత్రువు కాకసుకు వచ్చునా?

లండను, మే 22:—

కెర్చ్ ద్వీపకల్పమునుండి శత్రువు కాకసులో అడుగుపెట్టునా అను విషయమును చర్చించుచు అన్నాలిస్టు ఇట్లు వ్రాసెను:— "కాకసులో అడుగుపెట్టుటకు, కెర్చ్‌నుండి వచ్చుటకన్న రాస్టావునుండివచ్చుట ఎక్కువ తేలిక. అందువల్ల కాకసను పడమటిద్వారమగు రాస్టావునుండి తూర్పునున్న అస్ట్రిఖాన్ వరకును జర్మనులు ముందుకు త్రోసుకొనిపోవుటకు యత్నించవచ్చును. అస్ట్రిఖాను పట్టుకొనినచో బాకూలోని పెట్రోలు గనులను వశపరచుకొనుట కష్టసాధ్యము కాదు.

రషియాకు సప్లయిలు చేరకుండ జర్మనుప్రయత్నము

అదిగాక రాస్టావునుండి అస్ట్రిఖానువరకు ఆక్రమించినచో, కాకసునకును, అచ్చటి కుత్తరమునున్న రషియా భాగమునకును సంబంధములేకుండ పోవును. పర్షియానుండి వచ్చుచున్న బ్రిటిషు, అమెరికను సప్లయిలు కాకసుదాటి రషియనుల చేతిలో పడజాలవు

ఉత్తరమున ఆర్కటిక్ సముద్రము మీదుగా మూర్మాన్స్కద్వారా లెనిన్గ్రాడుకు బ్రిటిషు అమెరికను సప్లయిలు వచ్చుచున్నవి. ఆసప్లయి మార్గమునుకూడా జర్మనీ ఈవిధముగానే అరికట్టవచ్చును.

ఉత్తరమునను దక్షిణమునను గల ఈ 2 సప్లయిమార్గములను ఛేధించుచో రషియాకు బయటినుండి సప్లయిలు వచ్చుట దుర్ఘటమగును.

లెనిన్గ్రాడురంగం

లెనిన్గ్రాడు రంగంలో ఇల్మెన్ సరస్సుకు ఎనిమిదిమైళ్ల ఆగ్నేయమున రషియనులు గొప్పసంరంభముతో ముందుకు రాగలిగిరనియు జర్మను ప్రధానసేనలను ఒకచోట చేదించిరనియు జర్మనురేడియో తెలిపెను. ఈ సంరంభము బుధవారంనాడు ప్రారంభమయ్యెనట. రషియనులు చాలా ఫిరంగులను విమానములను టాంకులను ఇచ్చటి యుద్ధములో ఉపయోగించిరట. రషియనులను సురల జర్మనులు తరిమివేయుచున్నట్లు జర్మనురేడియోవృత్తాంతములో కలదు.

లెనిన్‌గ్రాడు రంగంలో చెలికిల్యాకి వరకు జర్మను విమానములు తిరిగిపోవుచున్నవి. రషియనులు జర్మనుసేలను నాశనముచేయుటయే ప్రధానముగా భావించుచున్నారు, గాని జర్మను ఆక్రమణములో నున్న ప్రదేశములను వెంటనే తిరిగి లాగికొనుటకై తొందరపడుటలేదు.

కరేలియా రంగం

రషియా ఉత్తరఆగ్రమునవున్న కరేలియారంగములో ఒక ఫిన్లాండు సైనికపటాలమును రషియనులు చుట్టివేసి అనేక చీలికలుగా చీల్చి వేటాడిరి. రషియనుసేన పెద్ద రోడుమీదుగావచ్చి మరొకచోట జర్మనుసేనలనెదుర్కొనివిజయమందెను. ఈ పెద్దరోడు క్రమముగా రషియనుల వశమగుచున్నది.

కరేలియాలో ఫిన్లాండు సైనికపటాలముతో యుద్ధము జరిగినచోటు యోభాటా అని తెలియుచున్నది.

ఈరంగములో వాతావరణపరిస్థితులనుకూలముగా లేవు. మంచుతో కప్పబడికొండలమీదుగా రషియనుసైనికులు తమ యుద్ధసామగ్రిని భుజములపై నిడుకొని అచ్చటచ్చట బురదనేల లున్నను సరకుసాగక పురోగమనము సాగించుచున్నారు.

అన్నాలిస్టు అనుమానము

"కరేలియా లెనిన్గ్రాడురంగములలో రషియనులు గొప్ప పురోగమనమును సాగింపగలుగుచున్నారని చెప్పుచున్నది జర్మనుగాని, రషియనులుకాదు. కనుక ఈవార్తలను నమ్మరాదు. అబద్ధములాడని రషియనులకు ఈఆబద్ధము లంటగట్టుటే జర్మనీ ఉద్దేశ్యము" అని అన్నాలిస్టు హెచ్చరించుచున్నాడు.

జాతీయయుద్ధరంగ ప్రారంభోత్సవం

మద్రాసుగవర్నరు నేటిసాయంత్రం జరుపుట

శత్రువు నెదుర్కొనుటే మనలక్ష్యము

చెన్నపురి, మే 23:—

మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు నేటిసాయంత్రం ఐలండుగ్రౌండ్సులో మద్రాసురాష్ట్రీయ యుద్ధరంగ ప్రారంభోత్సవమును జరిపిరి

మద్రాసు గవర్నరు ప్రసంగము

మద్రాసులో జాతీయయుద్ధరంగమును ప్రారంభించుచు ఇటులనెప్పిరి:—

రాజప్రతినిధి దెలిపినటులు ఇది యావద్భారతసమస్య. సహృదయుల కందర కిందు స్థానమున్నది. భారతభూమి సరిహద్దులకు వచ్చియున్న నాజీ, జపాను ఉపద్రవముల నెదుర్కొని తుదముట్ట నెదుర్చుటకు ఈ ఆపత్సమయములో కట్టుగ పనిచేయువారందరికి ఇందుస్థానము గలదు.

జాతిమత భేదములకు తావులేదు

భారతదేశమందలి ఏరాజకీయపక్షముతోగాని తలపడుట కిది ఏర్పరుపబడలేదు. హిందువుడు, బ్రిటిషువాడు, బ్రాహ్మణుడు, అబ్రాహ్మణుడు హిందువు, ముస్లిం అను జాతిమతకుల భేదముల బాటింపక శత్రువును సమ్ముమునుండియే వెలుపలకు గొట్టుటకు ఎట్టి పార్టీకి చెందియున్నట్టియు దేశభక్తుల సహాయమును అపేక్షించుచున్నాను.

నేడు నాతోసహా పనిచేయుటకు తమిళ ఆంధ్ర పశ్చిమకోస్తా ప్రజాప్రతినిధులు ఇచ్చటనున్నారు. ఇంతవరకు రాజకీయ రంగమున వీరు కలసియుండలేదు. విజయకాంక్షతో వీరందరు తమ దేశమందలి ప్రేమతో ఇప్పుడు కలసివచ్చినారు.

జాతీయరంగ ఉద్దేశ్యములు

శత్రువు నెదుర్కొనుటకు ప్రజల సంసిద్ధుల జేయుటయు, అందులకు విముఖుల తొలగించుటకు పంచమదళ చర్యలను అణచివేయుటకు మనరంగ ఉద్దేశ్యము మాటలలోగాని, వ్రాతలలోగాని నీలివార్తల వ్యాపింపజేయుటను అరికట్టెదము. ప్రజలో ధైర్య సాహసములను ఓర్పును పెంపొందించి శత్రు అంతమును చూడవలెను.

బయటనుంచి వచ్చి శత్రువు, దేశమందు అంతఃకలహములు రాకుండగను చర్యగైకొనవలెను. దేశప్రజలను శత్రువు నెదుర్కొనుటకు నిరుత్సాహపరచు ప్రయత్నములను త్రుంక్కివేయుటయే గాక విజయకాంక్షను ప్రజలలో సర్వవిధముల ద్విగుణీకృత మొనర్పవలెను. నిరంకుశ ప్రభుత్వములను అక్షరాజ్యముల ఓటమికి ప్రతి దేశభక్తుని విధి అని తెలుపవలెను. ఇటుల తలచువారందరు మన మిత్రులుగను, సహచరులుగను ఎంచవలెను.

మనసార పనిచేయువారే గావలెను

జాతీయ యుద్ధరంగము ముఖ్యముగ అధికారుల ప్రోత్సాహము అంతయునున్నను, చాలావరకు ఇది అనధికారులకు సంబంధించినదియే దమస్వార్థమును రాజకీయ సంబంధములను ముందునకు లేక దేశశ్రేయమునుగౌరవమును మదిదలంచి మనసారతమకాలమునంతను దీనికి వినియోగించువారికే ఇందు తావున్నది. యుద్ధరంగమునుగూర్చి సరియైనవార్తల ప్రచారముచేసి, దేశీయులకు దెలుపుటకు వేలకువేల స్త్రీపురుషుల సహాయము అర్థింపబడుచున్నది. మిలిటరీకిగాని, నౌకాదళమునకుగాని విమానదళమునకు గాని, పౌరరక్షణదళమునకుగాని వారు ప్రోత్సహింతురు. సైనికులుగాని, ప్రభుత్వోద్యోగులుగాని, వర్తకులుగాని, వృత్తిపరులుగాని, విద్యార్థులుగాని, కార్మికులుగాని, యెవ్వరుగాని ఈ జాతీయ యుద్ధరంగము వెలుపలనుండవలసిన అవసరము గాని, పని గాని లేదు. ప్రజలలో ఐకమత్యము, యుద్ధాసక్తి, కలిగించవలెను. అంతఃకలహముల అణచుకొని, మన కందరకు ప్రియతమము, హృదయంగమము అగు సర్వస్వమును రక్షించుకొనుటన, జపాను, జర్మను, ఇటాలీయన్లను మన యావచ్ఛక్తిని వినియోగించవలెను. అందులకే నేనీరాష్ట్రమున ఈ రంగమునకు ముందు నిలబడినను అందులకే భారతదేశమునకు విజయమును సాధించుడు అని క్రోతలకు దెలుపుచున్నాను.

బ్రాడ్‌కాస్టు విశేషాలు

నాలుగు గంటలకు కుస్తీ మొదలగు ప్రదర్శనాలతో జాతీయ యుద్ధరంగ ప్రారంభోత్సవము ప్రారంభమగును. వారి ఉపన్యాసము ఆల్-ఇండియా రేడియో 211, 41.27 మీటర్లపై ప్రసారము చేయబడుచున్నది.

జిల్లా అర్గనైజర్ల సభ

మే 22:—

ఫోర్టు సెంటు జార్జిలో నిన్న ఉదయమునకీడియనలో లీడర్ల సమావేశం జరిగెను. తొలుమద్రాసురాష్ట్రానికి జాతీయ యుద్ధరంగానికి నాయకుడుగ గవర్నరు ఆ సభలో ప్రకటించారు.

(6 వ పేజి చూడుడు)

"చైనాకు జపానుపై ఉపద్రవము స్పష్టంగా యేర్పడ్డది"

—చంకింగు నేషనలు హెరాల్డు

చైనాలో జపాను ఉద్దేశించిన కార్యవిధానము

ఫూచోవద్ద జపానుసేనలకు నిరోధము

యూనానులో చైనాసేనల పురోగమనము

చంకింగు, మే 23:—

"జపానువలన చైనాకు నిజముగా ఉపద్రవ మేర్పడినది" అని చంకింగు నేషనలు హెరాల్డు అనే అధికార ప్రావక పత్రిక శుక్రవారము నాడు వ్రాసినది.

చైనాలో జపాను ఉద్దేశించిన కార్యవిధానమునుగురించి సిఎమ్ఎపోయిట్లు వ్రాసెను:—

"జపాను మూడు ఉద్దేశములతో పనిచేయుచున్నది.

(1) బ్రిటను అమెరికాలు పడ్డ నష్టముల నుండి తిరిగి కోల్కొనకముందే చైనాను అణచివేయుట.

(2) చైనాలో జపాను గెల్చిన ప్రాంతములను గట్టిచేసుకొని, చైనాను మిత్రమండలివారు ఆశ్రయంగా చేసుకొని యెదురుదాడి యుద్ధతిని జరుపకుండ ఆదిలోనే అట్టి ప్రయత్నమును త్రుంచివేయుట.

(3) రష్యావై దండయాత్ర చేయు కాల మాసన్నమైనపుడు వెనుకనున్న జపాను సేనలకు అపాయము కలుగకుండ రక్షించుట

జపానుసేనలకు నిరోధము

చంకింగు, మే 23:—

శుక్రవారంరాత్రి చైనాప్రభుత్వ ప్రకటనలో యిట్లు తెలుపబడినది:—

చైనాసేనలు జపానుసేనలను కిడ్నేపువుత్తరమునాను, ప్రాసుత్తరమునాను ముందుకు పోకుండా నిరోధించుచున్నది. పైగా ముందుకుపోయిన జపానుదళము యీవూకు తూర్పుగా 15 మైళ్ళ దూరమున టంకాంగుకు ప్రాసుత్తరముగా చైనాసేనలతో తలపడుచున్నది. ఈ యుద్ధరంగమున జపానీయులు వేయిమంది చనిపోయిరి.

మరియొక జపానుదళము గురువారము ఉదయము యీ వూకు ఉత్తరముగానున్న పుకియాంగును పట్టుకొని దక్షిణముగా పోయి యీవూ వద్దనున్న చైనాసైన్యములపై దాడి పోవలెనని ప్రయత్నించెను.

చైనీయసేనల దక్షిణ సిన్యాంగుపై దాడి చేసి జపానుసేనలు పడమరగా పిన్నాను రైల్వే వైపు వెనుకకు పోగా అక్కట్టణమును పట్టుకొనిరి. మరియొక చైనీయదళము సిన్యాంగుకు వాయవ్యంగా జపాను ఆక్రమిత ప్రాంతంపై దాడితీసెను.

షాన్ స్టేట్సుకు ప్రాగ్దక్షిణంగా, కింగుటుంగుకు తూర్పుగా గాని, ఆగ్నేయంగా గాని పరిస్థితిలో యేమిన్నీ మార్పులేదని ఆ ప్రకటనలో గలదు.

లుంగ్‌చాంగ్‌కై చైనావారు పట్టుకొనుట

గురువారంరాత్రి చంకింగునుండి చైనా రేడియోలో యీ క్రిందిరీతిగా ప్రకటింపబడెను:—

యూనాను పరగణాలోని కియూచెంగు ప్రాంతములోని లుంగ్‌చాంగ్‌కై అనే పట్టణమును చైనావారు తిరిగి పట్టుకొనిరి.

బర్మా-యూనాను సరిహద్దువద్ద పరిస్థితులు స్థిమితంగా స్థిరరూపంలోనికి వచ్చినదని చైనా సైనికాధికారి చెప్పెను.

ఫోచెంగువద్ద జపానుసేనలు నిరోధింపబడినవి

షాన్సీ పరగణాలోని దక్షిణ ప్రాంతంలో ఫేనునదితీరమువెంట నున్న ఫోచెంగు, లీచాంగు, పించాంగు వద్దనుండి జపానుసేనలు ముందుకుపోకుండా చైనాసేనలు నిరోధించుచున్నవి.— అని చంకింగునుండి వార్త వచ్చినది. ఈ యుద్ధరంగ మంతటను తీవ్రంగా పోరాటం జరుగుచున్నది. ఇచట 4 టాంకులతోను 7 ఫిరంగులతోను 1,000 మంది జపాను సైనికులు పోరాడుచున్నారు.

జపాను సైనికులకు చెకియాంగు ప్రాంతంలో విమానాలతోడ్పాటు బాగా ఉన్నది. రైలుమార్గము వెన్వెంటగా సాగుచున్నారు. చెకియాంగు తూర్పు ప్రాంతంలో చూకీకి, షెన్నీనుకు తూర్పుగా జపానువారు కొలదిగా ముందుకు సాగిరి. రైలుమార్గము వెంట పోవుచున్న జపానుసేన చెంగ్నీ సమీపమునకు చేరింది. చుకీకి 18½ మైళ్ళ దూరంలో చెంగ్నీ కలదు. మరొక జపానుసేన ఆరైలు మార్గానికి పడమరగా, పూయాను అను ప్రాంతమునకు సాగినది.

గత మంగళవారం నాడు చెంగ్నీకి పడమరగా నున్న రాచబాటమీదుగా పోవుచున్న జపాను సేనతో తీవ్ర యుద్ధం జరిగింది. చైనాసేనకూడా చాలా నష్టమైనది. జపాను సైనికులు వేయిమందికిపైగానష్టమైరి.

చుకీ అనే పట్టణానికి, చెంగ్నీ అనే పట్టణానికి వచ్చునన్న చెంగ్లోవద్ద మరొక తీవ్ర పోరాటం జరిగింది. ఈ పోరాటంలో జపానువారు ముందంజవేసి చైనావారి స్థావరముల మీదికి సాగుచున్నారు.

ఫూకేనువద్ద జపానుసేనలు దిగలేదు

లండను, మే 22:—

ఫూకేనువద్ద జపానుసేనలు దిగినవనుమాట నిజముకాదు- అని ఫూచోనుండి చంకింగుకు వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది.

ఫూకేనవద్దకొలది గాజపాను సైనికులుదిగిరి గాని ఫూకేను పరగణామీదకు జపానువారు దండయాత్ర సాగించిరనుటకు వీలులేదు.

మాండలే-లాషియో మధ్య ఇంకను పోరాటం

చంకింగు, మే 22:—

మాండలేకును లాషియోకును మధ్యనున్న నాంకియోమీదకు శుక్రవారం రాత్రి ఒక చైనాపటాలము దాడివెడలెను. ఆచటనున్న జపాను పటాలము తాలూకు 4 సాయుధ మోటారులారీలను ధ్వంసంచేసెను.

ఫూచో రేవువద్ద పోరాటం

చైనాకోస్తావద్ద ఫూచో రేవుకు దిగువగా మీనునది ఉత్తరతీరమున జపానుసేనలు దిగుటకు యత్నించెను. కాని చైనావారిచే జపాను సైనికులు తరిమివేయబడిరి. చైనా ఫిరంగులు సముద్రతీరమునున్న జపాను యుద్ధనావలపై కాల్చబడెను. ఉభయులు ఫిరంగులు కాల్చిరి. జపాను విమానములు మాయాయిమీద బాంబులువేసెను. చువానుక్షీ దీవిమీద మీనునదివద్ద జపానుసేనలు దిగినప్పుడు వారిని చైనాసేనలు చెల్లాచెదరుగా కరిమివేసెను. జపాను సైనికులలో చాలామంది మరణించిరి. మిగిలినవారు తమ నావలవద్దకు పారిపోయిరి.

హోనాను పరగణాలో యుద్ధము

లండను, మే 22:—

చైనా ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

చింటాంగునది ఉత్తరతీరమువెంట ఒక జపానుసేన ముందుకు సాగుచున్నది. టుంగ్లాను ఆక్రమించినది. కింటేపైపుకు పోవుచున్నది. లాంచీని చేరవలెనని యత్నించుచున్నది. కిన్యాను చుట్టు ముట్టవలెనని యీ జపానుసేన పోవుచున్నది.

రైలుమార్గం వెంట ఒక జపానుసేన పోవు యివూపై దండెత్తుచున్నది. చియాకు తూర్పుగానున్న యీటెంగ్నే చేరవలెనని యత్నించుచున్నది.

హోనాను పరగణాదక్షిణ ప్రాంతంలోని లోఫానును చైనాసేనలు తిరిగి పట్టుకొనెను. అచటి జపానుసేనలు పశ్చిమంగా పారిపోవుచున్నది.

6 మాసాలలో జపానుపై అమెరికను విమానదాడి

బొంబాయి, మే 22:—

చైనాలోని అమెరికను వాలంటీరు దళమునకు నాయకుడైన బ్రిగేడియరు జనరలు క్లేగు చెన్నాట్టుగారిని కు న్మింగు వద్ద కలిసికొని మాట్లాడగా వారిట్లు చెప్పిరి. రాత్రోవు ఆరు మాసాలలో జపానుపై అమెరికను విమానాలు దండెత్తిరాగలవు. అమెరికావారు 2 వేలవిమానాలను దూరప్రాచ్యమునకు పంపగలిగితే చాలు. జపాను విమానదళమును నామరూపములు లేకుండాచేయవచ్చును. గత 6 మాసాలలోను జపానువారు ప్రయోగించుచుండిన రీతిగా విమానాలను ప్రయోగించుచుండిన యెడల ఇంకొక 6 మాసాలలో జపానువారికి విమానబలము క్షీణించగలదు.

చెకియాంగు వద్దనున్న విమానాశ్రయమునుండి మిత్రమండలి విమానాలు సులభంగా జపానుమీదకు దాడివెడలగలవు. అందువల్ల చెకియాంగును జపానువారు ఆక్రమించుకొనవలెనని యత్నించుచున్నారు. కాని, జపానుమీదకు పోవుటకై అందు బాటులోనున్న విమానాశ్రయముల నన్నింటిని జపానువారు ఆక్రమించి వశపరచుకోలేరు.

చైనాలో జపానువారు సాగించుచున్న రెండురంగముల యుద్ధము

లండను, మే 22:—

అనలిస్టు యిట్లు వ్రాయుచున్నాడు:—

చంకింగునుండి వచ్చినవార్తలను బట్టి చూడగా చైనాలో జపానువారు రెండు వైపులనుండి యుద్ధం సాగిస్తున్నారు. ఒక యుద్ధరంగమునకు, ఇంకొక యుద్ధరంగమునకు సంబంధం లేదు.

మొదటి యుద్ధరంగం బర్మారోడ్డుమీదుగానున్నది. ఇందో చైనా, సయాముకు సరిహద్దులలోనున్న చైనాలోని కెంగుకెంగుటంగుపద్దకూడా బర్మారోడ్డు పోరాటమునకు తోడ్పాటుగా కొంతపోరాటం సాగింపబడుచున్నది. బర్మారోడ్డునుంచి చంకింగుకు పోవుటకు మార్గం ఏర్పడివున్నది. కాని సాల్వీను నదీప్రాంతాలను మెకాంగు నది ప్రవహించే పర్వతములయందు దాటడం చాలాకష్టం. అంతేగాక యూనాను పరగణాలోని ఉత్తరప్రాంతంలో పెద్దపెద్ద పర్వత పంక్తులనుకూడా దాటవలెను.

ఇదిగాక చైనా తూర్పుభాగములో ఉన్న చెకియాంగు పరగణాలో నాన్‌చంగునైపు నుండికూడా జపానువారు దండయాత్ర సాగిస్తున్నారు. వారు పూచోరేవుకు దక్షిణంగా నావలమీద దాగినట్లు తెలియుచున్నది.

ఈ విధంగా జపానుకు చాలా చేరువలో నున్నట్టి చెకియాంగు పరగణాలో (చైనాకోస్తాలో) ఉన్న ప్రాంతము లన్నియు ఇంకను చైనావారివశమందే యున్నది. ఇచట నున్న విమానాశ్రయమునుండి జపానుమీదకు సులభంగా విమానదాడిని సాగించవచ్చును. ఇది చాలా అమూల్యమైన ప్రాంతం. ఇచట నున్న చైనావారి సైనికబలమును తొలగించి నిర్మూలించుటకు జపానువారు యత్నించుచున్నారు.

ఈ ప్రాంతంలోని చైనాసేనలను జపానువారు యిప్పటికే చాలావరకు ముట్టడించిరి. ఈ ప్రాంతంలోని యుద్ధమువల్ల చైనాలోని మిగిలిన ప్రాంతాలకుకలిగేమార్పు ఏమీలేదు. ఒకవైపున అనగా పడమటినుండి తూర్పుగా బర్మారోడ్డు మీదుగాను, ఇంకొకవైపున అనగా తూర్పువైపునుండి పడమరగాను చంకింగుమీదకు జపానుసేనలను నడిపించవలెననే యెడల, జపానువారు ఇచాంగు సమీపమునుండి దండయాత్రను సాగించవలెను. ఇదికూడా కష్టసాధ్యమైన ప్రాంతమే. ఇచటి యాంగ్సేనది ప్రవహించుచున్న లోయలలోయలనుండా సేనలుప్రయాణంచేయడం దుర్ఘటం. పోటాను శతఘ్నిశ్రేణియు లోయలనుండా పోజాలవు. ఈ పర్వతకనుమలు చాలా ఇరుకుగా నుండును.



జపాను క్రూయిజరు నాశనము

మరిరెండు శత్రువర్తకనావల ముంపు

మిత్రమండలి జలాంతర్గామి విజయములు

లండను, మే 22:—

ఒకజపానుక్రూయిజరును ముంచినసంగతి జెనరల్ మెకార్థరుగారి ప్రధానకార్యాలయ ప్రకటనలో తెలుపబడెను. అందులో ఇట్లు తెలిపి:—

న్యూగినీ:— మిత్రమండలి విమానములు తక్కువ యెత్తుమీద ఆకస్మాత్తుగా లేపైన దాడిజరిపినవి. నేలమీద 2 శత్రుబాంబర్లను, ఒక ఫైటరును నాశనముచేసి, రెండు బాంబర్లను దాడుచేసినవి. శత్రువు 8 ఫైటర్లను అడ్డుపంపెను. అందులో మూడు కూల్చబడినవి. మనకు నష్టమేమీ కలుగలేదు.

టిమారు:—ఇటీవల కోపాంగుపై మన విమానములు జరిపినదాడి గురించిన వివరములలో, మూడుశత్రువిమానములు నాశనమొనర్పబడినట్లును, మరిమూడు పాడయినట్లును తెలుపబడెను:—

నాకాదళచర్యలు:—కాశోరకం ఎనిమిదంగళముల ఫిరంగులుగల ఒక జపాను క్రూయిజరును, 9 వేలటన్నుల సరకునావను, 6 వేల టన్నుల సరుకునావను మనబలములు నాశనంచేసినట్లు తెలిసినది.

కాశోరకం క్రూయిజర్లు నాలుగున్నవి. రెండు 1926 లో, రెండు 1927 లో నిర్మింపబడినవి. అవి 7 వేలటన్నుల ప్రమాణంవి. 604 మంది నావికులు ఉంటారు. రెండువిమానములు, ఆరు ఎనిమిదంగళముల ఫిరంగులు ఉంటాయి.

ఈ కాశోరకం క్రూయిజరును మినహాయించి, జపానువారు గత 4½ మాసములలో న్యూగినీప్రాంతమునమాత్రము పొందిన నౌకానష్టములు ఆస్ట్రేలియన్ విలేఖరి ఒకడు ఇట్లు అంచనావేసినాడు: ఒక విమానవాహకనౌక నాశనమైనది. మరొకటి బహుశా నాశనమైనది. ఒక జలవిమానవాహకనౌక పాడైనది. 8 క్రూయిజర్లు, 6 డిస్ట్రాయర్లు, 14 ఫిరంగిబోట్లు, 32 ఇతరనావలు (21 రవాణానావలతో సహా) ముంచబడినవి, లేదా పాడుచేయబడినవి. (బి. ఓ. డబ్ల్యు.)

6 జపాను విమాన నాశనము

లండను, మే 22:—

ఆస్ట్రేలియాలో మిత్రమండలి ప్రధాన కార్యాలయమునుండి:—

లేలో మిత్రమండలివిమానములు రెండు జపానుబాంబర్లను నాలుగుఫైటర్లను, తమకు నష్టమేమి లేకుండా నాశనంచేసి వి,అని అధికార ప్రకటన తెలిపినది.

గురువారంనాడు లేపైన దాడిజరిపిన మిత్రమండలిబాంబర్లు దట్టమైన మేఘాలు, అమితవర్షముకుండా వెళ్లినవి. అందువల్లనే కాబోలు జపానుబాంబర్లన్నీ నేలమీదనే యుండినవి. మనవిమానాలు వెళ్లినప్పటికి శత్రువు పూర్తిగా ఏమరియుండెను. అడ్డువచ్చిన జపానువిమానాలలో మూడింటిని కూల్చినమీదట, మిత్రమండలి బాంబర్లు విమానాశ్రయమును ఇష్టమువచ్చినట్లు చిదరగొట్టినవి. రెండుజపానుబాంబర్లకు సూటిగా బాంబులుతగిలి నాశనమైనవి. గోతులు మాత్రమే మిగిలినవి. మిత్రమండలివిమానములు ఇంటివైపు తిరిగేలోపల ఆవిమానభూమి అంతా గోతులమయమై యుండెను.

ఒకపైలటు సాహసము

సిడ్ని, మే 22:—

మే 18 న పోర్టుమోర్స్బీపై జరిగిన దాడిలో 15 జపానుఫైటర్లరక్షణక్రింద వచ్చిన 32 జపానుబాంబర్లను వెనకనుండి మిత్రమండలిఫైటర్లు తరుముచుండగా ఎరుటినుండి ఒక మిత్రమండలిఫైలటు దెబ్బతీసెను. అతడు అమాంతం ఆబాంబర్లమీదికి దూకుచూ, వరసపెట్టి గుండ్లనుపేల్చెను. రెండు శత్రుబాంబర్ల ఇంజనులనుండి పొగ అమితంగా వెడలుచూ జట్టునుండి తప్పిపోయినవి. అవి పూర్తిగా నష్టమైయుండునని భావింపబడుచున్నది.

దక్షిణాఫ్రికాకు ఉపద్రవం పోయినది

ఫీల్డుమార్షలు స్మట్సు అభిప్రాయం

సైరోబీ, మే 22:—

దక్షిణాఫ్రికాకు తిరిగి వెళ్లుచూ దారిన ఇక్కడ ఆగిన ఫీల్డుమార్షలు స్మట్సును అడుగగా, మెడగాస్కరును బ్రిటిషువారు ఆక్రమించుటతో దక్షిణాఫ్రికాకు యెరుటిదాడి ఉపద్రవం పోయిందని చెప్పి, దక్షిణాఫ్రికా, మెడగాస్కరులమధ్య వ్యాపారసంబంధమును మళ్లీ ఏర్పరుచుటకు అనుకూలమని చెప్పెను.

నౌకానష్టములు ప్రమాదంగానేవున్నవి

యుద్ధం దీర్ఘకాలం జరుగగలదు

అమెరికా ప్రజలకు రూజ్వాల్టు ప్రబోధము

వాషింగ్టను, మే 22:—

ఇది చాలా దీర్ఘకాలం జరిగేయుద్ధంగా నున్నది. ఒకవారం అమితఆశాపూరితంగా, మరుసటివారం ఆశోపహతంగా ఉండవలసిన కారణములేదు. అని ఇవాళ పత్రికాప్రతినిధులసభలో అధ్యక్షు రూజ్వాల్టుచెప్పెను.

ఇటీవల యునైటెడుస్టేట్సులో ప్రజల ఆశాపూరితంగా పల్కుటనుగురించి వ్యాఖ్యానంచేయుమా, యునైటెడుస్టేట్సు ప్రజలతత్వము అతిశయోక్తివైపునకు మొగ్గుచుండును. యుద్ధకాలంలో ప్రజాభిప్రాయము యుద్ధసంఘటనల బట్టి పొంగుచూ, తగ్గుచూ ఉండును. కాని దుర్వార్తలను, శుభవార్తలను కూడ సమానంగా ప్రచురించడమే యునైటెడు స్టేట్సు ప్రభుత్వ విధానము, అని అధ్యక్షుడు చెప్పెను.

నౌకావిఘాతపరిస్థితి ప్రమాదకరంగా నున్నదని అతడు ఒప్పుకొనెను. "ఎంత దీర్ఘకాలమైనా పట్టవచ్చునుగాని, ఈయుద్ధంలో మనము గెలుస్తాము" అని అధ్యక్షు రూజ్వాల్టుచెప్పెను.

శత్రువు అట్లాంటిక్, పసిఫిక్ కోస్తాలపై బాంబులువేయుట సంభవిస్తే, సివిలియనులగురించి అమెరికను రెడ్‌క్రాసు, సివిలియను డిఫెన్సుకార్యాలయము ఫెడరల్ సెక్యూరిటీ ఏజెన్సీ జాగ్రత తీసుకొని సహాయము చేయునని అధ్యక్షుడు తెలిపెను. తన ఆంటి-ఇన్వేషన్ విధానానికి విరుద్ధమన్నకారణమున వేర్వేరు యుద్ధ ఫాక్టరీలు కార్మికుల జీతాలు హెచ్చిస్తా మనుటను అధ్యక్షుడు ఖండించెను.

అమెరికను యుద్ధనావ మునిగినదా?

మడగాస్కరులో ఇంకొక ఫ్రెంచి జలాంతర్గామి నష్టము

వాషింగ్టను, మే 22:—

యునైటెడు స్టేట్సుకు చెందిన పెద్ద యుద్ధనావను ముంచినట్లు ఇటాలియనులు చెప్పిన మాటపై నౌకా శాఖవారు వ్యాఖ్య చేయనిరాకరించిరి. రాయిటర్ వేసిన ప్రశ్నలకు మామూలుగా నౌకాదళంవారు చెప్పునట్లు "ఆవిషయంగురించి మేము చెప్పడానికి ఏమీ లేదు" అని జవాబు చెప్పిరి.

మెడగాస్కరులో మరొక ఫ్రెంచిజలాంతర్గామి నష్టము

విషీ, మే 22:—

మెడగాస్కరును బ్రిటిషువారు ఆక్రమించిన సందర్భమున మరొక ఫ్రెంచి జలాంతర్గామి కూడ ముంచబడెను. (దీంతో రెండు జలాంతర్గాములు నష్టమైనవి) అని విషీ వార్తాసంఘము తెలిపినది. ఈ జలాంతర్గామి డీగోస్వారెజులో ముంచబడలేదు. అది ఎక్కడ నష్టమైనదో తెలుపబడలేదు. ఆ జలాంతర్గామి పేరు "లాహిరోస" (1384 టన్నులు) దానినిగురించి మేరు నుండి వార్తలేదు. దానిలోని అధికార్లు నావికులు ఎక్కువమంది రక్షింపబడిరి. గాని 25 మంది కనిపించుటలేదు.

"ప్రిన్సుయాజెను" కీల్ చేరుట

లండను, మే 22:—

జర్మను యుద్ధనావ "ప్రిన్సుయాజెను" కీల్ చేరినదని ఇవాళ లండనులో తెలిసినది.

గ్లాస్టరు ప్రభువు

సిరియా, లెబనను పర్యటనం

బెరూటు, మే 23:—

సిరియా, లెబననులలో గ్లాస్టరు ప్రభువు గారు తనిఖీకార్యక్రమమును తీసికలేకుండ జరుపుచున్నారు. మంచు శిఖరములుగల పర్వతములమధ్య విమానాశ్రయమునందు బ్రిటిషు, ఆస్ట్రేలియను, స్వతంత్రఫ్రెంచి విమానబలములుకలిసి బారులుతీరగా ఆయన తనిఖీచేసెను. ఆసమయమునకు ప్రత్యేకంగా లండనునుండి విమానంలో వచ్చిన స్వతంత్ర ఫ్రెంచి విమానదళ సర్వసేనాని వాలిన్ గ్లాస్టరుప్రభువుగారికి అక్కడ స్వాగతమిచ్చెను. ఇతరచోట్ల జెనరల్ కాట్రూగారున్ను, ఉభయ దేశాలకుచెందిన పెద్దఉద్యోగులున్ను స్వాగత మిచ్చిరి.

ఆక్సిసుపై మెక్సికో యుద్ధప్రకటన

జర్మను జవాబు తృప్తికరంగా లేదు

ప్రభుత్వంలో భిన్నాభిప్రాయములు

లండను, మే 23:—

ఆక్సిసుపై యుద్ధమును ప్రకటించుటకు మెక్సికో మంత్రివర్గము నిర్ణయించినట్లు వార్తవచ్చినది.

మెక్సికోసిటీ, మే 22:—

మెక్సికను టాంకరును ముంచినందుకు మెక్సికోప్రభుత్వము ఆక్సిసువారికి పంపిన అధికేషణలేఖకు జర్మనుజవాబు తృప్తికరంగాలేదు. కాబట్టి తక్షణమే యుద్ధం ప్రకటించవలెనని మంత్రివర్గంలో కొందరి గట్టి అభిప్రాయము. మాజీ ప్రెసిడెంటు కార్డెనాస్‌ను జరూరుగా మెక్సికోనగరమునకు పిలిపించినారు. అవసరమైన చర్య తీసుకొనుటకు సైన్యము సిద్ధముగానున్నదని ప్రధానాధికారి తెలిపినాడు.

కాని, మంత్రివర్గంలో యుద్ధంప్రకటించక, జరూరుపరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించి, ఆక్సిసువారి ఆస్తులను పూర్తిగానో, కొద్దిగానో లాక్కొనవలెనని గట్టిగా వాదించే బృందము ఉన్నది.

మెక్సికోనగరం గలభాగాలున్నది. కాని ప్రభుత్వనిర్ణయం ఏమీ ఇంకా బయటపడలేదు. పార్లమెంటును ప్రెసిడెంటు కమాచో నేడు సమావేశపరచినను, ఇక మూడుదినాల వరకు ఏమీ నిర్ణయంజరగదని అనుకొంటున్నారు. అధికారప్రకటన వెలువడువరకు మెక్సికోనిర్ణయం ఎట్లుండు నని ఊహించుకొనవలసియే యుండును. అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

మంత్రివర్గ సమావేశము

న్యూయార్కు, మే 22:—

ఇక్కడికి మెక్సికోసిటీనుండి వచ్చుచున్న వార్తలనుబట్టి మెక్సికో ఆక్సిసుపైన యుద్ధం ప్రకటించునని గట్టిసూచనలు కనిపించుచున్నవి. మెక్సికను టాంకరు ముంపు గురించి మెక్సికోపంపిన అంత్యసందేశానికి జర్మను జవాబు చేరినవెంటనే, ప్రధాని జెనరల్ అవిలాకమాచో నేడు ప్రత్యేకమంత్రివర్గ సమావేశమును జరుపుచున్నారు. జర్మను జవాబు "పూర్తిగా సంతృప్తికరంకాదు", అని అంటున్నారు.

మరికొన్ని మెక్సికనునావల ముంపు

మరి రెండు మెక్సికను నావలు ముంచబడినవి, ఒకటి క్యూబా, యునైటెడు స్టేట్సు కోస్తాలమధ్య, మరొకటి బ్రెజీలుప్రాంతమున ముంచబడినవని వదంతులు వ్యాపించినవి విదేశాంగ కార్యాలయంవారు ఏమిచెప్పమని అన్నారు.

మరొక మెక్సికను టాంకరు ముంపు

న్యూయార్కు, మే 22:—

జలాంతర్గామి దెబ్బకు మెక్సికను టాంకరు "ఫాజా ఓరో" నష్టమైనది, 10 మంది కూడ చనిపోయిరి. అని మెక్సికను కౌన్సిలు సీనరు సాల్వడారు అగ్యాయో ప్రకటించినాడు. ఆ టాంకరుపైన గత బుధవారంరాత్రి క్యూబాప్రాంతమున దెబ్బ తీయబడెనని అతడు చెప్పెను. మెక్సికను, యునైటెడు ప్రభుత్వములతో సంప్రదించినమీద ట అతడు సమాచారమును ప్రకటించెను. ఇదా ఆక్సిసువారి జవాబు? మొదట మెక్సికను నావ ముంపుకు అధికేషణ అందజేయబడిన తర్వాత ఫాజాఓరో టార్పెడో చేయబడినది. ఆసమయమునకు ఆ జలాంతర్గామి కాచియున్నట్లున్నది. అని అతడనెను.

అమెరికనుసరుకు నావముంపు

యునైటెడు స్టేట్సుకు చెందినమధ్యరకం సైజు సరుకు నావ ఒకటి మెక్సికో జలసంధిలో టార్పెడో చేయబడెను. మిగిలినవారు సెలకు చేర్చబడిరి. అని నౌకా శాఖవారు ప్రకటించిరి.

యుద్ధప్రకటన తయారైనది

మెక్సికోసిటీ, మే 23:—

మెక్సికో యుద్ధప్రకటన గురువారంరాత్రి తయారయినది. సంతకం మాత్రమే జరుగవలసియున్నదని బాగా తెలిసినవారివద్దనుండి కనుగొన్నాను, అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు:—

ప్రభుత్వస్థితిని తలక్రిందు చేయగల ఏకైక వ్యక్తి మాజీఅధ్యక్షుడు కార్డెనాస్. లోయర్ కాలిఫోర్నియాలో రక్షణోద్యోగమునుండి అతనిని రప్పించినారు. అతడు ప్రెసిడెంటు కమాచో ఎట్లా చెప్పితే అట్లా నడుస్తానని చెప్పి, తక్షణమే యుద్ధం ప్రకటింపగోరెను.

కార్మిక సంఘములలో వామపక్షంవారు యుద్ధానికి అనుకూలంగా నున్నారు. దక్షిణపక్షంవారి వైఖరి స్పష్టంగాలేదు. కాని, యుద్ధం ప్రకటించినా, ప్రకటించకపోయినా ఆక్సిసు ఆస్తిని స్వాధీనపరచుకొంటారని రాజకీయబృందములు అనుకొంటున్నారు.

ఆక్సిసు జాతీయుల బహిష్కారము

మెక్సికోసిటీ, మే 23:—

మెక్సికోలో ఆక్సిసుజాతీయులు బహిష్కరింపబడుచున్నారు. "జర్మనులు, ఇటాలియనులు, జపానువారు దయచేసి లోపలికి రాకూడదు. వారికి ఫలాహారములు పానీయములు ఇవ్వబడవు." అని పానశాలలు, ఫలాహారస్థలముల వెలుపల నోటీసులు కనబడుచున్నవి. రెండోటాంకరును టార్పెడోచేసిన వార్త వచ్చిన తర్వాత దేశము అట్టుడికిపోతున్నది. తొమ్మిదిదినాలక్రిందట ఒక విదేశ రేవునుండి టాంపికోపు బయలు దేరిన మూడవ టాంకరు చేరవలసిన సమయం మించినది. దానివార్త తెలియలేదు.

బర్మాసైన్య ఉపసంహరణ

గొప్ప మిలిటరీ ఘనకార్యము

లండను, మే 22:—

బర్మాలో మనసైన్య ఉపసంహరణ ఈ యుద్ధంలో జరిగిన అద్భుత కార్యాలలో గొప్పదిగ పరిగణింప బడగలదు, అని బర్మా నుండి ఇటీవలనే తిరిగివచ్చిన ఒక పెద్ద అధికారి ఇవాళ లండనులో సభయందుపన్యసించుచూ చెప్పెను.

ఇతర అనేక ఉపసంహరణకంటె అది ఎక్కువలాభమును సాధించినది. జపానువారికి గరిష్టమైన అపకారము గలిగించినది. ఇండియా రక్షణదృష్టితో అమూల్యమైన వ్యవధిని సంపాదించినది. ఆ కాలనష్టమును శత్రువు సమీప భవిష్యత్తులో భర్తీచేయుట అమితకష్టము అని అతడుచెప్పెను.

ఈ అధికారికి జపానువారిసంగతి బాగా తెలుసును. జపానుసైనికుడు మానవాతీతుడనే భావమును అతడు అపహాస్యమొనర్చెను. జపానుసైనికుడు మానవాతీతుడు కాడు. జపానుసైనికుడు బాగాశిక్షణపొందినవాడు. చాలామంది బాగా యుద్ధానుభవంగలవారు. జపానుయోధుడు చాలా దిట్టమైనవాడు. మంచినాయకత్వముకూడ ఉన్నది. కాని, సమాన సందర్భములలో, బ్రిటిషు, భారతీయ సైనికులను జపానువారు ఎక్కువనిచెప్పడం అసందర్భము. జపానువారిని మేము ఇంచుమించు సమానస్థితిలో ఎదుర్కొన్నప్పుడల్లా, మేము వారిని ఓడించితిమి. కాని బర్మాలో ఎల్లప్పుడును జపానువారికి ఎక్కువ సంఖ్యానుకూలము, ఆకాశంలో అపరిమితమైన అనుకూలము ఉండినవడ వీటికల్ల జపానువారు జయములను పొందగలిగినారు. మొదట బర్మాలో యుద్ధంలో వినియోగించిన సేనలకు తగినంత పరికరము లుండినవి. కాని అందులో ఎక్కువ నష్టమైనది. లారీలు వదలిపెట్టవలసినప్పుడల్లా, అవి శత్రువుకు ఉపయోగం లేకుండునట్లు వాటిని పూర్తిగా ధ్వంసంచేసినాము. బర్మా యుద్ధమునందంతటా కాల్బలము ముఖ్యప్రాపుగా నుండెను అని అతడు చెప్పెను.

జర్మను న్యాయాధికారుల అరెస్టు

కఠినశిక్షలు విధించనందుకు

మాస్కో, మే 22:—

నాజీపక్షప్రతికూలురకు యుద్ధప్రతికూలురకు కఠినశిక్షలు విధించని న్యాయాధికారులను తాను దండింతు నని హిట్లరు తన ఉపన్యాసములో చెప్పియుండెను. ఆ ప్రకారమే ఇప్పుడు చేయుచున్నాడు. జర్మనీలో కలోనువోనోవరు ఫ్రాంకుఫర్టు మొదలగు పట్టణములలో జర్మను రహస్య పోలీసుదళము చాలామంది న్యాయాధికారులను అరెస్టు చేసినట్లు రషియనుప్రకటన తెలుపుచున్నది.

యుద్ధస్థితివల్ల సాంఘిక సమస్యకు కలిగిన నూతన స్వరూపం

పరిష్కారమార్గం కూడ నూతనంగా వుండవలెను

పత్రికాప్రతినిధులసభలో పండిత నెహ్రూ ప్రకటన

లాహోరు, మే 22:—

నేడిక్కడి పత్రికా విలేఖరుల సభలో నెహ్రూగారీలాగు చెప్పారు.

"ఇండియాలో యిటువైపు కలుగగల వివ మస్థితికల్ల సాంఘికసమస్యకు నూతనస్వరూపము కలుగవచ్చును. దానిని పరిష్కరించుటకు నూతనమార్గముకూడా యేర్పడవచ్చును

దేశముంచంతటా విజ్ఞాన సంబంధమైన అభివృద్ధి చాలా హెచ్చుగా కలుగవలెను గనుక ప్రతిరాష్ట్రంలోను సంపూర్ణ స్వపరిపాలన యేర్పడవలెను.

దేశమును విభజించగూడదు

ఇండియాలో స్వాతంత్ర్యముగల రెండు మూడు ఖండాలు యేర్పడిన యడల ఇరాకు, ఇరాను దేశాలవలెనే యీ ఖండాలన్నీ కూడా బలహీనములై పోతాయి. ఇవి విజ్ఞాన విషయంలోకూడా తమ స్వాతంత్ర్యము నిలుపుకోలేనిస్థితి యేర్పడుతుంది. ఇవి యెల్లప్పుడు ప్రమాదమునకు గురి అవుతూనే వుంటాయి. ఇండియాలో బ్రిటనుదొరతనం వారికి పలుకుబడి శాశ్వతంగా వుంటుందన్న నమ్మకముతో కొందరప్పుడు ఇండియాలో ఖండాల నేర్పరచవలెనని కోరుతున్నారు. యుద్ధంవల్ల ఇండియాలో బ్రిటనుదొరతనం వారి కిపుడున్న పలుకుబడి తగ్గిపోయిన యడల ఇండియాలో పరిస్థితులన్నీకూడా పూర్తిగా మారిపోతాయి.

సమాధానము కుదురుటకు సాధనాలు

పరస్పరాంగీకారమువల్లగాని విదేశీయుల మధ్యవర్తిత్వమున కంగీకరించినయెడలగాని ఇండియాలో వివిధ రాజకీయపక్షాలకు సమాధానం కలుగుతుంది. కాంగ్రెసుప్రతినిధులు అయిదుగురున్నూ, ముస్లీంలీగు ప్రతినిధులు అయిదుగురున్నూ ముఖ్యసమస్యలను గురించి ఆలోచించవలెను అని మౌలానా అబులు కలాం అజదుగారు రిదివరకే ఒక సూచనను చేశారు.

రాజగోపాలాచారిగారి సూచనలు

రాజగోపాలాచారి సూచనవల్ల ముఖ్య సమస్యలు పరిష్కారం కాకపోవడమే కాకుండా మరికొన్ని కొత్త సమస్యలు కూడా యేర్పడ్డాయి.

రాజగోపాలాచారిగారిమీద చర్య జరుపుట

ప్ర:-భారతకాంగ్రెసు సంఘంవారు రాజగోపాలాచారిగారిమీద అనిగ్రేయతకు చర్య జరుపుతారా?

స:-దీనికి మౌలానా అబులుకలాం అజదుగారే జవాబు చెప్పవలెను.

మీరు అమెరికా కెందుకు వెళ్లలేదు

ప్ర:-అమెరికాకు రావలసిందని అమెరికావారు మిమ్మల్ను కోరారుగదా, మీ రెందుకు వెళ్లలేదు?

స:-ప్రస్తుతము మన దేశీయులెవరూ కూడా దేశము నువదలి పోగూడదు. భారతీయుల కోరికలను బలపరచవలెనని అమెరికావారిని కోరుటకు మన దేశీయులు అమెరికాకు వెళ్ళడము వల్ల మనదేశముయొక్క గౌరవమునకు భంగం కలుగుతుంది. మీరు చర్చిలుగారికి సిఫార్సు చెయ్యండని మనదేశీయులు రూజ వెల్టుగారిని ప్రార్థించగూడదు. మనము స్వశక్తిమీదనే ఆధారపడి వుండవలెను. మనము కోరకుండా అమెరికావారు భారతస్వపరిపాలన విషయంలో కలుగజేసుకున్న యడల దానివల్ల మనకెటువంటి అగౌరవమూ కలుగదు.

అమెరికా రాయబారవర్గం

ఇండియాలో తమ పరిశ్రమలను నెలకొలుపవలెనన్న స్వార్థపరత్వముతో అమెరికా టెక్నికలు మిషనువారు యిండియాకు వచ్చియుండలేదు. యుద్ధములో శత్రువులనోడించవలెనని అమెరికావారు ముఖ్యంగా కోరుతున్నారు. అమెరికావారి దేశరక్షణ యేర్పాటుల స్థానములో ఇండియా దేశముతకు యుద్ధంలో ప్రధాన స్థానం యివ్వబడెను. గనక ఇండియాలో ముఖ్యతమములైన వసతులను గురించి పూర్తిగా తెలుసుకొనుటకే అమెరికా టెక్నికలు మిషనువారు ఇండియాకు వచ్చారు.

దేశరక్షణము

ప్రజలూ ప్రభుత్వమువారూ కలిసియే దేశరక్షణమునకు పూనుకోవలెను. అప్పుడే అది సరిగా జరుగుతుంది ఇండియాలో జాతీయ ప్రభుత్వము యేర్పడితే యుద్ధ ప్రజలందరూ కూడా సర్వస్వనిష్ఠులై దేశరక్షణకు పూనుకుంటారు. గోరిల్లా యుద్ధమును కూడా చేస్తారు. గనక మనము దొరతనమునకు యిబ్బందిని కలిగించగూడదు.

ఆస్సాంనగరాలపై శత్రువిమాన దాడులు

వివరములు బహిరంగపరుపకుండుటకు కారణములు

ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, మే 22:—

తూర్పు ఆసాములో జపానువారు బాంబులు వేయుటకు సంబంధించిన వివరాలను దొరతనమువారు ప్రకటించక పోవుటను గురించి ప్రభుత్వంవారీలాగు వక ప్రకటన చేశారు.

"జపానువారి విమానాలు పలానా పట్టణాలమీద బాంబులు వేశాయని దొరతనం వారు ప్రకటించినయడల చాలా ముఖ్యములైన విషయములను జపానువారికి తెలిసేవి రవుతారు. జపాను విమానశాఖవారి కందువల్ల చాలా సదుపాయం కలుగుతుంది. విమానాలమీదనుంచి బాంబులను వేయడం కులభమైన పని కాదు. వైమానికుడు భూమిమీదవున్న గుర్తులమీద ఆధారపడకుండా మిక్కిలి తెలుచుగాకంపాసుపరిశీలి మీదనే ఆధారపడి బాంబులను వేస్తూవుంటారు. తాను దేనిమీద బాంబులను వేయవలెనో రాడో దానిమీదనే తాను వేసిన బాంబు పడ్డదనివైమానికునకు చాలా సారులు నిర్ధారణగా తెలియదు తరువాత నిజమైన సమాచారము వైమానికునకు తెలిసిన యడల ఆతడు అటు పిమ్మట బాంబులను వేయడంలో యిటువంటి పొరపాటులు మళ్ళీ చెయ్యకుండా వుండడానికి ప్రయత్నిస్తాడు. తాను వేసిన బాంబులు తాను గ్రేరించిన స్థలములో నే పడ్డాయా? నిర్ధారణగా తెలుసుకోవాలని ప్రతి వైమానికుడు కూడా కోరుతూనే వుంటాడు. అందువల్ల నే ఆ సాందొరతనమువారు బాంబులు పడ్డ స్థలముల పేర్లను తమ ప్రకటనలలో తెలిపియుండలేదు. మా విమానాలు వేసినబాంబులు ఫలానా పట్టణాలమీద పడ్డాయి అని తమ రేడియోద్వారా శత్రువులు ఇండియాలో ప్రకటిస్తారు. తమ వైమానికులు వేసిన బాంబులు వ్యర్థం కాలేదని తెలుసుకొనుటకు వారలీతిగా చాలా ప్రయత్నాలు చేస్తూవుంటారు. వారాలాగు తమ రేడియోలో చెప్పినాగూడా అవి వారి బాంబులు పనిచేయలేదని గాని, చేశాయనిగాని మనము ప్రకటించకూడదు. మనము ప్రకటిస్తే అవి వారికి సహాయక మవుతుంది. మనము ప్రకటించక పోవడంవల్లనే ఆ ప్రాంతాలలోని ప్రజలకు యెక్కువ రక్షణ కలుగుతుంది గనుక ప్రజలు తెలుసుకోవలెను.

కార్మిక తగాదాల పరిష్కారము

ప్రభుత్వంవారి క్రొత్త యేర్పాటు

న్యూఢిల్లీ, మే 22:—

డిఫెన్సు ఆఫ్ ఇండియాచట్టసంబంధి 81-ఏ నిబంధనను ప్రభుత్వమువారింకను సవరించుచున్నారు. ఫాక్టరీయజమానికిని పనివారికిని తగాదావచ్చి ఈ తగాదా మధ్యవర్తి పరిష్కారమునకు పంపబడియుండినచో మధ్యవర్తిగావించునిర్ణయమును అమలు చేయుటకు ఈ సవరణ ప్రభుత్వమువారి కధికారము నుపంగుచున్నది. ఈ సవరణ ఇండియా గెజెటులో ప్రకటింపబడినది.

కార్మికతగాదాలను పరిష్కరించుటకు తగినయేర్పాటు చేయుటకై ప్రభుత్వమువారీ చర్యకై కొనియున్నారు.

81 వ. నిబంధనక్రింద జారీయైన వుత్తరువులో ఈ క్రింది ఏర్పాటు లుండెను.

ముందుగా 14 రోజులు నోటీసిచ్చినగాని కార్మికులు సమ్మెచేయరాదు లేదు. యజమానులు పనివారిని పంపివేయుటకుగూడ 14 రోజులు నోటీసివ్వవలెను. ఈ 14 రోజులలో యిరువక్షములవారు రాజీపడుటకు ప్రభుత్వమువారేర్పాటు చేయవలకాశముండును. లేదా తగాదా పరిష్కారము చేయుటకొక అధికారిని నియమించవలకాశముండును. రాజీకుదరనిచో మధ్యవర్తి నేర్పరుచు నవకాశ ముండును. కాని, మధ్యవర్తి నిర్ణయమును అమలు చేయుటకు నిబంధన ప్రకారము ప్రభుత్వమువారికి అధికారము లేకుండెను.

ఈ లోటును సవరణ తొలగించుచున్నది. యజమానులుగాని, పనివారుగాని మధ్యవర్తి పరిష్కారము కాకుండ చేయు స్థితి తప్పించుటకు ప్రభుత్వమువారధికారములు గైకొనిరి. (అ.ప్రె)

ప్రభుత్వానికి యిబ్బందిని కలిగించగూడదు

ఇప్పుడు ఇండియాలో ప్రజలు దొరతనమువారికి యిబ్బందిని కలిగించిన యడల మనము ప్రత్యక్షంగా శత్రువుల నాహ్వానించినట్లే అవుతుంది. శత్రువు లిప్పుడు ఇండియా సరిహద్దులలోనే వున్నారు. ప్రజలు ప్రభుత్వమునకు యిబ్బందులను కలిగించినయడల జపానువారు వెంటనే ఇండియాలో ప్రవేశిస్తారు. గనక మనము దొరతనమునకు యిబ్బందిని కలిగించగూడదు.

అసహజా అనుచితమైన ఉత్తరువు

ప్రతాప పత్రికా వివాదంలో పంజాబు ప్రధానికి నెహ్రూ ప్రత్యుత్తరం

హితోపదేశాలకు కృతజ్ఞత

లాహోరు, మే 21:—

ప్రతాపపత్రికనుగురించి పంజాబుప్రధాన మంత్రి సర్ సికందరుగారు చేసిన రెండవ ప్రకటనకు జవాబుగా నెహ్రూగారీలాగు ఒక ప్రకటన చేశారు.

"నేడే నేను లాహోరు వచ్చాను గనుక సర్ సికందరుగారి రెండవ ప్రకటనను నేడే నేను చదివాను. ఈ వ్యవహారంలో నే నధికంగా కల్పించుకోవడంవల్ల ధీలిలో ప్రతాప పత్రికనుగురించిగాక నన్నుగురించే సర్ సికందరుగారు చాలా హెచ్చుగా వ్రాశారు ఈ సర్వను సాగించడం నా కిష్టం లేదు అందులో వ్యక్తిపరమైనచర్య నాకు మిక్కిలి అసమ్మతిమైనది. నేను కోరకుండానే సర్ సికందరుగారు నాకు చాలా హితోపదేశ చేశారు. నే నిందుకు వారికి కృతజ్ఞుడనుగా వున్నాను. దీనివల్ల నాకు మేలుకలుగుతుందనే నమ్మకమున్నాను.

పంజాబు దొరతనంవారి పద్ధతులతో ప్రత్యక్షంగా నో పరోక్షంగా నో సంబంధము నుకలిగి యుండ గోరేవారు యెలాగు నడుచుకోవాలో సర్ సికందరుగారు వ్రాశారు. నే నాలాగు నడుచుకోలేకపోయినట్లయితే అది నాదురదృష్టమే.

ముఖ్యమైన ప్రశ్న

ప్రజలకూ దేశానికి సంబంధించిన విషయములనుగురించి చర్చించేటప్పుడు వ్యక్తులనుగూరుచునాలతో పనిలేదు. ప్రతాపపత్రికకుకూడా ప్రధానమైనప్రాముఖ్యము లేదు. పత్రికలవిషయంలో దొరతనంవారి రేలాటి పద్ధతి నవలంబించవలెను? ప్రతాపపత్రికి విషయంలో పంజాబుదొరతనంవారు చేసిన వుత్తరువు సరియైనదేనా? దానిని రద్దు చేయకపోవడము న్యాయమేనా?

సంపాదకుల సంఘం కోరికను నిరాకరించినవె

"భారతపత్రికా సంపాదకుల సంఘము వారికోరికను నేను తిరస్కరించలేదు. నేను ఆ సంఘం అధ్యక్షునికు దీర్ఘమైనతంతివార్తను పంపాను" అని సర్ సికందరుగారు రిప్పడ వ్రాశారు. తంతివార్తను పంపారు సరే, వారి కోరికను తిరస్కరించారాలేదా? దరిమిలనైనా వారికోరికకు సర్ సికందరుగారంగీకరించారా? ఇప్పటివరకుకూడా అంగీకరించలేదని నేను చెప్పగలను. ప్రతాపపత్రికకు పంపిన వుత్తరువును యిప్పటివరకూ రద్దు చేయకపోవడమే సంపాదకుల సంఘంవారి కోరికను నిరాకరించారనడానికి ప్రబలమైన కడపటి నిదర్శనము. గనుక దీనినిగురించి నేను వ్రాసినది అసత్యము కాదు.

పాల్ ఇన్ లైన్

ప్రతాప పత్రిక యుద్ధవిషయంలో ప్రభుత్వమువారి పద్ధతిని బలపరుస్తూ (సపోర్టు) వుండవలెనని దొరతనంవారు కోరారని నేను వ్రాశాను. "సపోర్టు అనే పదమును మేము వాడలేదు. ఫాలయింగులైను అనే వాక్యమును వాడాము. ఆ పదానికి యీ వాక్యానికీ అర్థంలో చాలా తేడావుంది." అని సర్ సికందరుగారు వ్రాశారు. ఈ పద్ధతిలో ప్రతి ముఖ్యాంశము చేరివుంటుందని సర్ సికందరుగారికి తెలియదా? ఇప్పటి పరిస్థితులలో దొరతనంవారి జనరలు పోలసీకిన్నీ యుద్ధసంబంధమైన పోలసీకిన్నీ భేదమేమీ వుండనేమూడదు. యుద్ధకార్యాలు సరిగా జరగవలెనంటే అన్ని విషయాలతోను యీ పోలసీకి సంబంధం వుండక తప్పదు. నా మొదటి ప్రకటనలో నేను దీనిని గురించే వ్రాశాను గాని ఉర్లగడ్డలధర మొదలైన అల్ప విషయాలను గురించి వ్రాయలేదు.

విచారణలేకుండా ప్రజలను జయిళ్లలో పెట్టుట, యుద్ధనిధులకు ధనమియ్యవలెనని ప్రజలను నిర్బంధించుట, ఉద్యోగులకు మితిమీగిన జీతాలను అలవెన్సులను యిచ్చుట మొదలైనవన్నీ దీనిలోనే చేరివున్నాయి ఇవన్నీకూడా ప్రజలకు అసంతృప్తికరములే. నే నీలాగు వ్రాయడము విద్వేషముతోకూడిన అసత్యమని సర్ సికందరీగారు రభిప్రాయపడేయెడల బహిరంగ విషయములను గురించి చర్చించుటలో వుపయోగించవలసిన నభాషా మొదలైనవానిని గురించి నా అభిప్రాయానికి సర్ సికందరుగారి అభిప్రాయానికి చాలా భేదంవున్నమాట నిజమే.

ప్రతాప పత్రికాధిపతికి పంపబడిన వుత్తరువు ప్రకారం యే పత్రికాధిపతికూడా నడుచుకోవాలదు. అది అసహజమైన వుత్తరువు. ఆ వుత్తరువు చాలా అనుచితమైనదనే పత్రికలవారందరూకూడా చెప్పితీరుతారు. దీనిని రద్దుచేయకపోయినందుకు వారందరూ అసమ్మతిని తెలుపకమానరు. సర్ సికందరుగారు దీనినిగురించి వ్రాయకుండా నన్నుగురించి వ్రాయడం అనవసరము.

ఆహారధాన్యముల కంట్రోలు ఉత్తరువు

టోకువర్తకులకు లైసెన్సులు

ప్రజలు ధాన్యములను దాచుకొనకుండ ప్రతిక్రియ

ధరలను, సరుకును నిర్ణయించు నుద్దేశ్యము

న్యూఢిల్లీ, మే 22:—

ఇండియాప్రభుత్వమువారు నేడు ఆహారధాన్యముల కంట్రోలు ఉత్తరువు నొకదానిని జారీచేసిరి. ఈ ఉత్తరువునుగురించి, ధాన్యములను పండించువారుగాక, ప్రభుత్వమువారుదహరించిన ధాన్యములలో దేనినైనను ఒక్కసారిగా 20 మణుగులకంటె యెక్కువ కొనువారు, అమ్మువారు లేక నిలువజేయువారందరు లైసెన్సుకై రాష్ట్రీయ ప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

ధాన్యముల ధరలను, సప్లయిలను బాగుగా నియమించుటకు గాను టోకుధాన్యవర్తకు చేయువారందరికి లైసెన్సు లివ్వవలెనని 5 వ ధరల కంట్రోలుసభవారు సలహా నిచ్చుటచేత ప్రభుత్వమువారీ ఉత్తరువు జారీ చేసిరి.

ఉత్తరువులో వడ్లు, బియ్యము, గోధుమలు (గోధుమలనుండి తయారగునుండి, రవ యిత్యాదులు) జొన్న, రాగి, సజ్జ, యవలు, కొనుధాన్యములు, మొక్కజొన్నలు ఉదహరింపబడినవి.

ఏ తారీఖున ఈ ఉత్తరువు అమలులోనికి వచ్చునో, ఏ ఆహారపదార్థములకు వర్తించునో ప్రతిరాష్ట్రములోను రాష్ట్రీయ ప్రభుత్వమువారు ప్రకటనద్వారా తెలుపుదురు.

ఉచితముగా లైసెన్సు లిచ్చెదరు

ఈ లైసెన్సులను రుసుములు పుచ్చుకొనకుండా నిచ్చెదరు. ఇప్పుడు వర్తకముచేయుచున్నవారికిని, మిల్లులవారికిని ఆహారపదార్థముల ఉత్పత్తిక్రమముగా చేయుచున్న యితరులకును ఈ లైసెన్సులు విధిగా లభించును. ఈకారణముచేత, ప్రస్తుతము యెవరి మూలకముగా వాణిజ్యవ్యాపారములు జరుగుచున్నవో సాధ్యమయినంతవరకు వారిమూలకముగానే ముందుగూడ నవి జరుగుచుండును.

ఒక్కసారిగా 20 మణుగులకంటె యెక్కువ ధాన్యముకొను చిల్లరవర్తకులకూడ లైసెన్సులు పుచ్చుకొనవలసి యుండును.

ప్రజలు మొత్తముగా ధాన్యము కొనకూడదు. ప్రత్యేక సందర్భములలో అనగా, ప్రమాదములకు గురియగు స్థలములలో కార్మిక యజమానులు తమ పనివారి నిమిత్తమై ధాన్యమును నిలువచేయగోరి, ఇట్లు నిలువజేయుటనుగురించి ఋజువైన సందర్భములలో ధాన్యము నిలువ చేసుకొనుట కనుమతి యిత్తురు.

లైసెన్సులు పొందువారు నిర్ణీతవిధమున లెక్కలు వ్రాసి, తమ కొనుగోళ్లు, అమ్మకములు, నిలువల విషయమై ప్రతిమాసము అధికారులకు లెక్కలు పంపుకొనవలెను.

బ్రిటిషుఇండియా యందలి ధరలపైనను, ఆహారధాన్యముల నిలువపైనను బాగుగా అజమాయిషీ కలిగియుండుట ఈ వుత్తరువుయొక్క వుద్దేశ్యమై యున్నది. కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వముల ధరల కంట్రోలు నియమముల నుల్లంఘించు టోకువ్యాపారస్థులును, ఈ వుత్తరువు నుల్లంఘించువారును, లైసెన్సు షరతులకు భిన్నముగా ప్రవర్తించువారును తమ టోకువర్తకమును చాలించుకొని వెళ్లిపోవలసిన వారగుదురు. మరియు ప్రజలు ధాన్యములను విశేషముగా కొనుటకుగూడ వీలుండదు. ఇట్లు దాచుకొనుచుండుటవలననే యిటీవల ధరలు పెరిగినవి.

(అ. ప్రె.)

రాజకీయ ఖైదీలను వదలాలి

వర్కర్ల ప్రదర్శనం

మదరాసు, మే 23:—

మద్రాసు ప్రావిన్షియల్ ట్రేడ్ యూనియన్ వారి ఆధ్వర్యాన మేయర్ చక్రయ చెట్టి అధ్యక్షతను పాతకాంగ్రెసు భవనావరణలో జరిగిన సభలో రాజకీయ ఖైదీలను విడుదలచెయ్యాలని తీర్మానించారు. మేయరు బకింగ్‌హాం కర్నాటక మిల్లుల సంఘటనలు ప్రభుత్వవైఖరిని విమర్శించినమీద బర్మా అవార్డు అసంతృప్తికరముగ నున్నదనిరి.

టి. టి. కృష్ణమాచారిగారు బర్మాఅవార్డు నమర్థించిరి.

శ్రీమతి రాధాబాయి (సుబ్బరాయన్ సతి) ఎస్. కృష్ణమూర్తిగారలు రాజకీయ ఖైదీలను, కమ్యునిస్టులను విడుదల చెయ్యవలసిన అవసరం చెప్పారు.

కార్మిక క్షేమగవులలో ప్రభుత్వము తగు చర్య వెంటనే గైకొనకుండుటకుచిమర్శించుచును, బస్ సమ్మె నిష్పక్ష విచారణ జరిపించవలెనని యు బకింగ్‌హాం కర్నాటక్ మిల్లుల సంఘటనలలో బహిరంగ విచారణ జరుపవలెనని యు తీర్మానించబడెను.

200 శరణార్థులు

మే 23:—

ఇరాక్ బర్మానుంచి శరణార్థులు 200 మంది వచ్చారు. అందు చాలభాగం చికిత్సాశస్త్రమైయున్నారు. ఒకబిడ్డ తీవ్రజ్వరంవల్ల బాధపడుతూ ఉండటంవల్ల జనరల్ ఆసుపత్రికి చేర్చబడెను. పూరీప్యాసెంజరు, మెయిలు వీరు దిగుటతోడనే మేయరు రక్షణసంఘంవారు వీరికి ఆహారం పానీయం ఇచ్చారు.

కలకత్తా మెయిలు

మే 23:—

ఇరాక్ కలకత్తా మెయిలు నాలుగుగంటలు ఆలస్యంగా వచ్చింది.

పూరీప్యాసెంజరు 11½ కు వచ్చినది.

గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ నిన్నరాత్రి నాలుగంటలు ఆలస్యముగ వచ్చెను.

హిందీ ప్రచారకసభ

ఆంధ్ర కర్నాటక హిందీ మహావిద్యాలయపు రాష్ట్రభాషావిశారదసెక్షను జూన్ 1-వ తేదీన అనంతపురంలో ప్రారంభమవుతుందని దక్షిణభారత హిందీ ప్రచారకసభ కార్యదర్శి వ్రాయుచున్నారు.

మద్రాసుగవర్నరు యుద్ధనిధి

మే 21 నాటికి మద్రాసు గవర్నరు యుద్ధనిధికి 2,23,97,395–12–8 రూ॥ లు వసూలయ్యెను. ఇందు 21-వ తేదీనిమాత్రం 9,448–2–10 రూ॥ లు వసూలైనవి.

నెహ్రూ ఇప్పట్లో మద్రాసు రారు

మద్రాసు, మే 22:—

కులూనుంచి మద్రాసులో ఉన్న ఒక మిత్రునికి శ్రీ పండిత జవహర్‌లాల్ నెహ్రూ వ్రాస్తూ తాము ఇప్పట్లో మద్రాసు వచ్చే సందర్భం లేదని తెలిపారు.

క్రిమినల్ కోర్టు ఆర్డినెన్సు

అనుబంధ ఆర్డినెన్సు జారీయైనది

ఇదివరకుమాదిరిగ జామీను లివ్వరు

ఢిల్లీ, మే 22:—

ప్రభుత్వమువారు పత్రికలకు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:—

స్పెషల్ క్రిమినల్‌కోర్టు ఆర్డినెన్సు అను పేర గత ఫిబ్రవరిమాసములో ప్రభుత్వమువారొక ఆర్డినెన్సు జారీచేసియుండిరి. నేడు ఈ ఆర్డినెన్సుకు అనుబంధముగా ప్రభుత్వమువారు మరియొక ఆర్డినెన్సు జారీచేయుచున్నారు.

ఫిబ్రవరిలో జారీచేసిన ఆర్డినెన్సు అమలులోనికివచ్చు ప్రత్యేక సందర్భములలో ఇదివరకుమాదిరిగా జామీను లివ్వకుండు నెంతో ముఖ్యమో ఈ ఆర్డినెన్సు స్పష్టము చేయుచున్నది.

సింహళములో బోటుప్రమాదము

దాదాపు 50 మంది మునిగిపోయిరి

కొలంబో, మే 22:—

ఒక బల్లకట్టు మోటారు లాంచి మునిగిపోవుటవల్ల దాదాపు 50 మంది మునిగిపోయిరి. వీరిలో జాఫ్నా కాలేజి విద్యార్థులు, విద్యార్థినులు చాలమంది కలరు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 23:—		12-30 X॥
పసరము	1-కి (లోపుధర)	36-10-0
పసరము	1-కి (నిల్లరధర)	36 12-0
మంచిబార్ గోల్డు తులా	1-కి (రెడి)	48-4-0
గోల్డుమోహరు తులము	1-కి	47-12-0
సీమవెండి తులము	100-కి (రెడి)	80-8-0
వెండి ,,	(వాయి)	77-12-0
వెండి తులం	1-కి	0-14-0

రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, సెరయుట, చుండ్రు, బట్టతల, పేను కొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండియే రీటా వాడుడు. రీటా ప్రతిచోట దొరకును. వెల సీసా 12 అణాలు.

కన్నాంబ:

రీటా నాకు పరిపూర్ణమైన తృప్తి కలిగించినదని తెలుపుటకు మిక్కిలి సంతోషముగా నున్నది. అది నిజముగా అమోఘమైనది.



రీటా కంపెనీ, 131 బ్రాడ్వే, మద్రాసు.

గవర్నరు ప్రసంగము

(6 వ పేజి తరువాయి)

కెప్టెన్ హార్వీగారు ఆర్డ్గనైజర్లు, లెక్చరర్లు రీజియనల్ లీడర్లు ప్రచారకర్తవ్యాన్ని చెప్పిన మీదట కొంత చర్చ జరిగిన అనంతరము బిక్టరీ హాల్‌లో జిల్లా ఆర్డ్గనైజర్ల సభలో మాట్లాడుటకు గవర్నరు పోయిరి.

గవర్నరు ఉపన్యాసం

జిల్లా ఆర్డ్గనైజర్ల సభలో గవర్నరు మాట్లాడుచూ ఎంద రెట్లు విమర్శించినను, శత్రువు నెదుర్కొనుటకు పక్షురహితసంస్థ అవసరమనియు, నీలివార్తలను ముఖ్యముగ ఆర్డ్గనైజర్లు అప్పటికప్పుడు ఖండించుచుండవలెననియు ఆర్డ్గనైజర్ల కృషి జయప్రదం గాగలదని ఆశిస్తున్నామనీ చెప్పాడు.

తిరుపతి కెప్టెన్ హార్వీ, హెచ్. కె. మూర్త్యూస్, జె. సి. లెయిన్‌గారలు మాట్లాడినమీదట సభ ముగిసెను.

చక్రవర్తి జన్మదినోత్సవము

సెలవుండదు

న్యూఢిల్లీ, మే 22:—

యుద్ధస్థితివలన సార్వభౌముని జన్మదినోత్సవము నాడు సెలవుండదని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. టెలిగ్రాఫు ఆఫీసులు మామూలుగంటలలో పనిచేయును. రోజు మాదిరిగా ఆనాడుగూడ తంతివార్తలు పుచ్చుకొనును.

టెలిఫోను కంపెనీలుగూడ మామూలు మాదిరిగా పనిచేయును. టెలిఫోను పిలుపులకు ఛార్జి మామూలుమాదిరిగానే యుండును.

మౌలానా అజదు

కరాచీ, మే 22:—

"మౌలానా అబులకలాం అజదుగారు వెంటనే సింధుదేశానికి రావలెను. హైగ్రౌండురం తొలగనవచేయుటకు మౌలానా అజదుగారు సింధురాష్ట్రమందంతటా సంచారము చెయ్యవలెను. ఆయన యెప్పుడు సింధుదేశానికి వస్తారో తెలియదు" అని సింధు కాంగ్రెసు నాయకులు చెప్పారు.

శ్రీరాజప్రతినిధి

సిమ్లా, మే 23:—

రాజప్రతినిధియగు లిన్‌లిత్గో ప్రభువు పతీమేతముగా నేడు ఉదయము సిమ్లా వచ్చెను. (అ. ప్రె.)

కుష్టు, బొల్లి వగైరా

మేహమొచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

భోజనానంతర సౌకర్యం

అజీర్తి, పైత్యము, పులిత్రేపులు, వాతము-ఇవన్నీ కడుపులో ద్రావకము ఎక్కువగా నుండి అన్నమును అరుగకుండ చేయుటవల్ల సంభవించును.

ఇకమీద ద్రావకాధిక్యతవల్ల కల్గు బాధలను పొంద నవసరము లేదు. అట్టి బాధ అంకురించు చిహ్నములు కనుపింపగనే రెండు చంచాల ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మెగ్నీషియానో (Phillips' Milk of Magnesia) రెండు ఫిలిప్సు బిళ్లలనో తీసుకొనినట్లయిన అధికముగనున్న ద్రావకమును ప్రతిహతించును. ఫిలిప్సువల్ల మీ కడుపు తిరిగిమామూలు స్థితికివచ్చి, ఏ విధమైన బాధ, నొప్పిలేకుండా అన్నము జీర్ణమగును.

ఫిలిప్సు మలబద్ధకమునకు కూడ పనిచేయును. నింపాదిగా మురికిపదార్థము నంతను శరీరములోనుండి తొలగించును. కనుక కడుపును ద్రావకాధిక్యము లేకుండచేయుట మలకోశమును శుభ్రపరచుట అను రెండుపనులు చేయును.

ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మెగ్నీషియా (Phillips' Milk of Magnesia) అందు కెమిస్టులు, వ్యాపారస్థుల వద్దను దొరకును. ఇంట వాడుటకు ద్రావకమునను జేబులో వుంచుకొనుటకు బిళ్లలగను దొరకును.

Phillips M. 34 V

వేదము వేంకటరాయశాస్త్రులు అండ్ బ్రదర్స్, పొగతోట, నెల్లూరు

సంస్కృతాంధ్ర గ్రంథములు

మేఘసందేశము-మల్లినాథవ్యాఖ్య, తెనుగు పూర్ణటీక, పదప్రయోజనచర్చ, ఆక్షేప సమాధానములు. పూర్తివెల. రు. 2-8-0, తగ్గింపు రు. 1-8-0, రఘువంశము మొదటి 8 సర్గలు. సంస్కృత వ్యాఖ్య, తెనుగు టీక-తాత్పర్యములు. రు. 2-8-0, త్రోత్తయచ్చు. కమార సంభవము. 6 సర్గలు. సం-వ్యాఖ్య. తెనుగు టీక. రు. 2-0-0, (తగ్గింపుగర్థ, రు. 1-0-0) అమరు కావ్యము-వ్యాఖ్య-టీక రు. 1 0-0, (తగ్గింపు రు. 0-8-0) పుష్పబాణ విలాసము. (డిటో) రు. 0-8-0, (తగ్గింపు రు. 0-4-0) హితోపదేశము మూలము అ. 8 (త-అ 4,) పంచతంత్రము, మూలము అ. 1-8-0, (తగ్గింపు రు. 0-2-0.) శేషమూర చరిత్రము, అనువాదముతో రు. 2 0-0, (తగ్గింపు రు. 1-0-0) రసమంజరి సటీక. అ. 1-0-0, తగ్గింపు రు 0-8-0 ప్రియదర్శికా నాటిక-సటిప్పణి గద్యపద్యములుగా ఆంధ్రీకరణము సయితము, రు. 1-0-0, తగ్గింపు రు. 0-8-0, శబ్దమంజరి సమాసపదమాలిక తింతమంజరులు. అ. 0-8-0. (తగ్గింపు అ. 0-4-0.)

మొత్తముగా కొనువారు తగ్గింపు వివరములకు వ్రాయవలెను.

నల్లనీటి సాగుబడి

ప్రభుత్వపు టుత్తరువుల సవరణ అవసరమా

(దుగ్గిరాల సూర్యప్రకాశరావు)

కాకినాడ, మే 13:—

తూర్పు గోదావరిజిల్లాలో గోదావరి మూడు డెల్టాలలో రెండిమిడియున్నవి. వానిని గోదావరి తూర్పు డివిజన్ అని, గోదావరి సెంట్రలు డివిజన్ అని వాడుదురు మూడవదియగు గోదావరి పడమటి డెల్టా పశ్చిమ గోదావరిజిల్లాలో చేరియున్నది.

రెండవపంటకాలములు

తూర్పు డెల్టా కాలువలు సామాన్యముగా ఏప్రిలు నెలాంతమున కట్టివేసి మేయి నెలారంభమున తెరుతురు. సెంట్రలు డెల్టా కాలువలు 15 ఏప్రిలున కట్టివేసి 15 మేయి తేదిని తెరుచుదురు. రెండు డెల్టాలలో రెండవపంట (దాళ్వా)కలదు. 15 ఫిబ్రవరి మొదలు ఏప్రిలు నెలాఖరువరకు తూర్పు డెల్టాలో, జనవరినెలలోనే ప్రారంభమై ఏప్రిలు 15 తేదిన్నో సెంట్రలు డెల్టాలో రెండవ పంటకాలమ్లు అమలాపురము రాజోలు తాలూకాలు సెంట్రలు డెల్టాలో చేరియున్నవి. ఆ రెండు తాలూకాలలో కొబ్బరి, అరటి, చెరుకు, దబ్బ, పోక మొదలగు తోటపైరులకు నడివేసంగిని ఒకటి రెండు తడులు దొరకినగాని తోటలు నష్టము వెందును. దానిమూలమున తూర్పుపడమటి డెల్టాలవలె సెంట్రలు డెల్టాకాలువలు 1 జూన్‌నగాక 15 మేయి తేదినే తెరుచుదురు. అప్పుడు రెండు డెల్టాలకాలువలు మూయబడి యుండుటచేత సుమారు లక్షన్నర యెకరములు మాత్రము ప్రథమపంట సాగుబడి గల సెంట్రలు డెల్టాకాలువలు గోదావరిలోని నీటిని చాలగలాగివేసి డెల్టాను నీటిమయము గావింపగలవు. 1 జూన్ దరిమిలాను తూర్పుపడమటి డెల్టాకాలువలను తెరువగానే సెంట్రలు డెల్టా కాలువలలో నీటిమట్టము హఠాత్తుగ తగ్గిపోయి నీటి యవ్వడికి మిగత రెండు డెల్టాకాల్వలతో అడియము సమభాగియగును.

ప్రభుత్వపు టుత్తరువులు

మెయినెల మధ్య తెరువబడి ఆనేలాఖరు వరకు ప్రథమపంట ఊడ్పు జరుగవలవారు ఆకసు సిద్ధము చేసుకొనగలవారైనను మిగతా రెండు డెల్టాలవారివలె 20 జూన్ దరిమిలానుగాని ప్రథమపంట ఊడ్పు తలపెట్టరాదనియు, రెండుడెల్టాలలో ఊడ్పులకు నీరు 15 జూన్‌వరకు యీయబడదనియు, ఎవ్వడయిన దీనికి వ్యతిరేకముగ సంచరించినట్లు కనుగొనబడినయెడల అతనికి తగు వాత నీ రేమాత్రము సహ్యయి చేయబడదనియు అట్టివాడు అక్రమముగ నీటిని గవర్నమెంటు జలాధారమునుండి తీసుకొన్నవాడుగ భావింపబడి శిక్షార్హుపున్నులకు గురియగునని 1921 సంవత్సరమున అప్పటి కలెక్టరు మేమ్ బ్రాకెట్‌దొరగారు ఉత్తరువు జారీచేసినారు. కోఆపరేషన్ ప్రారంభదినములలో నీ జిల్లాలో కలెక్టరుగనుండి కొన్ని పరిస్థితులలో నీజిల్లాలలో కొన్నికొన్నిస్థలములలో ప్రథమపంటకే నీరియకూడదనికూడ ఆజ్ఞ యాజ్ఞాపించెను. పిమ్మట నది కేవల యక్రమముగ నుత్తరు పని తెలిపికొని యది నివారించుకొనిరి. కాని యాయుత్తర్వును సవరింపవలెనని తూర్పు గోదావరిజిల్లా సంఘమువారు అధికారులకు విన్నవించుచుండినను ప్రయోజనములేకపోయెను. తూ॥ గోదావరిజిల్లాలో వలె సెంట్రలుడెల్టాకును 1930 సం॥లో ఇరిగేషన్ అడ్వయిజరీబోర్డు ప్రత్యేకముగ నేర్పరుపబడెను. అంతటితో సెంట్రలు డెల్టా ప్రజలు జిల్లాసంఘమును పాటించుటమాని జిల్లాపరిపాలనమందుగల్గుకలుగవలసిన సౌకర్యములు మొదలగువానిపట్ల నిర్లక్ష్యభావులై స్వరాజ్య స్థాపనముకొరకు నుత్సాహముతో పనిసలుప నారంభించిరి.

నల్లనీటిసాగుబడి

గోదావరికాలువలలో ప్రవహించు నీటితో 20జూన్‌కు పూర్వము ఆకులు ఎదిగి సిద్ధముగ నుంచుకొనినరయితులైనను, ఆనారుతో ఊడ్చరాదను నిషేధమును కల్పించినదీ నల్లనీటిసాగుబడి యుత్తర్వు. సామాన్యముగ 20 జూన్ నాటికి గోదావరి వరదలు తగుచుండును. ఒకప్పుడు ఆలస్యముండి ఒకానొప్పు డాలశ్యముగ గోదావరికి కలకనీరు తగులుటకలదు. కాని యధికారులు దయార్ద్రహృదయులై 20 తేదిని యని యొక మేర నేర్పరచిరి. మొదటి వరదతగిలినవాటి నుండి యని మాత్రము నిర్ణయించలేదు. గత వత్సరమున 14 జూలై వరకు వరదలు రానే లేదు. గోదావరిలో నీటిమట్టము చాలగ తగ్గిపోయి, కాలువల్నియు జూన్ నెలలో వెలాకాలి బంటిగా నుండును. అంగువల్ల 15 జూన్ వరకప్పుడూ వర్షాలు లారంభింప రాదనుట యుచితమే. కాని, దానిని సర్వత్ర జవదాటరాదనుట యనుచితము.

జిల్లా సంఘమువారిచే 1931 సం॥ రమున నీ విషయమును గురించి కొంత యాందోళనము గావింపబడి సెంట్రలు డెల్టాభూములకీనిర్బంధమును ఖచితముగ వర్తింప జేయకూడదని అధికారులకు విన్నవింపబడెను. మే నెలలో సెంట్రలు డెల్టా కాలువలు తెరువబడినప్పుడు నా కాలువలు గోదావరిలోని నీటిని చాలగ లాగివేయును గాన, కోట పయ్యల క్రీయగా పొంగి పొర్లిపోవునన్న అదనపు నీటిని సర్వత్ర ప్రథమపంటకు బాహాటముగా సెలవియక, మురుగుకాలువల పారుదల మీదను కొరుగక నున్నందున తొలి వర్షములలోనే ముంపునష్టమునకు బాధ్యులై యున్న కాలువల చివరప్రదేశములో గాడ్పులు సాగించుట యుక్తమని యప్పటి యగ్జిక్యూటివు ఇంజనీరు మేమ్ స్టీవన్సు జిల్లాకలెక్టరునకు తెలియజేసెను.

(1) బ్యాంకి కాలువకు చేరిన అన్నంపల్లి లాకు దిగువను నీటిముంపుదుకు బాధ్యులైన ప్రదేశములందును; (2) అమలాపురము లాకుకు చేరిన చింతలపూడిలాకు దిగువను నీటి ముంపుభూములకు (3) గన్నవరం కాలువకు చేరిన మొండెపులంకలాకు దిగువ పల్లపు భూములలో నల్లనీటి సాగుబడిని నిరాటంకముగ నంగీకరింపవచ్చునని, దానివలన మూడు డెల్టాల కాలువలు తెరుపబడినప్పుడు అందరికీ వరదలు వచ్చువరకు నొక్కతీరుననే యుండును గావున తన సూచనను అంగీకరింపవచ్చునని మేమ్ స్టీవన్సు ఉదాహరించియున్నాడు. ప్రత్యేక రయితుసంఘముల నేర్పరచుకొని ప్రత్యేక యిరిగేషన్‌బోర్డు పాలయ్యముతో తమ తాలూకాలనుండి యెన్నుకొనబడిన శాసనప్రతినిధుల ద్వారనునను, కొరతలను దీర్చుకొనుచున్న సెంట్రలు డెల్టాప్రజలు జిల్లాసంఘమువారివంక మాదవలెననుమాట మరచిరి. అయినను జిల్లాసంఘమువారు కూత్రమ తమ బాధ్యతను గుర్తించి జిల్లాకలెక్టరుగారికి యీసెలలో దీనినిగూర్చిసాకల్యముగ విన్నవించిరి. అమలాపురం రాజోలు తాలూకాల ప్రజలు మేల్కొని ప్రత్యేకముగ విన్నవించుకొనిన నిపుణోగ కోరిగ నుండవచ్చును. స్టీవన్సు యింజనీరు నల్లనీటి సాగుబడిని శిథిలపరచేసిన దరిమిలాను పోలవరం అయిలండు ప్రాజక్టు అమలులోకి వచ్చెను. అది అన్నంపల్లిలాకును కెనవను ప్రారంభింపబడెను. ఈ వ్యాసమునందు సూచింపబడిన నదుపాయము పోలవరము అయిలాండు కు వ్యాపింపజేయుటు యుచితమని తెలుపబడెను. ఇప్పుడు యుద్ధసమయ మనుడి సాకుపై నిట్టి ప్రజాక్షేమకరములసయేర్పాటులపై నిర్లక్ష్యభావ ముండరాదు.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 22:—

నేటిదినం బొంబాయి స్టాకుఎక్సుఛేంజి మార్కెటునందు వర్తకం మరుకుగ జరిగినది. కాస్కుకంపెనీ వాటాలకు నేతకంపెనీ వాటాలకు గిరాకి అధికమయ్యెను. బ్యాంకుల వాటాల ధరలు ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు స్థిరముగనుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% 1948/52 95/-, 3% 1949-52 97-8-0 3% 1951/54 96/4, 3% 1963-65 90-8-0 3½% వడ్డీ ప్రభుత్వ పత్రములు 91/-, 3½% ఋణము 1947/50 101/4, 4% 1948 101/3 4% ఋణపత్రం 1960-70 104/10, 4½% 1955-60 109/-, 5% 1945-55 106/15, 3% 1946 100-6-0.

మిల్లులవాటాలు

అవామ్మదాబాదు అడ్వాన్సు 310/-, బొంబాయి కలంకారి 1110/-, సెంట్రల్ ఇండియా 340/- సెంచరీ 401/0, కోలాబా 170/-, గోకాక్ 250/-, ఇండియన్ స్పిన్నింగ్ 160/0, కోహినూర్ 451/-, మోనిక్సు 355, పోలాపూరు 6100/-, సంప్లెక్సు 194/8 స్వదేశీ 400/0, విష్ణుమిల్లు వాడి 1525/-,

సిమెంటు

ఆసోసియేటెడ్ సిమెంటు కంపెనీ 162/-, బ్యాంకు ఇండియా ఇన్సురెన్సు 46-8-0 తాతా స్టీల్ 1-వ ఋణము 100/-, 2-వ ఋణము 120/-

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి 45/-, ఇంపీరియల్ బ్యాంకి చెల్లించినది 1540/- సగము చెల్లించినది 376/4 బ్యాంకు ఆఫ్ ఇండియా 37/12, రిజర్వు బ్యాంకు 103/-

బొంబాయి ఎక్సుచేంజి

మారకము

బొంబాయి, మే 22:—

సంతిద్వారా (తయారు)	షి 1/5-31/32
హుండీ బ్యాంకి బిల్లు	షి 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-9/32
లండనుకడ	332¾ టు 332-1/4

బంగారు వెండి ధరలు

బొంబాయి, మే 22:—

బంగారాలబంగారు తయారు తు 1-కి	48-3-0
మొదటి వాయిదా (డ్యూటితో)	48-1-0
రెండవ వాయిదా ,,	
వెండి 100 తులములకు తయారు	81-2-0
మొదటి వాయిదా (డ్యూటితో)	78-2-0
పవరను 1-కి	37-0-0

ఎప్పటికప్పుడు హాజరు ¼% వడ్డీ

కాదని అధికారులకు విన్నవింపబడెను. మే నెలలో సెంట్రలు డెల్టా కాలువలు తెరువబడినప్పుడు నా కాలువలు గోదావరిలోని నీటిని చాలగ లాగివేయును గాన, కోట పయ్యల క్రీయగా పొంగి పొర్లిపోవునన్న అదనపు నీటిని సర్వత్ర ప్రథమపంటకు బాహాటముగా సెలవియక, మురుగుకాలువల పారుదల మీదను కొరుగక నున్నందున తొలి వర్షములలోనే ముంపునష్టమునకు బాధ్యులైయున్న కాలువల చివరప్రదేశములో గాడ్పులు సాగించుట యుక్తమని యప్పటి యగ్జిక్యూటివు ఇంజనీరు మేమ్ స్టీవన్సు జిల్లాకలెక్టరునకు తెలియజేసెను.

(1) బ్యాంకి కాలువకు చేరిన అన్నంపల్లి లాకు దిగువను నీటిముంపుదుకు బాధ్యులైన ప్రదేశములందును; (2) అమలాపురము లాకుకు చేరిన చింతలపూడిలాకు దిగువను నీటి ముంపుభూములకు (3) గన్నవరం కాలువకు చేరిన మొండెపులంకలాకు దిగువ పల్లపు భూములలో నల్లనీటి సాగుబడిని నిరాటంకముగ నంగీకరింపవచ్చునని, దానివలన మూడు డెల్టాల కాలువలు తెరుపబడినప్పుడు అందరికీ వరదలు వచ్చువరకు నొక్కతీరుననే యుండును గావున తన సూచనను అంగీకరింపవచ్చునని మేమ్ స్టీవన్సు ఉదాహరించియున్నాడు. ప్రత్యేక రయితుసంఘముల నేర్పరచుకొని ప్రత్యేక యిరిగేషన్‌బోర్డు పాలయ్యముతో తమ తాలూకాలనుండి యెన్నుకొనబడిన శాసనప్రతినిధుల ద్వారనునను, కొరతలను దీర్చుకొనుచున్న సెంట్రలు డెల్టాప్రజలు జిల్లాసంఘమువారివంక మాదవలెననుమాట మరచిరి. అయినను జిల్లాసంఘమువారు కూత్రమ తమ బాధ్యతను గుర్తించి జిల్లాకలెక్టరుగారికి యీసెలలో దీనినిగూర్చిసాకల్యముగ విన్నవించిరి. అమలాపురం రాజోలు తాలూకాల ప్రజలు మేల్కొని ప్రత్యేకముగ విన్నవించుకొనిన నిపుణోగ కోరిగ నుండవచ్చును. స్టీవన్సు యింజనీరు నల్లనీటి సాగుబడిని శిథిలపరచేసిన దరిమిలాను పోలవరం అయిలండు ప్రాజక్టు అమలులోకి వచ్చెను. అది అన్నంపల్లిలాకును కెనవను ప్రారంభింపబడెను. ఈ వ్యాసమునందు సూచింపబడిన నదుపాయము పోలవరము అయిలాండు కు వ్యాపింపజేయుటు యుచితమని తెలుపబడెను. ఇప్పుడు యుద్ధసమయ మనుడి సాకుపై నిట్టి ప్రజాక్షేమకరములసయేర్పాటులపై నిర్లక్ష్యభావ ముండరాదు.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 22:

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముఖ్య ప్రదేశకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:

		రూ. అ. పై
బ్రోచ్	(ఏప్రిల్-మే 1942)	173-8-0
,,	జూలై-ఆగస్టు	179-8-0
ఉగ్రా	(మే-1942) వెల తెలియలేదు	
,,	(జూలై)	162 8-0
బెంగాల్	(మే-1942) వెల తెలియలేదు	
,,	,, జూలై	144-8-0
బ్రోచ్	ఏప్రిల్-మే అత్యధికధర	176-8-0
,,	జూలై-ఆగస్టు ,,	184-12-0
,,	అత్యల్పధర ఏప్రిల్-మే	173 4 0
,,	,, జూలై-ఆగస్టు	179-0 0

నేటిదినం బొంబాయి ప్రత్తిమార్కెటులో ప్రారంభమున ధరలు ఆనకొనిన దానికన్న అధికముగనుండెను. కాని అమ్మకం సాగుచు కొద్దిగ ధరలు సడిలిపోయెను. అసంతృప్తికరమగు యుద్ధవార్తలు ధరలు తన్దలకు కారణమని చెప్పబడుచున్నవి.

కొలంబో రబ్బరు

కొలంబో, మే 22—

నేడు రబ్బరునెల చాప 71 సెంట్లు.

క్రేప్ 72¼ ,,

నిన్నటిముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర ధర 59/00

కొబ్బెరనూనె (తెల్లది హండ్రెడ్ వెయిటు 1-కి) రూ. 21/00 (నూనెమాత్రం)(అ.పై.)

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, మే 22:—

నేటిదినం లండను స్టాకు ఎక్సుఛేంజి మార్కెటునందు నిన్నటి వలెనే వ్యాపారం మరుకుగ, జరిగినది. మార్కెటు మూయుటకు అన్ని శాఖలలోను ధరలు స్థిరముగనుండెను. రైల్వేకంపెనీల వాటాల ధరలు పెరిగినవి నూనెకంపెనీల వాటాలకు గిరాకి అధికముగ నుండెను. వాల్‌స్ట్రీటు వ్యాపారం అస్థిరముగ నుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

లండను, మే 22:—

	కడవటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2

పౌన్సుబార్ బంగారు హా. 8-8-0 8-8-0

లండను స్టాక్‌మారకము

లండను, మే 22:—

	కడవటిధర	నేటిధర
కూపాయిపత్రములు	3½% హా 61½	61½
కాన్‌సోల్సు	2½% 82-15/16	83-0-0
న్యూనులోను	3½ 107-1/16	107½
యుద్ధపత్రములు	3½ 104-7/8	104-15/16
లండనులోన్	4% 114-3/4	114-13/16
పోస్టరీబాండ్లు	4% 114-3/16	114-1/4
రైల్వేస్టాక్సు	బ్యాంకు ఐ. ఎ. & సి. 6-1/2	6-1/2
అమెరికన్ బ్యాంకు	హా 3-7/8	3-7/8
హాంగ్‌కాంగ్ షాంగ్‌హాయ్ బ్యాంకు	57/-	57½
మెసర్స్ బ్యాంకు ఆఫ్ ఇండియా	26/-	26½

లండను మారకము

లండను, మే 22:—

సంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.08½	4.08½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బెర్లిన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కో)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 22.—

	గురువారము క్లోజింగు	శుక్రవారము క్లోజింగు
మార్చి	19.07/19.07	19.18/19.18
అక్టోబరు	19.27/19.29	19.40/19.4
డిసెంబరు	19.40/19.40	19.55/19.55
జనవరి	19.44/19.44	19.59/19.59
మార్చి	19 55/19.55	19.70/19.71
మే	19.65/19.65	19.80/19.80
మధ్యరకము హాజరు	20.62	20 72

July (Highest) 19.19 at 15 58

,, (Lowest) 19.01 at 10.11

న్యూయార్కు మారకము

న్యూయార్కు, మే 22:—

	ఇనుకటి ముగింపు	నేటిముగింపు
కేబిల్ టి. టి.	న్యూయార్కు లండనుమీద	4.03¾ 4.03¾

మదరాసు రేడియో

(24-5-1942)

మదరాసు స్టేషను

మదరాసు 1. (211 మీటర్లు.) 1 వ ప్రసారం. ఉదయం: 7-0 గం ‡ 7 20గం. తమిళమున వార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. సంగీతం. లేదా వర్షమున విషయాల ప్రసారం, 7-50 గం. ‡ 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ‡ 9-0 గం. ఊటూచి (తెలుగువాటకం) 9-30 గం. యూరోపియను సంగీతం. 10 0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం 1-0 గం శ్రీ యస్. ఆర్. వెంకటేశన్ (గాత్ర) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగు వార్తలు. 2-10 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) 2 40 గం. ‡ 3-0 గం. ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం: 4-0 గం. శ్రీమతి ఆర్. బృహదాంబాళ్ (గాత్ర) 4-30 గం. యూరోపియనుసంగీతం. 5-0 గం శ్రీ ఆర్. కె. వెంకట్రామశాస్త్రి (ఫిడేలు) 5-45 గం. శ్రీమతి యం. యస్. విజయాళ్ (విద్యుచ్ఛక్తి రికార్డులు) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-10 గం. బదులుదాడి 6-15 గం. ‡ 6-25 గం. తెలుగులోవార్తలు. 6-35 గం. తమిళమున వార్తలు. 6-45 గం శ్రీ యం. కె. త్యాగరాజభాగవతరు (విద్యుచ్ఛక్తి రికార్డులు, 7-0 గం. శ్రీ మన్నార్గుడి రాజగోపాలపిళ్లై (విద్యుచ్ఛక్తి రికార్డులు.) 7-15 గం. సుళయాళి నాటకం. 7-30 గం యూనివర్సిటీలకై ప్రసారం. 7-45 గం శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యరు (విద్యుచ్ఛక్తి రికార్డులు.) 8-0 గం. శ్రీ ఆర్. కె. వెంకట్రామశాస్త్రి (ఫిడేలు) 8-30 గం. శ్రీ ఆర్. బృహదాంబాళ్ (గాత్రం) 9-0 గం. యుద్ధగతిసూచి - ఆంగ్లమున సంగం. 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 9-50 గం యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం). 10-0 గం. యూరోపియను సంగీతం 10-30 గం. ముగింపు.

(41-27 మీటర్లు) 1 వ ప్రసారం ఉదయం: 7-0 గం. నుండి 10-0 గం. వరకు 211 మీటర్లలో వలె.

2 వ ప్రసారం. మధ్యాహ్నం. 1-0 గం నుండి 3-0 గం. వరకు 211 మీటర్లలోవలె.

3 వ ప్రసారం. సాయం: 4-0 గం. నుండి 6 35 గం. వరకు 211 మీటర్లలోవలె 6 35 గం. శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి పుణ్యపాత్రాభినయం. 6-45 గం. నుండి 7 15 గం. వరకు 211 మీటర్లలో వలె. 7-15 గం. విరామం.

(60.98 మీటర్లు.) 7-30 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె 9 30 గం. "విప్రనారాయణ" తెలుగు హరికథ. (శ్రీ వి. వి. రమణయ్యభాగవతరు) 10-0 గం. ముగింపు.

‡ గ్రామఫోను రికార్డులు.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మే 22:—

నేటి దినము కలకత్తా స్టాకుఎక్సుఛేంజి మార్కెటులో ప్రత్యేకముగ చెప్పతగినంత మార్పు ఏదియు లేకుండెను. వర్తకము మామూలు ప్రకారం మందముగ నుండెను. ధరలు తన్దలలో స్థిరముగ నుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరల యందెట్టి మార్పు లేకుండెను.

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, మే 23 —

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
మెషిన్‌పప్పు ఆఫీసురకం	84-8-0	
వేరుసెనగనూనె(ఇంగ్లీషు కాండి 500 పౌనలు గలది 1-కి)వెల చెక్కురకం	74-0-0	75-0-0
ఎక్సుపెల్లర్	76-8-0	77-0-0
టెంకాయనూనె 88 పౌనలుగల డబ్బా 1-కి	9-12-0	9-13-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనలు గలది 1-వ రకం	112-0-0	

చక్కెర

ఫ్యాక్టరీ	35-8-9	
కాన్పూరు	34-0-9	చెమ్మగలది
ఉయ్యూరు		స్టాకులేదు
సామర్లకోట		,,

బొంబాయి పంటలు

బొంబాయి, మే 22:—

గోధుమలు	(సెప్టెం)	రూ	6-3-6
అవిసెగింజలు	(సెప్టెం)	రూ	7-5-0
వేరుసెనగలు	(మే)	రూ	49-10-6

(అ. పై)

వెంటనే బయలుదేరుటకు

మేలైన దీపపుకాంతికి



కారును స్టార్టుచేయుటకు మరియు లైటుకు.

Local Agents:

THE GENERAL ELECTRIC CO., (INDIA) LTD.

MAGNET HOUSE,

Mount Road, Madras & at Bangalore, Coimbatore & Hyderabad.

Ex 647A

ఆరోగ్యము

ఆనందము

పసిపిల్లలకు కేవలము సువాసన సబ్బును మాత్రమే కోరక వినవివారకమైనదియు, క్రిమి సంహారి యైనదియుఅగు సబ్బును కోరుడు. పసిపిల్లల చర్మముపై తటుచు పొట్టుకేగుచు బాధను కల్గించుచుండును. మార్గోసబ్బు నురుగు పిల్లల చర్మమును పరిశుభ్రముగా నుంచుటయే గాక నుతిమెత్తని చర్మమునకు అనవసర బాధ కలుగకుండా తోడ్పడును.

నీం ఆయిల్ చర్మమునకు శ్రేష్ఠమైన టానిక్ అని శాస్త్రజ్ఞులు ప్రకటించిరి. ఈ నూనెనుండి తయారైన సబ్బు మార్గో సబ్బు ఒక్కటే.

పిల్లల స్నానమునకు మార్గో సబ్బు వాడి వారి ఆరోగ్యమును కాపాడుడు. మీరు బిళ్లకు నాలుగణాలకంటె యెక్కువ యివ్వవద్దు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్

కలకత్తా కెమికల్

M. 1

ఒక చుక్క కలిగించు మహాద్భుతము

"విజయసాదార్" (రిజిస్టరు చేయబడినది) అను మందు ఒక బిందువు పుపయోగించిన నిమిషమే వీర్యవృద్ధిగలుగును. బలహీనమును పోగొట్టును. ఈ గొప్పఔషధమును హిందువులకు గానే అమెరికా డాక్టరు కనిపెట్టిరి. జీవితములో సుఖమును పొందగలరు ఒక సీసా రు. 2-6-0, తపాలుచార్జీ 0-8-6, ఒకేసారి రెండు సీసాలు కొనువారికి తపాలుచార్జీ ఉచితం

నోటు:-ఈ మందు తప్పక ఫలమిచ్చునని మేము చెప్పగలము, లేనిచో ఖరీదు వాపసు చేయబడును. 4(2-94)

HIMALAYA AUSHADALYA (A. P. M.)

Dinanagar. (Pb.)

మీబాలుర ఆరోగ్యమును కాపాడునది

జండు బ్రైవినాల్

బాలురకు పాలు జీర్ణము కానప్పుడును, వాంతులు దగ్గు, నాదారణ బలహీనత వీటియందు అనుభవసిద్ధమైనదివ్యౌషధము

సోలు ఏజంటులు

దామోదర్ అండు కంపెని

78, హైసాబజారు రోడ్డు

మదరాసు

ముస్లింలీగుతో రాజీపడినా లాభముండదు

జాతీయప్రభుత్వానికి సంస్థానాధిపతుల ఒడంబడికలు అడ్డుతగులును

ఈ అడ్డంకులన్నీ ప్రభుత్వము కలుగజేయుచున్నవే

సి. ఆర్. గారి వాదములోని లోపములు - ఆచార్యకృపాలిని ఖండన

అలహాబాదు, మే 21:—

భారతకాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ జె. బి. కృపాలనీ గారు రాజగోపాలాచారిగారి ప్రచారమునుగురించి యీలాగు ఒక ప్రకటన చేశారు.

"ఇండియాలో వెంటనే జాతీయ ప్రభుత్వము నెలకొల్పవలెను. ముస్లింలీగువారూ కాంగ్రెసువారూ కలిసి కోరితే గాని ఇండియాలో జాతీయ ప్రభుత్వము నేర్పరుచుటకు బ్రిటనుదొరతనమువారు సంకోచించరు. కాంగ్రెసువారు పాకిస్తానుసిద్ధాంతమునకు ఒప్పుకుంటే గాని ముస్లింలీగువారు కాంగ్రెసుతో కలియరు. ఈ పాకిస్తాను సిద్ధాంతము చాలా అనుచితమైనది. దీనిని మీరు కోరడంలోబాల్యచాపల్యంవంటిదే కాని ఇండియాలో వెంటనే జాతీయప్రభుత్వం యేర్పడడం ముఖ్యావసరం గనక యిప్పుడు కాంగ్రెసువారు దీని కంగీకరించక తప్పదు. కాంగ్రెసువారున్నూ ముస్లింలీగువారున్నూ కలిసి కోరినట్లయితే బ్రిటనుదొరతనంవారు వెంటనే ఇండియాలో జాతీయప్రభుత్వము తప్పకుండా యేర్పరుస్తారు."

అని రాజగోపాలాచారిగారు యిప్పుడు ప్రచారంచేస్తున్నారు. వీరి అభిప్రాయము సరియైనదేనా? దీనికి చారిత్రకమైన ఆధారము యేమైనా వుందా? ఇదివరకు కాంగ్రెసువారున్నూ ముస్లింలీగువారున్నూ కలిసి కోరిన వాటినన్నిటిని బ్రిటను దొరతనంవారు నెరవేర్చారా?

ఖిలాఫతు ఆందోళన

ఇండియాదేశంలో అన్నిపక్షాలవారు కూడా కలసి కోరినప్పటికి దొరతనంవారి నిరాకరణమే కూడ ప్రజల కోరికను నెరవేర్చియుండలేదు. వెనుక హిందువులూ ముస్లిములూ కూడా యేకీభవించే ఖిలాఫతును ఇండియాదేశ స్వాతంత్ర్యమును కోరారు. అప్పుడు దొరతనంవారు యేమి చేశారు? జలియనువాలాబాగు దురంతాలను ప్రభుత్వోద్యోగులు జరిపారు. దేశంలో కఠినశాసనాలను తీవ్రంగా అమలులో పెట్టారు.

రౌండు రౌండు టేబిలు సభ

బ్రిటనుదొరతనమువారు ఇండియాలో రాజ్యాంగవిధానంలో చేయదలచిన మార్పుల అవకాశం యింకా చాలా అధికంగా వుండవలెనని కోరుతూ రెండవ రౌండు టేబిలు సభ నిమిత్తం లండనుకు వెళ్లిన హిందువులు ముస్లిములు యేకీభవించి యేబ్రిటను దొరతనమువారికి లండనులో ఒక మెమోరాండమును అందచేశారు. దీనిలో వారు అసాధ్యములైన కోరికలను వేటినీకూడా కోరలేదు. వారిలో అతివాదులు ఒక్కరూకూడా లేరు. లండనులో రౌండు టేబిలు సభకు ప్రతినిధులుగా వెళ్లిన భారతీయు లందరూ కూడా ఆ మెమోరాండములో సంతకాలు చేశారు. ఈ ప్రతినిధులలో వుండదగిన భారతీయులను బ్రిటను దొరతనంవారే నిర్ణయించారు ఈ మితవాదులు యీ మెమోరాండములో కోరిన మరి కొన్నిటిలో ఒక్కదానినికూడా బ్రిటను దొరతనంవారు 1935 ఇండియా ప్రభుత్వచట్టములో చేర్చలేదు.

అసెంబ్లీలో బడ్జెటు నిరాకరణ

భారతఅసెంబ్లీలో సభ్యులుగావున్న ముస్లింలీగువారున్నూ కాంగ్రెసువారున్నూ కూడా ప్రతిసంవత్సరమూ ఆ సభలో దొరతనంవారుపంపించు బడ్జెట్టులలోని కోరికలను నిరాకరిస్తూనే వున్నారు. అసెంబ్లీ సభ్యులందరూ యేకగ్రీవంగా పీటిని తిరస్కరించినా రాజప్రతినిధి తన ప్రత్యేకాధికారము నుపయోగించి సర్టిఫయి చేస్తూనే వుండేవారు. ఇదంతా వెనుకటి చరిత్ర. ఇండియాలో జాతీయప్రభుత్వము యేర్పడవలెను దేశము లందరూ యేకీభవించి యీ ధర్మయుద్ధంలో శత్రువులతో పోరాడవలెను అనునట పూర్వకంగా కోరుతూ వున్నవారు వెనుక జరిగిన యీలాటి విషయాల నన్నిటిని మరిచిపోవడానికి అవకాశం వుంటే వుంటుందేమో నాకు తెలియదు గాని ప్రస్తుతముజరిగిన సంగతులను మాత్రము మరచిపోవడానికెంతమాత్రము వీలులేదు.

దేశరక్షణశాఖ - క్రిప్సు ప్రకటన

దేశరక్షణశాఖను భారతీయులకు వశపరచవలెనని ఇండియాలో అన్ని రాజకీయ పక్షాలవారూ యేకగ్రీవముగా కోరినాకూడా చారిత్రకమైన భారతదేశరక్షణబాధ్యతను తమకు యివ్వడానికి బ్రిటనుదొరతనంవారు నిరాకరించారు. ఇండియాదేశము బ్రిటను దేశ దొరతనమువారికి మిక్కిలిఅమూల్యమైనది, అని సర్ స్టాఫర్డు క్రిప్సుగారి నిమిత్తం ఢిల్లీకి వచ్చినప్పుడు ప్రకటించి వుండలేదా?

ప్రభుత్వవైఖరి

కాంగ్రెసువారూ ముస్లింలీగువారూ కలసి జాతీయప్రభుత్వమును కోరినా కూడా బ్రిటను దొరతనమువారు ఇండియాలో జాతీయప్రభుత్వమును ఏర్పరచరని యీ మధ్య ఇండియామంత్రి అమెరికాగారుకూడా సూచించారు. కాంగ్రెసువారికి, ముస్లింలీగువారికి సమాధానం కుదరలేదు గనక ఇండియాకు స్వాతంత్ర్యము నియ్యడానికి కిల్లేదనే పాటను అమెరికాగారు చాలా కాలం నుంచి పాడుతూవున్నారు. గత ఆగస్టునెలలో వీరింకోపాట పాడారు. తెరిటోరియలయూనిట్సు అడ్మినిస్ట్రేటివు యూనిట్సు భారతసంస్థానాధిపతులు అనే 3 వాక్యాలను వీరు వుచ్చరించారు. ఈ యూనిట్ల అర్థమేమో మనకు సరిగా తెలియకపోవచ్చును. గాని భారత సంస్థానాధిపతులనే వాక్యానికి అర్థం స్పష్టంగా తెలుస్తూనే వుంది.

సంస్థానాధిపతుల సమస్య

ముస్లింలీగువారున్నూ కాంగ్రెసువారున్నూ కలిసి ఇండియాలో వెంటనే జాతీయప్రభుత్వమును ఏర్పరచవలెనని బ్రిటనుదొరతనమువారిని కోరితే తమకూ భారతసంస్థానాధిపతులకు అతి ప్రాచీనకాలము జరిగిన చారిత్రకములైన పదం బడికలలోని మరతులను నెరవేర్చుటలో తమకుగల బాధ్యతను తాము వదలకోవడానికి వీల్లేదని బ్రిటనుదొరతనంవారు చెప్పరా? ఈ పదంబడికల సంస్థానాధిపతులను మాత్రమే బంధిస్తాయిగాని బ్రిటను దొరతనంవారిని బంధించనన్న మాట నిజమేకాని ఇండియాలో జాతీయప్రభుత్వము నేర్పరచకుండా వుండడానికి యీ పదంబడిక లివ్వడం బ్రిటను దొరతనంవారికి బాగా వుపయోగిస్తాయి.

రాజగోపాలాచారిగారు గట్టి పట్టుదలవారు. ఏ విషయంలోనైనా తన సంకల్పము యీడేరేవరకు నిద్రాహారాలుకూడా లేకుండా ఆయన ప్రచారం చేస్తూనే వుంటారు.

అహింసాసిద్ధాంతంయొక్క నూతనపరిణామం

ఎన్ని విఘాతాలు వచ్చినా లెక్కచెయ్యకు కాంగ్రెసుకు లీసుకు సమాధానం కుదడానికి వీరిప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇది కొనసాగినట్లయితే సంస్థానాధిపతులూ కాంగ్రెసువారికి కూడా సమాధానం కుదడానికి వీరు మళ్లీ గట్టిప్రయత్నం చేస్తారు సంస్థానాధిపతులకోరికలు భారతజాతీయతకు చాలా విరుద్ధంగా వున్నప్పటికీ అవి చాలా అవివేకంగాను హాస్యాస్పదంగాను వున్నప్పటికీ కూడా కాంగ్రెసువారు వాటి నన్నటికి అంగీకరించి వారితో సమాధానము కలుగజేసుకోవలెను వారికోరికలు యెంత అవివేకంగా వుంటే అంత త్వరగా వాటికి కాంగ్రెసువారంగీకరించవలెను. ఇది అహింసా ధ్రాంతంయొక్క నూతన పరిణామమని రాజగోపాలాచారు చెబుతున్నారు. గురువు పకడుగు ముందుపడితే శిష్యుడు రెండడుగులు ముందు పెట్టవలెను. "కాంగ్రెసువారు సంస్థానాధిపతుల కోరికల కిప్పుడు అంగీకరించినట్లయితే అవి చాలా అనుచితమైనవనిసంస్థానాధిపతులు తెలుసుకొనగలిగిన వెంటనే వారు వాటి నడుపుకుంటారు. అనుచితములైన కోరికలమీత్తం యెవరూకూడా పట్టుపట్టరు" అని రాజగోపాలాచారిగారు చెబుతున్నారు.

ఈ పదంబడికలను రద్దుచేయడానికి దొరతనంవారున్నూ సంస్థానాధిపతులున్నూ కూడా యెంతమాత్రమూ అంగీకరించరు అనాద్యనంతకాలము తాము బ్రిటనురాజుగారికి సామంతులముగానే వుంటామని సంస్థానాధిపతు లంటారు. అందుకు తగ్గాస్తు అని బ్రిటను దొరతనమువారంటారు అయినప్పటికి సంస్థానాధిపతుల కోరికలన్నిటికి కాంగ్రెసువారంగీకరించకతప్పదు. ఒకవేళ కాంగ్రెసువారంగీకరించకపోయినా రాజగోపాలాచారిగారి కేమీ నష్టకలుగదు ఇప్పుడు దేశంలో ముస్లిములందరూ రాజగోపాలాచారిగారి పట్ల కృతజ్ఞతను తెలుపుతున్నారు. ఇటువైపున సంస్థానాధిపతులు కూడా ఆలాగే కృతజ్ఞతను తెలుపుతారు ఈ రీతిగా రాజగోపాలాచారిగారిని విజయలక్ష్మి ద్విగుణీకృతంగా వరిస్తుంది. ఖాంగ్రెసులూ కమ్యునిస్టులూ కూడా యిప్పుడు రాజగోపాలాచారిగారి శిష్యవర్గంలో చేరారు.

దీనిఫలిత మేమిటి?

అన్నిపక్షాలవారూ కాకపోయినా కాంగ్రెసు, ముస్లింలీగు, సంస్థానాధిపతులు, యీ మూడుపక్షాలవారు కలసి ఇండియాలో వెంటనే జాతీయప్రభుత్వమును యేర్పరచవలెనని బ్రిటను దొరతనంవారిని కోరుతారు. వారు వెంటనే ఇండియాలో జాతీయప్రభుత్వమును యేర్పరుస్తారు. భారతీయులందరూ కలిసి జపానువారితో యుద్ధం చేస్తారు. వారిని వోడించి ఇండియా నుంచి పారదోలుతారు అప్పుడు ప్రపంచంలో అన్ని దేశాలలోనూ కూడా ప్రజాప్రభుత్వములూ నూతనక్రమమూ యేర్పడుతాయి. ప్రశాంతమైన నిరపాయస్థితి యేర్పడుతుంది.

రాజగోపాలాచారిగారి సూచనలను కాంగ్రెసువారు తిరస్కరించినయెడల దేశానికి మహాపద్రవము కలగడానికి వారు ముఖ్యకారకు లవుతారు గనక జపానుసేనలతో పోరాడినట్లు కాంగ్రెసువారితోకూడా రాజగోపాచాలారి గారు పోరాడక తప్పదు. బ్రిటనుదొరతనమువారు చెప్పేదికూడా యిదేనా? యిది కోపేమైనా వుందా? కాంగ్రెసువారు రాజగోపాలాచారిగారి సూచనకు అంగీకరించకపోతే వారు తాతలనాడు గీసుబడిన గిరిని దాటకుండా దానిలోనే తిరుగుతూవున్నారన్న మాట. టిపార్టీమీనగల దురభిమానంవల్ల వారు దేశానికి గొప్పహానిని కూడా చేసినవారవుతున్నారు. రాజగోపాలాచారిగారితో యేకీభవించేవారందరూ యీలాగే భావిస్తూవుంటారు.

జాతీయప్రభుత్వ స్వరూపసందర్శనం

ఎవరికైనా జాతీయప్రభుత్వ వ్యామోహం కలిగినయెడల వారు సర్వజనులచే అంగీకరింపబడిన తర్కవాదమును రాజకీయ నీతిని లెక్కచెయ్యరు. వారిమనోనేత్రాల ఎదుట జాతీయప్రభుత్వ స్వరూపంజాజ్వల్యమానంగా కనబడుతూ వుంటుంది. వారు వాదప్రతివాదములలో అపూర్వసిద్ధాంతములను అవలంబిస్తూ వుంటారు. విప్లవపద్ధతుల నవలంబిస్తూ వుంటారు. సిద్ధాంతములు ఆశయాలు సంప్రదాయాలు మొదలైనవాటి నన్నిటిని వారు తిరస్కరిస్తారు. తమకు అభీష్టసిద్ధికలగడమే వారికిముఖ్యంగాని దానికి సాధనాలు సరియైనవనా కానా అనేది వారికి ముఖ్యంకాదు. కార్యసాఫల్యం కలిగేయెడల ఏసాధనములైనాసరే వారు వుపయోగిస్తారు.

(అ. ప్రె)

ఇంజనీరింగ్ కోర్సు

గిండీ కళాశాల జూన్ 1వ తేదీన తెరవబడును

మద్రాసు, మే 21:—

ఇంజనీర్లడిమాండుకు తగినట్లు ఇంజనీరింగ్ కోర్సు త్వరగా ముగించటానికి గిండీ కళాశాలాధికారులు నిశ్చయించారు.

జులై 2-వ తేదీ బదులు జులై 1వ తేదీనే కాలేజి 2, 3, 4 ఇయర్ క్లాసులవాళ్లకు తెరుస్తారు. క్రొత్తగ చేరేవాళ్ల పాఠాలు జూన్ మధ్యలో ప్రారంభిస్తారు.

12 మాసాల బదులు 8 మాసాల్లో కోర్సు ముగిస్తారు. పనిచేసేరోజులలోమాత్రం మాత్రం ఉండరు. సెలవులు పూర్తిగా ఉండకుండా ఉండవు దీనివల్ల అదివరకు స్కీము కన్న ఇప్పుడు 50% హెచ్చు ఇంజనీయర్లు హెచ్చు తయారవటానికి వీలుఉంది.

శ్రీ తెన్నేటి సూర్యనారాయణ గారు

విద్యాశాఖ డెప్యూటీ డైరెక్టరుగ నియామకం

చెన్నపురి, మే 22:—

రాజమహేంద్రవరం ఆర్ట్సుకాలేజి ప్రిన్సిపల్ తెన్నేటి సూర్యనారాయణగారు శ్రీ సచ్చిదానందం పిళ్లగారిస్థానే విద్యాశాఖ డెప్యూటీడైరెక్టరు (ఫైనాన్సు)గ నియమింపబడిరి. శ్రీ సచ్చిదానందంగారు సెలవుపై వెళుచున్నారు.

పూండి రిజర్వాయరు స్కీము

మద్రాసు, మే 22:—

పూండి రిజర్వాయరు స్కీము సందర్భమున ఆరంబాకం గ్రామంలోని 24 05 ఎకరాల మెట్టభూమి తీసుకోవడానికి ప్రభుత్వం వారు అంగీకరించారు.

ఈప్రదేశాన్ని ప్రక్క గ్రామాలవాళ్లకు మెట్టవ్యవసాయానికి అమ్మాలని ప్రభుత్వ సంకల్పమట. పూండి రిజర్వాయరు ప్రదేశంలో చోటు పాడుచెయ్యకుండా ఈ ఏర్పాటు ఉద్దేశించబడినదట.

మిలిటరీలారీక్రింద పడినవారు

తిరువత్తియూరు హైరోడ్డులో మొన్న రాత్రి ఒక ముసలమ్మ మిలిటరీ లారీక్రింద పడి గాయపడి చనిపోయింది శవము ఫలానా మనిషి అని గుర్తింపబడలేదు.

నల్లమ్మాల్ (30) అనునామె కెరంబూరు రైల్వేకాలనీలో మిలిటరీమోటారు సైకిల్ క్రింద పడి జనరల్ ఆసుపత్రిలో చేర్చబడెను.

అయినావరంలో రాట్లుకొట్టే రంగన్ (55) ముత్తుగన్ (35) జకింగుహాం కర్నాటిక్ మిల్లులదగ్గర మిలిటరీ లారీక్రింద పడి జనరల్ ఆసుపత్రిలో చేర్చబడిరి.

1500 టన్నుల కట్టెలకు ఆర్డరు

మద్రాసు, మే 22:—

సిటీలో కట్టెలకరవు తీర్చటానికి భారతరక్షణ నిబంధనలక్రింద 1500 టన్నుల కట్టెలు ప్రోగుచెయ్యాలని తహసీల్దారుకు చెంగల్పట్టు జిల్లా కలెక్టరు ఉత్తర్వులు చేశాడు.

శ్రీ గద్దెరంగయ్యనాయుడు గారి హెచ్చరికలు

ఏకుబావులప్రాంతమున బీదవారికి భోజనము తక్కువధరలకు అందుబాటులో నుంచుటకు శ్రీ గద్దెరంగయ్యనాయుడు పెట్టనున్న భోజనగృహమునకు కొంత అడ్వాన్సు బుణమును, కొన్ని వంటపాత్రలను ఇచ్చుటకు ప్రభుత్వమువా రంగీకరించిరి.

మూళై, వాల్టాస్సురోడ్డు ఫ్లాట్లైన్ బీచిలో బీదలకు తిండిపెట్టు రెస్టారెంట్లు పెట్టుటకు సాల్వేషను ఆర్మీవారికి ప్రభుత్వము కొంత డబ్బునిచ్చిరి.

పాత కాంగ్రెసు భవనంలో జరిగిన మోటారు డ్రైవర్ల సంఘ సామాన్య సభ్యసమావేశంలో పి. కె. న్యా॥ శంకరన్ నాయర్ అధ్యక్షత వహించారు. ఒకజడ్జి, ఒక ఆనధికారి,ఒక కార్మికనాయకుడు గల స్పెషల్ ట్రిబ్యునల్ సమ్మె సందర్భాల నివారించ గోరిరి

అ. భా. కాం. సంఘ కార్యాలయోద్యోగి

రాష్ట్రసంఘముల తనిఖీ కార్యక్రమము

అలహాబాదు, మే 21:—

అ. భా. కాంగ్రెసుసంఘ కార్యాలయోద్యోగి ఆర్. కే. యల్. నందలియోగారు రాష్ట్రకాంగ్రెసు సంఘముల తనిఖీనిమిత్తం యీ రాత్రి బయలుదేరుచున్నారు. ఆసామితో ప్రారంభించెదరు. గౌహాతీ జూను 2 చేరెదరు. వారు అసాం, బెంగాలు, ఒరిస్సా, తమిళనాడు, ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర, బొంబాయి, ఢిల్లీ, పంజాబు, సరిహద్దురాష్ట్ర కాం. సంఘములు ప్రస్తుత కాంగ్రెసు విధానము నెటుల ననుసరించుచున్నవో చూచెదరు.

వీ కీవిధముగ 2½ మాసములు సంచారం చేసెదరు. (అ. ప్రె.)

ప్రొవిన్షియల్ రోడ్ ఫండు

మద్రాసు, మే 21:—

మద్రాసు కార్పొరేషను, జిల్లాబోర్డులు, మున్సిపల్ కౌన్సిళ్లు, 1931 ఏప్రిల్ 1వ తేదీకి పూర్వము టోలుగేటు పన్నువసూలు చేయుచుండెడివాటికి ప్రభుత్వ మిచ్చు ఆదనపు గ్రాంటులలో సరిగా వుపయోగపడుటకుగాను ప్రొవిన్షియల్ రోడ్ ఫండును ఏర్పాటుచేయ ప్రభుత్వము నిశ్చయించిరి ఏసాలైనా ప్రభుత్వమునుండి ఈ గ్రాంటులు ఆ సంస్థలు తీసుకొనలేకపోయిన తరువాత సంవత్సరములందు తీసుకొన వీలుండును.

సెలవుల కోర్టు :

ఉరిశిక్ష ఖాయం చేశారు

(న్యా॥ మాకెల్, న్యా॥ జెల్)

కోయంబత్తూరు, మే 21:—

శేషం చిన్నవాడు, తనభార్య అనుశేషం వెంకటసుబ్బని నాగలవరంలో 1942 ఆగస్టు 26వ తేదీన హత్యచేసినందుకు సెల్లూరుజిల్లా సెషన్సుజడ్జివిధించిన ఉరిశిక్షను న్యాయమూర్తులు అప్పీలులో ఖాయపరచిరి.

పలమనేరులో 1941 నవంబరు 4వ తేదీ జానకమ్మను హత్యచేసినందుకు భాయిస్ సాహెబుకు చిత్తూరుజిల్లా సెషన్సుజడ్జి విధించిన ఉరిశిక్షను న్యాయమూర్తులు ఖాయపరచుచు అప్పీలులో తీర్పునిచ్చిరి.

మొన్న ఉదయం సెంట్రల్ స్టేషనులో హద్దుమీరి నడచినవారుపట్టుకొనబడి మూడవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఎదుట ఉంచబడి

సెంట్రల్ స్టేషనులో 18 మంది పిల్లవాండ్రను పట్టి చిల్డ్రన్స్ ఎయిడ్ సొసైటీకి పంపారు.

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండువింట్ల పైత్యరసము స్రవించనిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును. మొటిమలు లేచును. కాంతివిహీనమైన కళ్లు, శ్వాస వాసనవేయును. రుచి తప్పును. అపానవాయువు ఉద్భవించును, తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట కసహ్యముగాను, దుర్వాసన వేయుచు దీర్ఘాలోచనాతత్పరులుగుదురు. ప్రతివారు మీ వద్ద నుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు వదిలేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

వైద్యరసముయొక్క స్రవహమే యీ కుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ వైద్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల టానిక్ కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి సేవించుడు.

CARTER 40 M

Allenburys Glycerine & Black Currant PASTILLES

అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

P2 1-37

చరిత్ర తారక నామములు

3 ఆరవ రాజపుటానా తుపాకిసైనిక దళము

ఈదళము ఇండియాసేనలందు పురాతనమైనది. మొట్టమొదట 1800వ సంవత్సరమున ఏర్పరుప బడినది.

ఇండియన్ సైన్యమునందు ప్రథమముగ విక్టోరియా క్రాస్ బహుమతి పడసిన ఘనతదక్కినది పటాలమునకే 1856లో పర్షియన్ యుద్ధమున కాప్టెన్ వుడ్ గారికి ఈబహుమతి ఈయబడినది.

ఈ పటాలము సైనికులు ప్రపంచమందనేక ప్రదేశములలో పోరాడిరి. మెసపొటోమియా, పాలెస్టైన్, ఫ్రాంస్ దేశములందు గత ప్రపంచ యుద్ధమున పోరాడిరి. ఈ యుద్ధమున ఈ పటాలపు సిబ్బందులు కొన్ని మధ్య ప్రాగ్రంగమున నాల్గవ ఇండియన్ డివిషన్‌నను, మిగతా సిబ్బందులు ఇరాక్, ఇరాన్, మలయా యందును పాల్గొనినిని.

సిడి బరానీలో, సిరియాలో, ఎరిట్రియాలో ఈ పటాలపు సైనికులొనర్చిన సాహస కార్యములవలన ఈ పటాలమునకు గౌరవము హెచ్చినది. ఎరిట్రియాలోని ఆక్వా కాల్ నందు సుబేదార్ రిచ్‌పాల్ సింగ్ చనిపోయినాడు. అతడు చనిపోయిన పిదప అతనికి విక్టోరియా క్రాస్ బహుమతి నొసగి గౌరవించిరి. ఈ యుద్ధమున మరియు ఈ పటాలము నందు నలుగురికి డి. యస్. ఓ, ఒకరికి ఓ. బి. యి, ఒకరికి యమ్. బి. యి, ఏడుగురికి యం. సి. పదహారుగురికి ఐ. ఓ. యం, ఇరవై మందికి ఐ. డి. యస్. యం. బిరుదు లొసగ బడినవి.

ఈ క్రింది ప్రదేశములందు యుద్ధ గౌరవము లొందినది.

మైసూరు	సెంట్రల్ ఇండియా	అబర్సన్	మైబా
శ్రీరంగపట్టణము	అబిసినియా	ఫ్లాట్టర్ట్ 1915	కె.టి.ఎల్ అహూరా
బోర్‌బన్	కాందహార్ 1880	స్ట్రాండర్స్ 1914-15	1916-17
కర్కి	చిత్రాల్	ఉస్ట్ 1915	సెటిసిఫాన్
బెనిబూఅలి	అఫ్ఘానిస్తాన్	నాజా	డిపెన్సా ఆఫ్ కుట్
మియాని	1879-80	నబి సాహిబిర్	టైగ్రిస్ 1916
హైదరాబాదు	బర్మా 1885-87	పెరు సరేమ్	బాగ్దాద్
అలివాల్	బ్రిటిష్ ఈస్టఆఫ్రికా	కెన్ అసూర్	మెసుపో టెమియా
ముల్తాన్	చీనా 1900	మెమో	1914-18
పంజాబ్	అఫ్ఘానిస్తాన్ 1900	పాకన్	పర్షియా 1918
రిషయర్	జెనెంజి 1914	చాలస్తీన్	పూర్వ ఆఫ్రికా
బుషయర్	నూవా పాపిలి	1917-18	1914
ఖుష-ఆబ్		బస్రా	
పర్షియా			

హిందూదేశపు సాహస సయిన్యములను మోసికొని పోవుటకు డన్‌లప్ వారు కూడ తోడ్పడుచున్నారు. శాంతి సమయమునందువలెనే యుద్ధ సమయమునందుకూడ మా డన్‌లప్ టైరుల శ్రేష్ఠత మారకుండ చూచుచున్నాము.

DK 249

ఈ యన

ఒక్కడే వారి కుటుంబములో ఆర్జనపరుడు. అతడు చిరంజీవియై, మంచి అదృష్టవంతుడుగా నుండవలెనని మేము కోరుచున్నాము. కాని ఇప్పుడు పరిస్థితులు అస్థిరముగా నున్నవి. అతని కేమైన సంభవించినచో, ఆయన కుటుంబమును చూచువా రెవరు?

ఆయన భీమా చేసికొన్నచో

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీవారే.

నేషనల్ ఇన్సూరెన్సు

కంపెనీ, లిమిటెడ్.

7, కౌన్సిల్ హౌస్ వీధి, కలకత్తా.

మద్రాసుబ్రాంచి: 58 గోపతినారాయణస్వామి చెట్టిశోడు, త్యాగరాయనగర్ పోస్టు.

Printed & Published by S. Sam'la Prasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty Street Madras